

నంది పత్రిక

మా కలం - సామాన్యుడి బలం

GSTIN 37AMRPM5719R1ZX

జాతీయ తెలుగు దిన పత్రిక

RNI-APTEL/2023/88162



ఎడిటర్: మహేష్ యాదవ్ | ఆంధ్ర ప్రదేశ్ , తెలంగాణ | సంపుటి : 4 | No: KNL/3-77(D)/2026-2028 | సంచిక : 303 | శుక్రవారం 13 - నవంబర్ - 2026 | పేజీలు : 12 | వెల-3

Published From : KURNOOL circulated at Nandyal Alluri SitharamaRaju,Anakapalli,Anantapur,Annamayya,Bapatla,Chittoor, Konaseema,East Godavari,Eluru,Guntur,Kakinada,Krishna,,NTR, Palnadu,Parvathipuram Manyam,Prakasam,Nellore,Sri Sathya Sai,Srikakulam,Tirupati,Visakhapatnam,Vizianagaram,West Godavari, YSR Kadapa,Hyderabad,Ranga Reddy,Medchal-Malkajgiri,Warangal,Hanamkonda,Nizamabad,Karimnagar, Khammam,



పెట్టుబడుల జాతర

ఏపీనే మీ కార్పోరేట్ హోంగా మార్చుకోండి..

ఏపీని కార్పోరేట్ హోంగా మార్చుకోవాలని పారిశ్రామికవేత్తలకు లోకేశ్ పిలుపు

పెట్టుబడిదారుల రక్షణకు త్వరలో 'ఇన్వెస్టర్ ప్రొటెక్షన్ యాక్ట్' తీసుకొస్తామని ప్రకటన

ప్రభుత్వం ఇచ్చే ప్రోత్సాహకాలకు ఎస్క్రో ఖాతాల ద్వారా చెల్లింపులు జరుపుతామని హామీ 2లో

భారీ పెట్టుబడులతో ఏపీ పారిశ్రామిక రంగ స్వరూపం మారిపోయిందని వెల్లడి

ఒక్క ఫోన్ కాల్ దూరంలోనే తాను, సీఎం అందుబాటులో ఉంటామని భరోసా

"గ్లోబల్ పారిశ్రామికవేత్తలు ఆంధ్రప్రదేశ్‌ను కేవలం సందర్శించడం కాదు, ఇక్కడ పెట్టుబడులు పెట్టండి, ఆవిష్కరించండి, ఎదగండి. మీ ఫ్యాక్టరీలు మాత్రమే కాదు, ఆంధ్రప్రదేశ్‌ను మీ కార్పోరేట్ హోమ్‌గా మార్చుకోండి" అని రాష్ట్ర ఐటీ, ఎలక్ట్రానిక్స్, విద్యాశాఖల మంత్రి నారా లోకేశ్ పిలుపునిచ్చారు. విశాఖపట్నంలోని ఆంధ్రా యూనివర్సిటీ గ్రౌండ్స్‌లో అట్టహాసంగా ప్రారంభమైన సీఐఐ 31వ పార్టనర్‌షిప్ సదస్సులో ఆయన కీలక ప్రసంగం చేశారు. తమ ప్రభుత్వం పారిశ్రామికవేత్తలకు పూర్తి అండగా ఉంటుందని, ఒక్క ఫోన్ కాల్ దూరంలోనే అందుబాటులో ఉండి, వారి సొంత టీమ్‌ల కంటే వేగంగా స్పందిస్తుందని ఆయన భరోసా ఇచ్చారు. **విశాఖపట్నం నందిపత్రిక**



డోలు వాయించిన చంద్రబాబు,పవన్

విశాఖలో ఘనంగా ప్రారంభమైన 31వ సీఐఐ పార్ట్‌నర్‌షిప్ సమ్మిట్

ఏపీ, ఎంఎస్ఎంఈ పెవిలియన్లను ప్రారంభించిన పీయూష్ గోయల్, చంద్రబాబు, పవన్ 2లో

తిరుపతి, విశాఖ, అమరావతి ఎకనమిక్ రీజియన్ల ప్రగతిపై అధికారుల ప్రజెంటేషన్

విశాఖపట్నం వేదికగా 31వ సీఐఐ భాగస్వామ్య సదస్సు ఘనంగా ప్రారంభమైంది. ఈ సదస్సులో ఏర్పాటు చేసిన ఆంధ్రప్రదేశ్ పెవిలియన్, ఎంఎస్ఎంఈ పెవిలియన్‌లను కేంద్ర వాణిజ్య, పరిశ్రమల శాఖ మంత్రి పీయూష్ గోయల్, ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్, మంత్రి నారా లోకేశ్

అభివృద్ధిలో మోదీ-బాబుది 'ఆర్ఆర్ఆర్' జోడీ..

సీఐఐ సదస్సులకు విశాఖపట్నం శాశ్వత వేదికగా ఉంటుందని పీయూష్ గోయెల్ ప్రకటన

అభివృద్ధి కోసం మోదీ, చంద్రబాబు 'ఆర్ఆర్ఆర్'లోని నీరు, నిప్పులా పనిచేస్తున్నారని కితాబు 2లో





2047 వరకు వేచి చూడాల్సిన పనిలేదు..

వికసిత భారత్ లక్ష్యం అందుబాటులోనే ఉందన్న ప్రధాని మోదీ

2047 అనేది డెడ్‌లైన్ కాదు, నిరంతర లక్ష్య సాధన మార్గమని వెల్లడి

దేశ విజయాలను ప్రపంచానికి చాటిచెప్పాలని మీడియాకు పిలుపు

స్వాతంత్ర్య ఉద్యమంలా చిన్న లక్ష్యాలతోనే పెద్ద గమ్యానికి చేరతామన్న ప్రధాని

'వికసిత భారత్' లక్ష్యం మనకు పూర్తిగా అందుబాటులోనే ఉందని, ఇటీవలి సంవత్సరాలలో దేశం సాధించిన విజయాలే దీనికి నిదర్శనమని ప్రధాని నరేంద్ర మోదీ ధీమా వ్యక్తం చేశారు. 2047వ సంవత్సరాన్ని మనం వేచి చూడాల్సిన డెడ్‌లైన్‌గా కాకుండా, ఆ లక్ష్యం దిశగా నిరంతరం పురోగతి సాధించాల్సిన మార్గంగా చూడాలని ఆయన స్పష్టం చేశారు. 2లో

తెలంగాణాలో 21 మంది ఐపీఎస్ ల బదిలీలు..

తెలంగాణలో భారీగా ఐపీఎస్ అధికారుల బదిలీ 2లో

హైదరాబాద్ నూతన సీపీగా మహేష్ భగవత్ నియామకం

ఫైర్ సర్వీసెస్ డీజీగా వీసీ సజ్జనార్ బదిలీ

లా అండ్ ఆర్డర్ అదనపు డీజీపీగా అకున్ సబర్వాల్

పోలీస్ శాఖలో సమూల మార్పులు చేస్తూ ప్రభుత్వ ఉత్తర్వులు



తెలంగాణ పోలీస్ శాఖలో భారీ స్థాయిలో ఐపీఎస్ అధికారుల బదిలీలు జరిగాయి. రాష్ట్రవ్యాప్తంగా 21 మంది సీనియర్ అధికారులను బదిలీ చేస్తూ

స్థానిక ఎన్నికల్లో ఓటములపై లోకేశ్ సమీక్ష..

ఏపీ స్థానిక సంస్థల ఎన్నికల్లో కూటమి ఘన విజయం సాధించినప్పటికీ.. కొన్ని చోట్ల ఎదురైన పరాజయాలపై మంత్రి, టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేశ్ దృష్టి



స్థానిక సంస్థల ఎన్నికల్లో కూటమి ఓటములపై నారా లోకేశ్ దృష్టి 2లో

నాలుగు అంశాల ఆధారంగా కారణాలను తెలియజేయాలని పార్టీ నేతలకు సూచన

క్యాడర్ అభిప్రాయాలకు విరుద్ధంగా అభ్యర్థుల ఎంపికతో ఓడిన స్థానాలేంటో గుర్తించాలన్న మంత్రి

ఎమ్మెల్యేల పనితీరు, కూటమి సమన్వయ లోపం, వైసీపీ సంస్థాగత బలంపైనా వివేచిక కోరిన లోకేశ్

76 జడ్పీటీసీ, 1,700 ఎంపీటీసీ స్థానాల్లో ఓటమికి కారణాలను విశ్లేషించాలని సూచన

కనకదుర్గమ్మను దర్శించుకున్న దేవాదాయ శాఖ మంత్రి



ఆనం రామనారాయణరెడ్డికి ఆలయ మర్యాదలతో స్వాగతం..అమ్మవారికి ప్రత్యేక పూజలు 2లో

రాష్ట్ర దేవాదాయ శాఖ మంత్రి ఆనం రామనారాయణరెడ్డి గురువారం ఇంద్ర కీలాద్రిపై కొలువైన శ్రీ కనకదుర్గమ్మను దర్శించుకున్నారు. ఆలయానికి చేరుకున్న మంత్రికి అధికారులు ఆలయ మర్యాదలతో స్వాగతం పలికారు. అనంతరం అమ్మవారి



అంతరిక్ష రంగానికి భారీ పెట్టుబడి..

రూ.800 కోట్లతో రాకెట్ పరీక్షల కేంద్రం!

తిమ్మసముద్రంలో రాకెట్ టెస్టింగ్ సెంటర్!

360 ఎకరాల్లో రాకెట్ పరిశోధన కేంద్రం..

ఏటా 1,000 టన్నుల పేలోడ్ లక్ష్యం..

1,500 మందికి ఉపాధి అవకాశాలు!

2లో

భారత అంతరిక్ష రంగంలో ప్రైవేటు సంస్థల భాగస్వామ్యం మరింత విస్తరిస్తోంది. ఈ క్రమంలో ఆంధ్రప్రదేశ్‌లో రాకెట్ పరీక్షల మౌలిక సదుపాయాలను భారీగా అభివృద్ధి చేసేందుకు ఆస్ట్రోబేస్ స్పేస్ టెక్నాలజీస్ ముందుకొచ్చింది. శ్రీ సత్యసాయి జిల్లాలోని తిమ్మసముద్రంలో ప్రస్తుతం ఉన్న రాకెట్ ఇంజిన్ పరీక్షల కేంద్రాన్ని సుమారు 360 ఎకరాలకు విస్తరించేందుకు రూ.800 కోట్లు పెట్టుబడి పెట్టనున్నట్లు ప్రకటించింది. రాకెట్ ఇంజిన్ల పరీక్షలు, ప్రయోగ వాహనాల

పాత కేసులో కోర్టుకు హాజరైన సీఎం రేవంత్ రెడ్డి

నాంపల్లి ప్రజాప్రతినిధుల కోర్టుకు హాజరైన సీఎం రేవంత్ రెడ్డి

గత ప్రభుత్వ హయాంలో నమోదైన కేసులో వాంగ్మూలం నమోదు

2021 నాగార్జున సాగర్ ఉపఎన్నిక ప్రచారంలో నిబంధనల ఉల్లంఘన అభియోగం 2లో

గతంలో ఏడు కేసుల విచారణ నిమిత్తం కోర్టుకు హాజరైన రేవంత్

హుజూర్‌నగర్ నాటి కేసును గతంలో కొట్టివేసిన హైకోర్టు



తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గురువారం హైదరాబాద్ నాంపల్లిలోని ప్రజాప్రతినిధుల ప్రత్యేక కోర్టుకు హాజరయ్యారు. గత ప్రభుత్వ హయాంలో తనపై నమోదైన పాత కేసుల విచారణ ప్రక్రియలో భాగంగా ఆయన న్యాయస్థానం ఎదుట హాజరయ్యారు. 2021లో నాగార్జున సాగర్ శాసనసభ నియోజకవర్గానికి జరిగిన ఉపఎన్నికల ప్రచార సమయంలో కోవిడ్ నిబంధనలను ఉల్లంఘించారనే ఆరోపణలపై రేవంత్ రెడ్డిపై ఒక కేసు నమోదైంది. అప్పట్లో ఆయన తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ (టీపీసీసీ) అధ్యక్షుడిగా బాధ్యతలు నిర్వహిస్తున్నారు. ఆ సమయంలో,



సంజయ్ మరణం.. రాజీవ్ ప్రధాని కావడం..

సోనియాకు ముందే చెప్పింది ఎవరు?

తన జ్ఞాపకాల పుస్తకంలో ఓ ఆసక్తికర సంఘటన పంచుకున్న సోనియా 2లో

సంజయ్ కాకుండా రాజీవ్ ప్రధాని అవుతారని ఓ హస్తసాముద్రికుడు ముందే చెప్పాడని వెల్లడి

సంజయ్, ఇందిరాగాంధీ మరణాలు, రాజీవ్ ప్రధాని కావడం వంటి పరిణామాల ప్రస్తావన

10 జన్‌పథ్ నివాసానికి మారిన అనుభవాలనూ పంచుకున్న సోనియా

"సంజయ్ కాదు.. మీ భర్త రాజీవ్‌గాంధీ ఒకరోజు ప్రధానమంత్రి అవుతారు".. దశాబ్దాల క్రితం ఓ హస్తసాముద్రికుడు చెప్పిన మాటలివి. అప్పట్లో సరదాగా అనిపించిన ఈ సంఘటన.. ఆ తర్వాత చోటుచేసుకున్న



ఎన్నికలే లక్ష్యంగా పవన్ కల్యాణ్ కొత్త వ్యూహం

2లో

తెలంగాణలో జనసేన పార్టీ సంస్థాగత పునర్వ్యవస్థీకరణకు శ్రీకారం చుట్టింది. 2029 సాధారణ ఎన్నికలతో పాటు అంతకుముందు జరగనున్న స్థానిక సంస్థలు, మున్సిపల్, కార్పొరేషన్,

సంజయ్ మరణం.. రాజీవ్ ప్రధాని కావడం.. సోనియాకు ముందే చెప్పింది ఎవరు?

వరుస విషాదాల నేపథ్యంలో తనను ఆలోచనలో పడేసిందని కాంగ్రెస్ పార్లమెంటరీ పార్టీ ఛైర్‌పర్సన్ సోనియాగాంధీ వెల్లడించారు. తన జ్ఞాపకాలతో రాసిన 'బిలాంగింగ్: ఎ జర్నీ ఆఫ్ లవ్' పుస్తకంలో ఈ విషయాలను ఆమె గుర్తుచేసుకున్నారు. నవంబర్ 10న ఈ పుస్తకం విడుదలైంది. 1970వ దశకం చివర్లో ఇందిరాగాంధీ కుటుంబం ఢిల్లీలోని విల్లింగ్‌డన్ క్రెసెంట్‌లో ఉన్న 12వ నంబర్ బంగ్లాలో నివసించేది. 1977లో అధికారాన్ని కోల్పోయిన తర్వాత కుటుంబ స్నేహితుడు మహమ్మద్ యూనస్ ఖాళీ చేయించిన నాలుగు గదుల ఇంటికి ఇందిరాగాంధీ మారారు. ఆ సమయంలో రాజీవ్‌గాంధీ వాణిజ్య విమాన పైలట్‌గా పనిచేస్తుండగా, రాజకీయాలపై ఆసక్తి చూపేవారు కాదు. సంజయ్‌గాంధీ మాత్రం తల్లి రాజకీయ వారసుడిగా గుర్తింపు పొందారు. ఆ ఇంట్లో జరిగిన ఓ విచిత్ర సంఘటనను సోనియా తన పుస్తకంలో వివరించారు. తెల్లటి దుస్తులు ధరించిన ఓ లావుపాటి వ్యక్తి అనుమతి లేకుండా తమ ఇంటి భాగంలోకి వచ్చి, తన అరచేతి ముద్ర ఉన్న కాగితం చూపిస్తూ భవిష్యత్తు చెబుతానని పట్టుబట్టాడని పేర్కొన్నారు. జ్యోతిష్యాన్ని నమ్మనని, తనకు భవిష్యత్తు తెలుసుకోవాల్సిన అవసరం లేదని చెప్పి వెళ్లిపోవాలని కోరినా అతడు వినలేదన్నారు.దీంతో కోపంతో అతడిని బయటకు పంపేందుకు ప్రయత్నించగా.. వెనక్కి తిరిగి వెళ్తూ "సంజయ్ కాదు.. మీ భర్త రాజీవ్‌గాంధీ ఒకరోజు ప్రధాని అవుతారు" అని గట్టిగా చెప్పాడని సోనియా గుర్తుచేసుకున్నారు. ఆ తర్వాత రాజీవ్ చేతిపై సిరా ముద్ర కనిపించడంతో ఆశ్చర్యపోయానన్నారు. అప్పటికే ఆ వ్యక్తి రాజీవ్ చేతిని చూసి భవిష్యత్తు చెప్పాడని, రాజీవ్ మాత్రం దాన్ని సరదాగా తీసుకున్నారని తెలిపారు. 1980 జూన్‌లో విమాన ప్రమాదంలో సంజయ్‌గాంధీ మరణించారు. 1984 అక్టోబర్‌లో ఇందిరాగాంధీ హత్యకు గురయ్యారు. ఆ తర్వాత కొన్ని గంటల్లోనే రాజీవ్‌గాంధీ ప్రధానిగా ప్రమాణ స్వీకారం చేశారు. రాజకీయాల్లోకి రావద్దని సోనియా కన్నీళ్లతో వేడుకున్నప్పటికీ, బాధ్యతను స్వీకరించారని పుస్తకంలో పేర్కొన్నారు. "వాళ్లు ఎలాగూ నన్ను చంపేస్తారు" అని రాజీవ్ తనతో అన్నట్లు ఆమె రాశారు. రాజీవ్ 41వ పుట్టినరోజు సందర్భంగా 1985 ఆగస్టులో జరిగిన విందు సమయంలోనూ ఓ విషాద వార్త వచ్చిందని సోనియా గుర్తుచేసుకున్నారు. పంజాబ్‌లో అకాలీ నేత హర్చంద్ సింగ్ లాంగోవాల్ హత్యకు గురయ్యారన్న సమాచారం అందిందన్నారు. ఆ ఘటనను విషాదంతోపాటు అపశకునంగా భావించానని, రాజీవ్ పుట్టినరోజునే ఎందుకు ఇలా జరిగిందని ఆలోచించానని రాశారు. 1990 ఫిబ్రవరి 5న రాజీవ్, సోనియా దంపతులు 10 జన్‌పథ్ నివాసానికి మారారు. ఆ ఇల్లు అచ్చిరాదని రాజీవ్ సహచరులు కొందరు హెచ్చరించినా, తామిద్దరం మూఢనమ్మకాలను విశ్వసించక ఆ మాటలను పట్టించుకోలేదని సోనియా తెలిపారు. ఆ ఇంటి వెనుక ఏనుగు సమాధిగా భావించే ఓ మట్టిదిబ్బ, ఎదురుగా ఓ సూఫీ పీర్ సమాధి ఉన్నాయని పుస్తకంలో ప్రస్తావించారు. ఆ ఇంటికి మారిన 15 నెలలకే.. 1991 మేలో రాజీవ్‌గాంధీ హత్యకు గురయ్యారు.

తెలంగాణాలో 21 మంది ఐపీఎస్ ల బదిలీలు..

ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. ఈ మేరకు ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి సంజయ్ జాజు అధికారికంగా ఉత్తర్వులు. 1654) జారీ చేశారు. లా అండ్ ఆర్డర్, ఏసీబీ, సీఐడీ, మహిళా భద్రత, ట్రాఫిక్ విభాగాల్లో సమూల మార్పులు చేస్తూ పోస్టింగ్‌లు కేటాయించారు. ఈ బదిలీల్లో హైదరాబాద్ పోలీస్ కమిషనరేట్‌కు కొత్త సారథి వచ్చారు. ఇప్పటివరకు డీజీపీ (లా అండ్ ఆర్డర్)గా ఉన్న మహేశ్ మురళీధర్ భగవత్‌ను హైదరాబాద్ సీపీగా ప్రభుత్వం నియమించింది. ఇప్పటివరకు హైదరాబాద్ సీపీగా ఉన్న సీనియర్ ఐపీఎస్ అధికారి వీసీ సజ్జనార్‌ను తెలంగాణ ఫైర్, డిజాస్టర్ రెస్పాన్స్, ఎమర్జెన్సీ అండ్ సివిల్ డిఫెన్స్ విభాగం డైరెక్టర్ జనరల్‌గా (డీజీ) బదిలీ చేశారు. ఆయనకు అదనంగా స్పెషల్ ప్రొటెక్షన్ ఫోర్స్ (ఎస్‌పీఎఫ్) డీజీ బాధ్యతలను కూడా అప్పగించారు. అలాగే రాష్ట్ర శాంతిభద్రతల అదనపు డీజీపీగా అకున్ సబర్వాల్ నియమితులయ్యారు. ఆయనకు కోఆర్డినేషన్, టెక్నికల్ సర్వీసెస్ విభాగాల బాధ్యతలను కూడా ప్రభుత్వం కేటాయించింది.

బదిలీ అయిన 21 మంది ఐపీఎస్ అధికారులు – వారి కొత్త బాధ్యతలు:

1. మహేశ్ మురళీధర్ భగవత్ (1995 బ్యాచ్): హైదరాబాద్ సిటీ పోలీస్ కమిషనర్

2. వీసీ సజ్జనార్: డీజీ (తెలంగాణ ఫైర్, డిజాస్టర్ రెస్పాన్స్, ఎమర్జెన్సీ & సివిల్ డిఫెన్స్), ఎస్‌పీఎఫ్ డీజీగా అదనపు బాధ్యతలు 3. డా. సౌమ్య మిశ్రా (1994 బ్యాచ్): డీజీపీ (మహిళా భద్రత, షీ టీమ్స్, భరోసా), ఏడీజీపీ (ఆర్గనైజేషన్ & లీగల్)గా అదనపు బాధ్యతలు

4. స్వాతి లక్రా (1995 బ్యాచ్): జైళ్ల శాఖ డైరెక్టర్ జనరల్, హోంగార్డ్స్ డీజీపీగా అదనపు బాధ్యతలు 5. చారు సిన్హా (1996 బ్యాచ్): ఏసీబీ డైరెక్టర్ జనరల్, సీఐడీ డీజీపీగా అదనపు బాధ్యతలు 6. డా. అనిల్ కుమార్ (1996 బ్యాచ్): టీజీఎస్‌ఆర్టీసీ వైస్ ఛైర్మన్ & మేనేజింగ్ డైరెక్టర్ 7. వై. నాగిరెడ్డి (1997 బ్యాచ్): పౌరసరఫరాల శాఖ కమిషనర్ & ఎక్స్–అఫీషియో ప్రిన్సిపల్ సెక్రటరీ (+ లీగల్ మెట్రాలజీ) 8. విక్రమ్ సింగ్ మాన్ (1998 బ్యాచ్): గ్రేహౌండ్స్ & ఆక్టోపస్ డీజీపీ (ఆపరేషన్స్), పోలీస్ హౌసింగ్ విభాగం

9. ఎం. స్టీఫెన్ రవీంద్ర (1999 బ్యాచ్): టీజీ–టీఎంఏఆర్ఎస్ (౧+-ుహీూ=ూ) డైరెక్టర్

10. అకున్ సబర్వాల్ (2001 బ్యాచ్): అదనపు డీజీపీ (లా అండ్ ఆర్డర్), కోఆర్డినేషన్ & టెక్నికల్ సర్వీసెస్ 11. సంజయ్ కుమార్ జైన్: అదనపు డీజీపీ (ట్రైనింగ్) – అదనపు బాధ్యతలు 12. ఎస్. చంద్రశేఖర్ రెడ్డి (2004 బ్యాచ్): డైరెక్టర్, అవినీతి నిరోధక శాఖ (ఏసీబీ) 13. కార్తికేయ (2006 బ్యాచ్): ఐజీ (మల్టీ జోన్–1), ఐసీసీసీ డైరెక్టర్

14. కె. రమేష్ నాయుడు (2006 బ్యాచ్): రైల్వేస్ ఐజీ 15. డి. జోయల్ డేవిస్ (2010 బ్యాచ్): టీజీ–టీఎంఏఆర్ఎస్ రోడ్ సేఫ్టీ & ట్రాఫిక్ జాయింట్ డైరెక్టర్, హైదరాబాద్ ట్రాఫిక్ జాయింట్ సీపీగా అదనపు బాధ్యతలు 16. జి. చందన దీప్తి (2012 బ్యాచ్): జోన్–7 (జోగులాంబ/గద్వాల) డీఐజీగా అదనపు బాధ్యతలు 17. ఆర్. భాస్కరన్ (2012 బ్యాచ్): డీఐజీ (ఇంటెలిజెన్స్) 18. కె. నారాయణ నాయక్ (2009 బ్యాచ్): జోన్–2 (బాసర) డీఐజీగా అదనపు బాధ్యతలు 19. ఎల్.ఎస్. చౌహాన్ (2009 బ్యాచ్): డీఐజీ (కోఆర్డినేషన్), జోన్–6 డీఐజీగా అదనపు బాధ్యతలు 20. శ్రీబాలా దేవి: టీజీ–టీఎంఏఆర్ఎస్ డిప్యూటీ డైరెక్టర్ (అడ్మిన్) 21. వి. అరవింద బాబు: హైదరాబాద్ సిటీ డీసీపీ (ఎస్ఎం & ఐటీ)

స్థానిక ఎన్నికల్లో ఓటములపై లోకేశ్ సమీక్ష..

సారించారు. ఓటమికి దారితీసిన కారణాలను గుర్తించి, భవిష్యత్తులో అలాంటి పొరపాట్లు పునరావృతం కాకుండా చర్యలు చేపట్టాలని భావిస్తున్నారు. ఇందులో భాగంగా పార్టీ నేతల నుంచి నాలుగు అంశాలపై నివేదికలు కోరినట్లు సమాచారం.మున్సిపల్ ఎన్నికల్లో కూటమి మంచి ఫలితాలు సాధించింది. అయితే ఎంపీటీసీ, జడ్పీటీసీ ఎన్నికల దగ్గరకు వచ్చేసరికి వైసీపీ నుంచి పలు చోట్ల గట్టి పోటీ ఎదురైంది. ఫలితంగా 76 జడ్పీటీసీ స్థానాలతో పాటు 1,700 ఎంపీటీసీ స్థానాల్లో కూటమి ఓటమి చవిచూసింది. ఈ పరాజయాలకు కారణాలేంటన్నది తెలుసుకునేందుకు లోకేశ్ సమీక్షకు సిద్ధమయ్యారు. ఓటమికి దారితీసిన అంశాలను నాలుగు కేటగిరీలుగా విభజించి వివరాలు సేకరించాలని పార్టీ నేతలను కోరారు. తొలుత క్యాడర్ అభిప్రాయాలకు విరుద్ధంగా అభ్యర్థులను ఎంపిక చేయడం వల్ల ఓడిపోయిన స్థానాలను గుర్తించాలని సూచించారు. ఎమ్మెల్యేల పనితీరు సరిగా లేక పరాజయం ఎదురైన స్థానాలు రెండో విభాగం కింద విభజించారు. కూటమి పార్టీల మధ్య సమన్వయ లోపంతో ఓడిపోయిన స్థానాలు మూడో విభాగంగా గుర్తించాలన్నారు. వైసీపీకి సంస్థాగతంగా బలం ఉండటం వల్ల ఓటమి ఎదురైన స్థానాలు నాలుగో విభాగంగా నమోదు చేయాలని సూచించారు. పరిషత్ ఎన్నికల్లో కూటమి ఓటమికి ప్రధానంగా రెండు కారణాలు ఉన్నట్లు విశ్లేషణలు చెబుతున్నాయి. కూటమి పార్టీల మధ్య సీట్ల సర్దుబాటులో లోపాలు ఒక కారణమని తెలుస్తోంది. గెలిచే అవకాశమున్న పార్టీకి కాకుండా, కోటా ప్రాతిపదికన బలహీనమైన పార్టీకి కొన్ని స్థానాలు కేటాయించడం, బలహీన అభ్యర్థులను బరిలోకి దించడం వంటివి ప్రభావం చూపినట్లు పార్టీ వర్గాలు భావిస్తున్నాయి. మరోవైపు వైసీపీ నుంచి ఇంతటి పోటీ ఎదురవుతుందని కూటమి అంచనా వేయలేకపోయిందని, ఆ పార్టీ క్షేత్రస్థాయి బలం కూడా కొన్ని చోట్ల ఫలితాలను ప్రభావితం చేసిందని విశ్లేషణలు పేర్కొంటున్నాయి. నాలుగు అంశాలపై నివేదికలు అందిన తర్వాత లోకేశ్ వాటిని పరిశీలించి, లోపాలను సరిదిద్దే చర్యలు చేపట్టే అవకాశం ఉంది.

కనకదుర్గమ్మను దర్శించుకున్న దేవాదాయ శాఖ మంత్రి

దర్శన ఏర్పాట్లు చేశారు. మంత్రి అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. దర్శనానంతరం వేదపండితులు మంత్రికి వేదాశీర్వచనం అందజేశారు. ఆలయ ఈవో వి.కె. శీనా నాయక్ అమ్మవారి ప్రసాదం, చిత్రపటాన్ని మంత్రికి అందజేశారు.

ముంబైలో అమితాబ్ బచ్చన్ నివాసానికి బాంబు బెదిరింపు

బాలీవుడ్ మెగాస్టార్ అమితాబ్ బచ్చన్ నివాసం 'జల్సా', ముంబై మేయర్ కార్యాలయం, ఛత్రపతి శివాజీ మహారాజ్ అంతర్జాతీయ విమానాశ్రయాన్ని బాంబులతో పేల్చివేస్తామంటూ వచ్చిన ఒక ఈమెయిల్ తీవ్ర కలకలం సృష్టించింది. ఈ సమాచారం అందిన వెంటనే ముంబై భద్రతా సంస్థలు, బాంబు నిర్వీర్య బృందాలు రంగంలోకి దిగాయి. పేర్కొన్న అన్ని ప్రాంతాలలోనూ విస్తృతంగా తనిఖీలు చేపట్టాయి. అయితే ఎక్కడా ఎలాంటి అనుమానాస్పద వస్తువులు లభించకపోవడంతో, ఇది ఆకతాయిలు పంపిన నకిలీ (హోక్స్) ఈమెయిల్‌గా అధికారులు నిర్ధారించారు. గత కొద్ది రోజులుగా ముంబైలో ఇటువంటి నకిలీ బెదిరింపు ఈమెయిళ్లు వరుసగా వస్తున్నాయి. నవంబర్ 6న కూడా అమితాబ్ నివాసాన్ని లక్ష్యంగా చేసుకుని ఓ బెదిరింపు రాగా, తనిఖీల్లో ఏమీ దొరకలేదు. అంతకుముందు అక్టోబర్ 23న ముంబై మేయర్, డిప్యూటీ మేయర్‌లకు వచ్చిన ఈమెయిల్‌లో బీఎంసీ ప్రధాన కార్యాలయం

ఏపీలో రాకెట్ టెక్నాలజీ హబ్.. రూ.800 కోట్ల పెట్టుబడి

వివిధ దశల అభివృద్ధి, పునర్వినియోగ ప్రయోగ వాహనాల సాంకేతికతకు సంబంధించిన పరీక్షలు నిర్వహించేందుకు అవసరమైన వసతులను ఇక్కడ ఏర్పాటు చేయనున్నారు. ఈ విస్తరణకు సంబంధించి ఆస్ట్రోబేస్ సంస్థ ఆంధ్రప్రదేశ్ ఎకనామిక్ డెవలప్‌మెంట్ బోర్డుతో అవగాహన ఒప్పందం కుదుర్చుకుంది. నవంబర్ 12న విశాఖపట్నంలో జరిగిన 31వ సీఐఐ భాగస్వామ్య సదస్సులో ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు, పరిశ్రమల శాఖ మంత్రి టీజీ భరత్ సమక్షంలో ఈ ఒప్పందంపై సంతకాలు జరిగాయి.

మరో 339 ఎకరాల విస్తరణ.. ప్రస్తుతం తిమ్మసముద్రంలో ఆస్ట్రోబేస్‌కు సుమారు 22 ఎకరాల్లో రాకెట్ ఇంజిన్ పరీక్షల కేంద్రం ఉంది. తాజాగా మరో 339 ఎకరాలను జోడించి మొత్తం విస్తీర్ణాన్ని సుమారు 360 ఎకరాలకు పెంచనున్నారు. ఈ ప్రాంగణంలో రాకెట్ ఇంజిన్ల పరీక్షలు, ప్రయోగ వాహనాల వివిధ దశల అభివృద్ధి, వాటి పనితీరు ధ్రువీకరణకు అవసరమైన సదుపాయాలను ఏర్పాటు చేయనున్నారు. ఇంజిన్లను స్థిరంగా ఉంచి అధిక ఉష్ణోగ్రతల వద్ద నిర్వహించే హాట్ ఫైర్ పరీక్షలతో పాటు పునర్వినియోగ సాంకేతికతకు సంబంధించిన ప్రయోగాలూ చేపట్టనున్నారు. రాకెట్ ప్రయోగానికి ముందు ఇంజిన్లు, వాహనంలోని ఒక్కో దశ, మొత్తం వ్యవస్థ పనితీరును భూమిపైనే విస్తృతంగా పరీక్షించాల్సి ఉంటుంది. ఈ పరీక్షల ద్వారా సాంకేతిక లోపాలను గుర్తించి, ప్రయోగ వాహనాల విశ్వసనీయతను మెరుగుపరచవచ్చు. ఇందుకు అవసరమైన మౌలిక వసతులను కొత్త కేంద్రంలో అభివృద్ధి చేయనున్నారు.

పునర్వినియోగ రాకెట్ సాంకేతికతకు ప్రాధాన్యం.. ఈ కేంద్రంలో హాప్ టెస్టులు నిర్వహించేందుకు కూడా ఏర్పాట్లు చేయనున్నారు. ఈ పరీక్షల్లో రాకెట్ దశ నియంత్రిత పద్ధతిలో కొంత ఎత్తుకు ఎగిరి, తిరిగి సురక్షితంగా కిందకు దిగే ప్రక్రియను ప్రదర్శిస్తారు. రాకెట్ లేదా దాని దశలను మళ్లీ మళ్లీ ఉపయోగించుకునే సాంకేతికత అభివృద్ధిలో ఇవి కీలకమైన ప్రయోగాలు. పునర్వినియోగ ప్రయోగ వాహనాల ద్వారా ప్రయోగ ఖర్చులు, ఒక ప్రయోగం తర్వాత మరో ప్రయోగానికి పట్టే సమయాన్ని తగ్గించే అవకాశం ఉంటుంది. ఉపగ్రహ ప్రయోగ సామర్థ్యాన్ని పెంచుకోవడం, అంతరిక్షంలోకి వెళ్లేందుకు అయ్యే వ్యయాన్ని తగ్గించడం లక్ష్యంగా భారత్ స్వదేశీ సాంకేతికతను అభివృద్ధి చేస్తోంది. ఈ నేపథ్యంలో ఇంజిన్ పరీక్షల నుంచి ప్రయోగ వాహనాల దశల అభివృద్ధి, సాంకేతిక ధ్రువీకరణ వరకు ఒకే ప్రాంగణంలో చేపట్టగలిగే వసతులు ఏర్పడటం ప్రాధాన్యం సంతరించుకుంది.

కర్ణాటకలోనూ రూ.500 కోట్ల పెట్టుబడి.. ఆంధ్రప్రదేశ్‌లోని విస్తరణతో పాటు కర్ణాటకలో మరో రూ.500 కోట్లు పెట్టుబడి పెట్టాలని ఆస్ట్రోబేస్ ప్రణాళిక రూపొందించింది. బెంగళూరులో ఏర్పాటు చేయనున్న తయారీ కేంద్రంలో అధునాతన త్రీడీ తయారీ, విడిభాగాల రూపకల్పన, నిర్మాణం, నాన్ డిస్ట్రక్టివ్ టెస్టింగ్, నాణ్యత తనిఖీలు, ఇంజిన్లు, రాకెట్ దశల అసెంబ్లీకి సంబంధించిన సదుపాయాలు కల్పించనున్నారు. సంస్థ అభివృద్ధి చేస్తున్న ఎవరెస్ట్ ఇంజిన్, ఏబీ220 మీడియం లిఫ్ట్ ప్రయోగ వాహనాల తయారీకి ఈ కేంద్రం తోడ్పడనుంది. భారత్ నుంచి ఏటా 1,000 టన్నుల పేలోడ్‌ను అంతరిక్షంలోకి పంపగల ప్రయోగ వ్యవస్థలను అభివృద్ధి చేయాలన్నది తమ దీర్ఘకాలిక లక్ష్యమని ఆస్ట్రోబేస్ వెల్లడించింది. అయితే ఇది సంస్థ నిర్దేశించుకున్న లక్ష్యం మాత్రమేనని, ప్రస్తుతం అందుబాటులో ఉన్న ప్రయోగ సామర్థ్యం కాదని పేర్కొంది.

1,500 మందికి ఉపాధి అవకాశం.. ఆంధ్రప్రదేశ్‌లో ప్రతిపాదించిన విస్తరణ ప్రాజెక్టు ద్వారా సుమారు 500 మందికి ప్రత్యక్షంగా, మరో 1,000 మందికి పరోక్షంగా ఉపాధి అవకాశాలు లభించవచ్చని సంస్థ అంచనా వేస్తోంది. ఈ పెట్టుబడులు అమలైతే రాకెట్ తయారీ, ఇంజిన్ పరీక్షలు, ప్రయోగ వాహనాల అభివృద్ధి వంటి విభాగాల్లో దేశీయంగా అంతరిక్ష పరిశ్రమల వ్యవస్థ బలోపేతం కావడానికి అవకాశం ఉంటుంది. అయితే మౌలిక సదుపాయాల ఏర్పాటుతో పాటు సాంకేతిక పరీక్షలు విజయవంతం కావడం, ప్రయోగాలకు సిద్ధమైన వాహనాలను అభివృద్ధి చేయడం ఈ లక్ష్యాల సాధనలో కీలకం కానుంది.

పాత కేసులో కోర్టుకు హాజరైన సీఎం రేవంత్ రెడ్డి

2021 ఏప్రిల్ 11న నల్గొండ జిల్లా పెద్దవూర మండలంలోని చలకుర్తి గ్రామంలో నిర్వహించిన ఉపఎన్నిక ప్రచారంలో రేవంత్ రెడ్డి పాల్గొన్నారు. ఆ సందర్భంలో మాస్క్ ధరించలేదని, ఇతర కోవిడ్ నిబంధనలు పాటించలేదని ఆరోపిస్తూ పోలీసులు ఆయనపై కేసు నమోదు చేశారు. ఈ కేసు విచారణలో భాగంగా క్రిమినల్ ప్రొసీజర్ కోడ్ (జుౌూజ) సెక్షన్ 313 కింద న్యాయస్థానం సీఎం రేవంత్ రెడ్డి స్టేట్‌మెంట్‌ను రికార్డు చేసింది. గత ప్రభుత్వ హయాంలో ఎన్నికల ప్రవర్తనా నియమావళి (కోడ్), కోవిడ్ నిబంధనల ఉల్లంఘనకు సంబంధించి రేవంత్ రెడ్డిపై రాష్ట్రవ్యాప్తంగా పలు ప్రాంతాల్లో ఇలాంటి కేసులు నమోదయ్యాయి. ఇందులో భాగంగా 2026 ఫిబ్రవరి 28న కూడా గత ప్రభుత్వ కాలంలో నమోదైన ఏడు కేసులకు సంబంధించి ఆయన ప్రజాప్రతినిధుల కోర్టుకు హాజరయ్యారు. ఆ కేసులు ప్రధానంగా 2019 హుజూర్‌నగర్ ఉపఎన్నిక, 2021లో కోవిడ్ సమయంలో నిర్వహించిన బహిరంగ సభలకు సంబంధించినవి. 2019 హుజూర్‌నగర్ ఉపఎన్నిక ప్రచారంలో కాంగ్రెస్ అభ్యర్థికి మద్దతుగా సుమారు 40 వాహనాలు, డీజే సౌండ్ సిస్టమ్‌లతో ర్యాలీ నిర్వహించారనే అభియోగాలపై రేవంత్ రెడ్డితో పాటు అప్పటి ఎంపీ నలమాద ఉత్తమ్ కుమార్ రెడ్డిపై కూడా కేసులు నమోదయ్యాయి. అయితే, హుజూర్‌నగర్ ఉపఎన్నికల కోడ్ ఉల్లంఘన ఆరోపణలపై నమోదైన ఒక క్రిమినల్ కేసును గతంలోనే తెలంగాణ హైకోర్టు కొట్టివేసింది. గరిడేపల్లి పోలీస్ స్టేషన్‌లో నమోదైన ఆ కేసులో రేవంత్ రెడ్డిని రెండో నిందితుడిగా (ూ2), అప్పటి ఎంపీ ఉత్తమ్ కుమార్ రెడ్డిని మొదటి నిందితుడిగా (ూ1) పేర్కొన్నారు. ఎన్నికల అధికారుల నుంచి ముందస్తు అనుమతి లేకుండా 2019 అక్టోబర్ 19న పోనుగోడు మండలంలో ప్రచార సభ నిర్వహించారంటూ పోలీసులు ఐపీసీ సెక్షన్ 188 కింద కేసు నమోదు చేసి, హైదరాబాద్‌లోని ఎక్సైజ్ కేసుల ప్రిన్సిపల్ స్పెషల్ జ్యుడిషియల్ ఫస్ట్ క్లాస్ మేజిస్ట్రేట్ కోర్టులో ఛార్జిషీట్ దాఖలు చేశారు. ఈ కేసుపై విచారణ జరిపిన హైకోర్టు, నిబంధనలను ఉద్దేశపూర్వకంగా ఉల్లంఘించినట్లు ఎలాంటి బలమైన ఆధారాలు ఛార్జిషీట్‌లో లేవని, ఈ కేసు చట్టపరంగా నిలబడదని స్పష్టం చేస్తూ కేసును కొట్టివేసింది. రేవంత్ రెడ్డి దాఖలు చేసిన క్వాష్ పిటిషన్‌పై హైకోర్టు ఈ మేరకు తీర్పునిచ్చింది. తాజాగా నాగార్జున సాగర్ ఉపఎన్నిక నాటి పాత కేసు విచారణలో భాగంగా సీఎం రేవంత్ రెడ్డి న్యాయస్థానానికి హాజరై తన వాంగ్మూలాన్ని నమోదు చేశారు.

ఎన్నికలే లక్ష్యంగా పవన్ కల్యాణ్ కొత్త వ్యూహం

పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో పూర్తిస్థాయిలో పోటీ చేయడమే లక్ష్యంగా కీలక నిర్ణయం తీసుకుంది. ఇందులో భాగంగా 2026 జూన్ 2వ తేదీకి ముందు నియమించిన పలు పదవులు, కమిటీలను రద్దు చేస్తున్నట్లు పార్టీ తెలంగాణ రాష్ట్ర కార్యాలయం ప్రకటించింది.

పార్లమెంట్, జిల్లా, అసెంబ్లీ నియోజకవర్గాల ఇన్‌చార్జ్ పదవులతో పాటు జీహెచ్‌ఎంసీ, ఇతర మున్సిపాలిటీలు, కార్పొరేషన్ల ఇన్‌చార్జ్ పదవులు, పాయింట్ ఆఫ్ కాంటాక్ట్ (పీఓసీ) బాధ్యతలను రద్దు చేసింది. విద్యార్థి, యువజన, వీర మహిళ విభాగాల పదవులు, పార్లమెంట్ నియోజకవర్గ కోఆర్డినేటర్లు, పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల కోసం నియమించిన కోఆర్డినేటర్ల బాధ్యతలు కూడా రద్దు చేసినట్లు వెల్లడించింది. పాత, కొత్త అడహక్ కమిటీలకూ ఈ నిర్ణయం వర్తిస్తుందని స్పష్టం చేసింది. అయితే 2026 జూన్ 2 తర్వాత ఏర్పాటైన తెలంగాణ రాష్ట్ర జాయినింగ్ కమిటీ, అధికార ప్రతినిధులు యథావిధిగా కొనసాగుతారని తెలిపింది. రాష్ట్ర ముఖ్య నాయకుల పదవులకు ఈ రద్దు వర్తించదని పేర్కొంది.

కొత్త కమిటీల ఏర్పాటుపై కసరత్తు పార్టీని కేవలం పదవులు, హోదాలకే పరిమితం చేయకుండా ప్రజాక్షేత్రంలో నిరంతరం పనిచేసే రాజకీయ శక్తిగా తీర్చిదిద్దడమే పునర్వ్యవస్థీకరణ ప్రధాన ఉద్దేశమని జనసేన వెల్లడించింది. అన్ని సామాజిక వర్గాలకు ప్రాతినిధ్యం కల్పిస్తూ కొత్త కమిటీలను ఏర్పాటు చేయనున్నట్లు తెలిపింది. యువత, విద్యార్థులు, విద్యావంతులు, మహిళలు, అనుభవజ్ఞులు, మేధావులకు ప్రాధాన్యత ఇవ్వనున్నట్లు పేర్కొంది. పార్టీ అధ్యక్షుడు, ఆంధ్రప్రదేశ్ ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ ఆలోచనలు, సూచనలు, భవిష్యత్ కార్యాచరణకు అనుగుణంగా తెలంగాణలో కొత్త వ్యవస్థను రూపొందించనున్నారు. పార్టీ కోసం క్షేత్రస్థాయిలో పనిచేస్తున్న నాయకులు, జనసైనికులు, వీర మహిళల వివరాలను సేకరించి, సమష్టిగా చర్చించిన అనంతరం కొత్త కమిటీలపై నిర్ణయం తీసుకోనున్నారు.

2029 ఎన్నికలే లక్ష్యంగా బాధ్యతల కేటాయింపు తెలంగాణలో 2029 సాధారణ ఎన్నికలతో పాటు అంతకుముందు జరగనున్న జీహెచ్‌ఎంసీ, ఎంఎంసీ, సీఎంసీ, మున్సిపల్, కార్పొరేషన్, జెడ్పీటీసీ, ఎంపీటీసీ, ఇతర స్థానిక సంస్థల ఎన్నికలు, పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికలకు పార్టీని సిద్ధం చేయాలని జనసేన భావిస్తోంది. ఈ నేపథ్యంలో అర్హత, అనుభవం, అంకితభావం, పనితీరును పరిగణనలోకి తీసుకుని నాయకులకు కొత్త బాధ్యతలు అప్పగించనుంది. గతంలో పార్టీ పదవుల్లో పనిచేసిన వారి బాధ్యతలు రద్దు కావడం వారి సేవలకు ముగింపు కాదని జనసేన స్పష్టం చేసింది. మరింత క్రమబద్ధమైన, సమర్థవంతమైన, జవాబుదారీతనంతో కూడిన వ్యవస్థను ఏర్పాటు చేయడంలో భాగంగానే ఈ నిర్ణయం తీసుకున్నట్లు వివరించింది. పార్టీ సిద్ధాంతాలను, పవన్ కల్యాణ్ ఆశయాలను, ప్రజా సమస్యలపై పోరాట స్ఫూర్తిని తెలంగాణలో మరింత విస్తృతంగా తీసుకెళ్లడమే లక్ష్యమని పేర్కొంది.



పెట్టుబడుల జాతర

కొత్త చట్టం.. పక్కాగా ప్రోత్సాహకాలు

ఈ సదస్సులో చర్చిస్తున్న ట్రేడ్, టెక్నాలజీ, ట్రస్ట్ (వ్యాపారం, సాంకేతికత, నమ్మకం) అనే మూడు అంశాలకు తమ ప్రభుత్వంలో వాస్తవ రూపం కల్పిస్తామని లోకేశ్ తెలిపారు. వ్యాపార నిర్వహణలో స్పీడ్ (వేగం), పాలసీల్లో స్టెబిలిటీ (స్థిరత్వం), సర్వీస్ (సేవ) తమ విధానమని స్పష్టం చేశారు. పెట్టుబడిదారుల్లో మరింత విశ్వాసం నింపేందుకు త్వరలోనే 'ఇన్వెస్టర్ ప్రొటెక్షన్ యాక్ట్' తీసుకురాబోతున్నామని ఆయన కీలక ప్రకటన చేశారు. అలాగే, ప్రభుత్వం వాగ్దానం చేసిన ప్రోత్సాహకాలను నేరుగా పారిశ్రామికవేత్తలకే అందేలా, వారు ప్రభుత్వ కార్యాలయాల చుట్టూ తిరగాల్సిన అవసరం లేకుండా 'ఎస్క్రో ఖాతాల' ద్వారా చెల్లింపులు జరిపే విధానాన్ని ప్రారంభిస్తున్నట్లు వెల్లడించారు.

ఏపీ బలం.. మారిన పారిశ్రామిక స్వరూపం ఆంధ్రప్రదేశ్‌కు ఉన్న వెయ్యి కిలోమీటర్ల తీరప్రాంతం, విశాఖ ప్రధాన పోర్టు, నిర్మాణంలో ఉన్న నాలుగు కొత్త గ్రీన్‌ఫీల్డ్ పోర్టులు, ఇటీవల ప్రారంభమైన భోగాపురం అంతర్జాతీయ విమానాశ్రయం వంటి మౌలిక సదుపాయాలు రాష్ట్ర బలాన్ని చాటుతున్నాయని లోకేశ్ వివరించారు. కియా మోటార్స్, కాగ్నిజెంట్, టీసీఎస్ వంటి సంస్థల రాకతో పారిశ్రామిక రంగం పుంజుకుందన్నారు. 2024 జూన్ నుంచి తమ ప్రభుత్వానికి రూ.22.6 లక్షల కోట్ల విలువైన పెట్టుబడి హామీలు వచ్చాయని, ఇందులో రూ.17.2 లక్షల కోట్ల విలువైన ప్రాజెక్టులకు అనుమతులు మంజూరు కాగా, రూ.5.9 లక్షల కోట్ల విలువైన ప్రాజెక్టుల నిర్మాణం ఇప్పటికే ప్రారంభమైందని తెలిపారు. విశాఖలో గూగుల్ ఏర్పాటు చేస్తున్న 15 బిలియన్ డాలర్ల ఏఐ హబ్, డేటా సెంటర్‌ను దేశ చరిత్రలోనే అతిపెద్ద ఎఫ్‌డీఐగా ఆయన అభివర్ణించారు.

మూడు సక్సెస్ స్టోరీలు.. ప్రభుత్వ సహకారం తమ ప్రభుత్వం పరిశ్రమలకు ఎలా అండగా నిలుస్తుందో చెప్పడానికి లోకేశ్ మూడు కంపెనీల సక్సెస్ స్టోరీలను ఉదహరించారు. టెక్స్‌టైల్ రంగం నుంచి ఏరోస్పేస్, డిఫెన్స్‌లోకి మారిన రేమండ్స్ (ఫ్లిప్), ప్రభుత్వ సహకారంతో అతిపెద్ద సోలార్ సెల్ తయారీదారుగా ఎదిగిన ప్రీమియర్ ఎనర్జీస్ (స్కేల్), మచిలీపట్నానికి చెందిన చిన్న కంపెనీ ఎస్ఎస్‌డీ పాలిమర్స్‌ను క్వాంటం వ్యాలీలో భాగస్వామిని చేయడం (ఇంక్యుబేషన్) ద్వారా తమ ప్రభుత్వ వైఖరిని స్పష్టం చేశారు.

ప్రధాన కార్యాలయాలను ఏపీకి తరలించండి పరిశ్రమల స్థాపనకే పరిమితం కాకుండా, తమ ప్రధాన కార్యాలయాలను కూడా ఆంధ్రప్రదేశ్‌కు తరలించాలని లోకేశ్ పారిశ్రామికవేత్తలను కోరారు. ఇక్కడి స్వచ్ఛమైన గాలి, ట్రాఫిక్ లేని ప్రశాంత జీవన విధానం, నైపుణ్యం కలిగిన యువత, ప్రపంచ స్థాయి కనెక్టివిటీ, గూగుల్ ఏఐ హబ్, అమరావతి క్వాంటం వ్యాలీ వంటి భవిష్యత్ ప్రాజెక్టులు ఇందుకు దోహదం చేస్తాయన్నారు. తాను, ముఖ్యమంత్రి, ఇతర మంత్రులు ఒక వాట్సాప్ సందేశం దూరంలోనే అందుబాటులో ఉంటామని, సమావేశాల కోసం నెలల తరబడి వేచి చూడాల్సిన అవసరం లేదని ఆయన స్పష్టం చేశారు. జ్ఞాపకాలతో పాటు, ఏపీ నుంచి భవిష్యత్తును నిర్మించుకునే ప్రణాళికతో తిరిగి వెళ్లాలని ఆయన ఆకాంక్షించారు.

డోలు వాయించిన చంద్రబాబు,పవన్

సంయుక్తంగా ప్రారంభించారు. అనంతరం ప్రాంగణంలోని వివిధ స్టాళ్లను నేతలు ఆసక్తిగా పరిశీలించారు. సదస్సు వేదిక వద్ద ప్రముఖులకు థింసా, తప్పెటగుళ్ల వంటి రాష్ట్ర సంప్రదాయ నృత్యాలతో ఘన స్వాగతం లభించింది. ఈ సందర్భంగా చంద్రబాబు, పీయూష్ గోయల్, పవన్ కల్యాణ్ స్వయంగా డోలు వాయించి కళాకారులను ఉత్సాహపరిచారు. అనంతరం పెవిలియన్‌లో తిరుపతి, విశాఖపట్నం, అమరావతి ఎకనమిక్ రీజియన్లతో పాటు సీఆర్‌డీఏ పరిధిలో జరుగుతున్న అభివృద్ధి పనులపై అధికారులు ఇచ్చిన డిజిటల్ ప్రజెంటేషన్‌ను కేంద్ర మంత్రికి వివరించారు. ఈ ప్రదర్శనలో ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన అమరావతి టవర్ మోడల్ అందరినీ ఆకట్టుకుంది. రాష్ట్ర సంస్కృతిని ప్రతిబింబించే తోలుబొమ్మలాట, పెన్ కలంకారీ, గిరిజన కళాకృతుల స్టాళ్లను నేతలు సందర్శించారు. ఆంధ్రప్రదేశ్‌కు చెందిన కళాకారుల ప్రతిభను కేంద్రమంత్రికి సీఎం వివరించారు. అనంతరం అరకు కాఫీ స్టాల్ వద్ద నేతలు కాఫీని రుచి చూశారు. సదస్సు ప్రాంగణంలో నేతలు కాసేపు బ్యాటరీ కారులో ప్రయాణించి పరిశ్రమల పురోగతిని సమీక్షించారు. నవంబర్ 12, 13 తేదీల్లో రెండు రోజుల పాటు జరిగే ఈ సదస్సు ద్వారా రాష్ట్రానికి పెద్దఎత్తున పెట్టుబడులను ఆకర్షించడమే లక్ష్యంగా ప్రభుత్వం అడుగులు వేస్తోంది.

అభివృద్ధిలో మోదీ-బాబుది 'ఆర్‌ఆర్‌ఆర్' జోడీ..

ఆంధ్రప్రదేశ్‌లోని విశాఖ నగరం ఇకపై కాన్ఫెడరేషన్ ఆఫ్ ఇండియన్ ఇండస్ట్రీ (సీఐఐ) భాగస్వామ్య సదస్సులకు శాశ్వత వేదికగా మారనుందని కేంద్ర వాణిజ్య, పరిశ్రమల శాఖామంత్రి పీయూష్ గోయెల్ కీలక ప్రకటన చేశారు. విశాఖలో జరిగిన సీఐఐ సమ్మిట్‌లో ఆయన మాట్లాడుతూ.. ముఖ్యమంత్రి చంద్రబాబు పాలనపై ప్రశంసల వర్షం కురిపించారు. అభివృద్ధి విషయంలో ప్రధాని నరేంద్ర మోదీ, సీఎం చంద్రబాబుల పనితీరును 'ఆర్‌ఆర్‌ఆర్' సినిమాలోని నీరు, నిప్పుతో పోలుస్తూ, ఇద్దరూ కలిసి రాష్ట్రాన్ని, దేశాన్ని ప్రగతి పథంలో నడిపిస్తున్నారని కొనియాడారు.

స్పీడ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్‌తో ఏపీ ముందుకు ఇటీవల రెండు తీవ్రమైన తుపాన్లు రాష్ట్రాన్ని దెబ్బతీసినా, విశాఖ నగరం వేగంగా కోలుకుని అంతర్జాతీయ సదస్సుకు వేదిక కావడం అభినందనీయమని గోయెల్ అన్నారు. "ప్రపంచమంతా ఈజ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్ గురించి చర్చిస్తుంటే, సీఎం చంద్రబాబు 'స్పీడ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్'ను అమలు చేస్తూ ఆదర్శంగా నిలుస్తున్నారు. ఆయన కాలం కంటే ముందు ఆలోచించి ఏఐ, క్వాంటం టెక్నాలజీల ప్రాముఖ్యతను ఎప్పుడో గుర్తించారు" అని వివరించారు. 2024లో చంద్రబాబు అధికారం చేపట్టే నాటికి రాష్ట్రం అప్పుల్లో ఉండగా, వ్యవస్థలు చిన్నాభిన్నమై ఉన్నాయని, అయినా పట్టుదలతో రాష్ట్రాన్ని పునరుద్ధరించి పెట్టుబడులకు స్వర్గధామంగా తీర్చిదిద్దుతున్నారని ప్రశంసించారు. పెట్టుబడిదారుల్లో విశ్వాసం పెంచేందుకు పారిశ్రామిక ప్రోత్సాహకాలను అందించేందుకు ఏపీ ప్రభుత్వం ప్రత్యేకంగా ఎస్క్రో ఖాతాను ప్రారంభించడం గొప్ప ముందడుగు అని పేర్కొన్నారు.

పెట్టుబడిదారులకు భారత్ భరోసా ప్రపంచవ్యాప్తంగా ఆర్థిక సంక్షోభం, సవాళ్లు నెలకొన్న ప్రస్తుత తరుణంలో పెట్టుబడిదారులకు భారత్ అత్యంత సురక్షితమైన, విశ్వసనీయమైన గమ్యస్థానంగా నిలుస్తోందని గోయెల్ భరోసా ఇచ్చారు. "అప్పటి కాకతీయ రాజు గణపతి దేవుడు విదేశీ పెట్టుబడిదారులకు భరోసా కల్పించిన చారిత్రక నేపథ్యం మనది. అప్పటి నుంచి ఇప్పటి వరకు భారత్ విదేశీ భాగస్వాములను గౌరవిస్తూనే ఉంది" అని గుర్తుచేశారు. భారత్ ఎన్నడూ టెక్నాలజీ బదిలీని కోరదని, ఇతర దేశాల మేధోసంపత్తిని దొంగిలించదని, ఇంటలెక్చువల్ ప్రాపర్టీ హక్కులను పూర్తిగా గౌరవిస్తుందని ఆయన స్పష్టం చేశారు. విశాఖ నగరం 'స్టీల్ సిటీ' నుంచి 'సిలికాన్ సిటీ'గా రూపాంతరం చెందుతోందని, ఓర్వకల్లు, పూడిమడక వంటి ప్రాంతాలు గ్రీన్ ఎనర్జీ హబ్స్‌గా ఎదుగుతున్నాయని తెలిపారు. తయారీ, పర్యాటకం వంటి అనేక రంగాల్లో ఏపీలో, భారత్‌లో అపార అవకాశాలున్నాయని, వాటిని అందిపుచ్చుకోవాలని పారిశ్రామికవేత్తలను ఆహ్వానించారు. "దేశభాషలందు తెలుగు లెస్స అని శ్రీకృష్ణదేవరాయలు అన్నారని, అలాంటి తీయనైన ప్రాంతంలో పెట్టుబడులు పెట్టడం సంతోషాన్నిస్తుంది" అని కేంద్రమంత్రి పేర్కొన్నారు.

2047 వరకు వేచి చూడాల్సిన పనిలేదు..

నేడు బీజేపీ జాతీయ అధ్యక్షుడు నితిన్ నబిన్ ఆధ్వర్యంలో పార్టీ ప్రధాన కార్యాలయంలో జరిగిన 'దీపావళి మిలన్ సమారోహ్' కార్యక్రమంలో ప్రధాని మోదీ ప్రసంగించారు. ఈ కార్యక్రమంలో కేంద్ర హోం మంత్రి అమిత్ షా, రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్, కేంద్ర మంత్రి జేపీ నడ్డా తదితర సీనియర్ నేతలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మోదీ మాట్లాడుతూ.. "భారత్ నేడు సాధిస్తున్న విజయాల దృష్ట్యా, వికసిత భారత్ లక్ష్యం మనకు అందనంత దూరంలో లేదు" అని అన్నారు. సాంకేతిక, మౌలిక సదుపాయాల రంగాల్లో దేశం సాధించిన ప్రగతిని ఆయన ఉదహరించారు. "ఒకప్పుడు ఊహించడానికే కష్టంగా ఉన్న మైలురాళ్లను భారత్ ఇప్పుడు అందుకుంటోంది. చంద్రుడి దక్షిణ ధ్రువంపై ల్యాండర్‌ను దింపి భారత్ చరిత్ర సృష్టిస్తుందని, ప్రపంచంలోనే రెండో అతిపెద్ద మొబైల్ తయారీదారుగా ఎదుగుతుందని ఎవరైనా ఊహించారా? గత 12 ఏళ్లలోనే ప్రపంచంలో మూడో అతిపెద్ద స్టార్టప్ వ్యవస్థను నిర్మించుకున్నాం. మన యూపీఐ నేడు ప్రపంచంలోనే అతిపెద్ద రియల్ టైమ్ పేమెంట్ సిస్టమ్‌గా నిలిచింది. ఇవన్నీ సాధించగలిగినప్పుడు, వికసిత భారత్ కలను కూడా మనం కచ్చితంగా సాకారం చేసుకోగలం. చీనాబ్ నదిపై ప్రపంచంలోనే అత్యంత ఎత్తైన రైల్వే ఆర్చ్ బ్రిడ్జి నిర్మిస్తారని ఎవరు భావించారు?" అని ప్రధాని పేర్కొన్నారు. గత 12 ఏళ్లలో మౌలిక సదుపాయాల అభివృద్ధిలో వచ్చిన మార్పును ఆయన ఉదహరించారు. "మిత్రులారా.. 12 ఏళ్ల క్రితం నాలుగు లేన్ల రహదారి నిర్మాణం కూడా పెద్ద విజయంగా భావించేవారని గుర్తుంచుకోండి. నేను ముఖ్యమంత్రిగా ఉన్న తొలి రోజుల్లో గ్రామాలకు వెళితే, కరవు పనుల్లో భాగంగా మా ఊరికి కనీసం ఒక రోడ్డు వేయించండి సారూ అని వినతిపత్రాలు ఇచ్చేవారు" అని ఆయన గుర్తుచేసుకున్నారు. పేదరిక నిర్మూలన విషయంలో ప్రభుత్వాల వైఖరిలో వచ్చిన మార్పును కూడా మోదీ వివరించారు. "ఒకప్పుడు ప్రతి నాయకుడు ఎర్రకోట నుంచి పేదరికాన్ని నిర్మూలిస్తామని నినదించేవారు. అది ఒక మంత్రంలా ఉండేది. ప్రతి ఎన్నికలోనూ పేదరికాన్ని పోగొడతామని హామీలు ఇచ్చేవారు.

ఏకగ్రీవంగా సర్పంచ్‌గా ఎన్నుకుంటే గ్రామాభివృద్ధికి రూ.30 లక్షల విరాళం

తవ్వారిపల్లి గ్రామ ప్రజలకు సాలిగారి కవిత ప్రత్యేక విజ్ఞప్తి



ఖాజీపేట నంది పత్రిక ప్రతినిధి నవంబర్ 12 (కడప జిల్లా:) తవ్వారిపల్లి గ్రామ సర్పంచ్ ఎన్నికల్లో తనకు ఏకగ్రీవంగా అవకాశం కల్పిస్తే గ్రామాభివృద్ధి కోసం రూ.30 లక్షలు విరాళంగా అందజేస్తానని సర్పంచ్ అభ్యర్థి సాలిగారి కవిత ప్రకటించారు. తవ్వారిపల్లి గ్రామానికి చెందిన సాలిగారి రామప్రతాపరెడ్డి భార్య సాలిగారి కవిత ఈ మేరకు గ్రామ ప్రజలకు ప్రత్యేక విజ్ఞప్తి చేశారు. ఇప్పటివరకు గ్రామంలో సర్పంచ్ ఎన్నిక ఏకగ్రీవం కాలేదని, ఈసారి గ్రామ ప్రజలందరూ ఐక్యంగా ముందుకొచ్చి ఏకగ్రీవ నిర్ణయం తీసుకోవాలని కోరారు. గ్రామానికి సేవ చేయాలన్నదే తన ప్రధాన ఆకాంక్ష అని, తనకు అవకాశం కల్పిస్తే తన భర్త సాలిగారి రామప్రతాపరెడ్డి ఆశయాలకు అనుగుణంగా గ్రామాన్ని అభివృద్ధి పథంలో ముందుకు తీసుకెళ్లేందుకు కృషి చేస్తానని తెలిపారు. గ్రామ ఐక్యతే అభివృద్ధికి పునాది అని, గ్రామ ప్రజల సహకారంతో తవ్వారిపల్లిని ఆదర్శ గ్రామంగా తీర్చిదిద్దాలన్నదే తన లక్ష్యమని పేర్కొన్నారు.

సహకార సంఘ రైతులకు ఈ కేవైసీ తప్పనిసరి : చైర్మన్ కొండమడుగుల, సీఈఓ బేగ్



శిరివెళ్ల : (నంది పత్రిక) సిరివెళ్ల మండల పరిధిలోని శిరివెళ్ల ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘంలో సభ్యత్వం ఉన్న ప్రతి రైతు ఈ కేవైసీ చేసుకోవాలని సొసైటీ చైర్మన్ కొండమడుగుల శ్రీనివాసరెడ్డి, ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘ సీఈఓ మీర్జా మహబూబ్ బేగ్ పిలుపునిచ్చారు. సభ్యత్వం ఉన్న ప్రతి రైతు ఆధార్, పొలంపాస్ పుస్తకం సహకార సంఘ బ్యాంకు అకౌంట్ నకలు ఫోటోలు వన్ బి అడంగల్ తదితర నకలు పత్రాలను అందజేయాలని చైర్మన్ మరియు సీఈఓ తెలియజేశారు. సభ్యత్వం ఉండి ఈ కేవైసీ అప్డేట్ చేసుకోని రైతులకు రాబోయే సహకార సంఘ ఎన్నికల్లో ఓటు హక్కు ఉండదని సూచించారు. సబ్సిడీ కింద వస్తున్నటువంటి భూసార మందులు గాని ఇతర అన్నదాత సుఖీభవ పీఎం కిసాన్ వంటి పథకాలు వర్తించవని సూచనప్రాయంగా తెలిపారు. కావున శిరివెళ్ల సహకార సంఘ సొసైటీలో గల ప్రతి రైతు సంబంధించిన పత్రాలు అందించి ఈ కేవైసీ పూర్తి చేసుకోవాలని పిలుపునిచ్చారు.

బొయలకుంట్ల సహకార సంఘ రైతులకు ఈ కేవైసీ తప్పనిసరి :

చైర్మన్ కాటంరెడ్డి అరుణమ్మ., సీఈఓ కానాల దస్తగిరి,



శిరివెళ్ల (నంది పత్రిక) : సిరివెళ్ల మండల పరిధిలోని బోయలకుంట్ల ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘంలో సభ్యత్వం ఉన్న ప్రతి రైతు ఈ కేవైసీ తప్పనిసరిగా చేసుకోవాలని ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘ చైర్మన్ కాటంరెడ్డి అరుణమ్మ, సీఈఓ కానాల దస్తగిరి పిలుపునిచ్చారు. సభ్యత్వం ఉన్న ప్రతి రైతు ఆధార్, పొలంపాస్ పుస్తకం సహకార సంఘ బ్యాంకు అకౌంట్ నకలు ఫోటోలు వన్ బి అడంగల్ తదితర నకలు పత్రాలను అందజేయాలని చైర్మన్ మరియు సీఈఓ తెలియజేశారు. సభ్యత్వం ఉండి ఈ కేవైసీ అప్డేట్ చేసుకోక పోతే రైతులకు రాబోయే సహకార సంఘ ఎన్నికల్లో ఓటు హక్కు ఉండదని సూచించారు. సబ్సిడీ కింద వస్తున్నటువంటి భూసార మందులు గాని ఇతర అన్నదాత సుఖీభవ, పీఎం కిసాన్ వంటి పథకాలు వర్తించవని సూచనప్రాయంగా తెలిపారు. కావున బోయల కుంట్ల సహకార సంఘ సొసైటీ పరిధిలో గల ప్రతి రైతు సంబంధించిన పత్రాలు సొసైటీలో అందించి ఈ కేవైసీ పూర్తి చేసుకోవాలని పిలుపునిచ్చారు.

విద్యార్థుల భవిష్యత్తుకు అక్షర కానుక... హరిత ఫౌండేషన్ నోట్ బుక్స్ పంపిణీ



పోరుమామిళ్ల నవంబర్ 12 (నంది పత్రిక): ప్రముఖ ఎన్నారై ఐటీ ప్రొఫెషనల్ డాక్టర్ కాటూరు ఫణి రాజ కుమార్ స్థాపించిన హరిత ఫౌండేషన్ హైదరాబాద్ ఆధ్వర్యంలో ప్రభుత్వ పాఠశాల ల విద్యార్థులకు విద్యాసహకారం అందించే కార్యక్రమం లో భాగంగా నోట్ బుక్స్ పంపిణీ చేశారు. హరిత ఫౌండేషన్ కోఆర్డినేటర్ బండి పరిమళ జ్యోతి ఆధ్వర్యంలో కడప జిల్లాలోని కాశి నాయన మండలంలో ఉన్న బాలరాజు పల్లె ప్రాథమిక పాఠశాల, మిద్దెల ప్రాథమిక పాఠశాల, చెన్నవరం ప్రాథమిక పాఠశాల లతో పాటు పోరుమామిళ్ల మండలంలోని నర్సింగు పల్లె ప్రాథమిక పాఠశాల విద్యార్థులకు హరిత ఫౌండేషన్ నోట్ బుక్స్ పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో పరిమళ జ్యోతి మాట్లాడుతూ విద్యార్థులకు అవసరమైన విద్యాసామాగ్రిని అందించడం ద్వారా వారి చదువుకు తోడ్పాటు అందించడమే ఈ కార్యక్రమం ప్రధాన ఉద్దేశం అని తెలిపారు. ఈరోజు మన ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు హరిత ఫౌండేషన్ నోట్ బుక్స్ పంపిణీ చేయడం ఎంతో ఆనందంగా ఉంది. ఒక విద్యార్థి చేతిలో అందించే నోట్ బుక్ కేవలం కాగితాల సమాహారం మాత్రమే కాదు. అది వారి కలలకు పునాది వారి భవిష్యత్తుకు తొలి అడుగు అన్నారు.ప్రతి విద్యార్థికి అవసరమైన ప్రోత్సాహం, సహకారం అందించాలనే లక్ష్యంతో హరిత ఫౌండేషన్ వివిధ సేవా కార్యక్రమాలను నిర్వహిస్తోందని పేర్కొన్నారు .ఈ సందర్భంగా ఆయా పాఠశాలల ప్రధానోపాధ్యాయులు బ్రహ్మానంద రెడ్డి, జయరామిరెడ్డి, వెంకటరామిరెడ్డి, అరుణకుమారి, విద్యార్థులు, తల్లిదండ్రులు హరిత ఫౌండేషన్, ఫౌండర్ అండ్ చైర్మన్ డాక్టర్ ఫణి రాజ కుమార్ కు, హరిత ఫౌండేషన్ బృందానికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. విద్యార్థుల విద్యాభివృద్ధికి అండగా నిలు స్తూ ఇటువంటి సేవా కార్యక్రమాలు నిర్వహించడం అభినందనీయమని ఉపాధ్యాయులు పేర్కొన్నారు.



శాంతిరామ్ కళాశాలకు ఉత్తమ వ్యాయామ అధ్యాపకుడి అవార్డు



నంద్యాల ప్రతినిధి. నవంబర్ 12 . (నంది పత్రిక):స్థానిక నేరవాడ సమీపంలోని శాంతిరామ్ ఇంజనీరింగ్ కళాశాలలో పని చేస్తున్న ఫిజికల్ డైరెక్టర్ చంద్రారెడ్డి కి జే ఎన్టియూఏ ఉత్తమ ఫీజికల్ డైరెక్టర్ అవార్డు వచ్చినట్లు ప్రిన్సిపాల్ డాక్టర్ యం వి. సుబ్రమణ్యం తెలిపారు.ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన అభినందన సభలో ప్రిన్సిపాల్ మాట్లాడుతూ ఈ నెల 11 న ఎన్టియూఏ అనంతరంలో జాతీయ స్థాయి విద్యా దినోత్సవం సందర్భంగా ఏర్పాటు చేసిన అవార్డ్స్ కార్యక్రమం లో ఎన్టియూఏ ఉపకులపతి అయిన ప్రొఫెసర్ సుదర్శన రావు చేతులమీదుగా స్వీకరించారని తెలిపారు.యూనివర్సిటీ పరిధిలోని 5 జిల్లాలలో ఉన్న 170 ఇంజనీరింగ్ కళాశాలలో శాంతిరామ్ ఇంజనీరింగ్ కళాశాలకు ఈ అవార్డు రావడం అందుకు కృషి చేసిన మరియు యూనివర్సిటీ స్థాయిలో ఎంతోమంది క్రీడాకారులను ఉన్నత స్థాయిలో తీర్చిదిద్ది కళాశాలకు మరియు యూనివర్సిటీ కి పేరు ప్రక్యాతులు తీసుకు వచ్చిన ఫీజికల్ డైరెక్టర్ జి. చంద్రారెడ్డికి అభినందనలు తెలిపారు.ఈ సందర్భంగా కళాశాల మేనేజంగ్ డైరెక్టర్ శివరామ్ అభినందంచారు అలాగే హెచ్ఓడీ లు, అధ్యాపక మరియు అధ్యాపకేతర బృందం అభినందనలు తెలిపారు.

ప్రజాస్వామ్యాన్ని అపహాస్యం చేయొద్దు.. ఎన్నికలు ప్రశాంతంగా, పారదర్శకంగా జరగాలి!

నామినేషన్ హక్కును అడ్డుకునే వారిపై కఠిన చర్యలు తీసుకోవాలి

ముత్యాల చెనరాయుడు - జై భీమ్ రావు భారత్ పార్టీ



పోరుమామిళ్ల, నవంబర్ 12 (నంది పత్రిక):ప్రజాస్వామ్యంలో ఎన్నికలు అంటే కేవలం ఓట్లు వేయడం మాత్రమే కాదు.. ప్రతి పౌరుడికి తన అభిప్రాయాన్ని వ్యక్తపరిచే స్వేచ్ఛ, ఎన్నికల్లో పోటీ చేసే హక్కు కల్పించడం కూడా అంతే ముఖ్యం. రాజ్యాంగం ప్రసాదించిన ఈ హక్కులను కాలరాసే ప్రయత్నాలను ఎట్టి పరిస్థితుల్లోనూ సహించకూడదని జై భీమ్ రావు భారత్ పార్టీ నాయకుడు ముత్యాల చినరాయుడు స్పష్టం చేశారు.

గత ఎన్నికల్లో జరిగిన దౌర్జన్యాలు పునరావృతం కాకూడదు గత మున్సిపల్ ఎన్నికల సమయంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని పలు ప్రాంతాల్లో నామినేషన్ పత్రాలను చించివేయడం, అభ్యర్థులను బెదిరించడం, దాడులకు పాల్పడటం, నామినేషన్లు వేయకుండా అడ్డుకోవడం వంటి ప్రజాస్వామ్య విరుద్ధ ఘటనలు చోటుచేసుకున్నాయని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. ఇలాంటి పరిణామాలు ప్రజాస్వామ్య వ్యవస్థకే మాయని మచ్చగా మిగిలిపోతాయని పేర్కొన్నారు.

అధికార పార్టీ అయినా.. ప్రతిపక్షమైనా చట్టం ముందు అందరూ సమానమే!

రానున్న గ్రామ పంచాయతీ ఎన్నికల్లో గతంలో జరిగిన అవాంఛనీయ ఘటనలకు తావులేకుండా ఎన్నికల ప్రక్రియను నిర్వహించాల్సిన బాధ్యత అధికార యంత్రాంగంపై ఉందన్నారు. ఎన్నికల కమిషన్, పోలీస్ శాఖ, రెవెన్యూ అధికారులు, ఎన్నికల సిబ్బంది ఎలాంటి రాజకీయ ఒత్తిళ్లకు తలొగ్గకుండా నిష్పక్షపాతంగా వ్యవహరించాలని కోరారు. అధికార పార్టీ నాయకులైనా, ప్రతిపక్ష నాయకులైనా ఎన్నికల నిబంధనలను ఉల్లంఘిస్తే చట్టప్రకారం చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.

నామినేషన్ అడ్డుకుంటే ప్రజాస్వామ్యానికే గొడ్డలిపెట్టు! అంబేద్కర్ అందించిన రాజ్యాంగ స్ఫూర్తితో ప్రతి పౌరుడికి ఓటు హక్కుతో పాటు చట్టబద్ధంగా ఎన్నికల్లో పోటీ చేసే అవకాశాన్ని గౌరవించాలని ముత్యాల చినరాయుడు పిలుపునిచ్చారు. కులం, మతం, వర్గం, రాజకీయ బలం, ఆర్థిక స్థోమతతో సంబంధం లేకుండా ప్రతి ఒక్కరికీ సమాన అవకాశాలు కల్పించాలన్నారు. నామినేషన్ కేంద్రాల వద్ద తగిన పోలీసు భద్రత ఏర్పాటు చేసి, అభ్యర్థులు ఎలాంటి భయం లేకుండా స్వేచ్ఛగా నామినేషన్లు దాఖలు చేసేలా చర్యలు తీసుకోవాలని కోరారు.

బెదిరింపులకు కాదు.. బ్యాలెట్‌కే ప్రజలు బలం కావాలి! ఎన్నికల్లో గెలుపోటములు ప్రజల తీర్పుతో నిర్ణయించబడాలి తప్ప బెదిరింపులు, దౌర్జన్యాలు, అధికార దుర్వినియోగంతో కాదని ఆయన హితవు పలికారు. రాజకీయ పార్టీలు తమ ఆధిపత్యాన్ని ప్రదర్శించేందుకు కాకుండా ప్రజాస్వామ్య విలువలను కాపాడేందుకు ముందుకు రావాలని సూచించారు. రాజ్యాంగం కల్పించిన హక్కులను కాపాడటం ప్రతి ఒక్కరి బాధ్యత అని, రానున్న పంచాయతీ ఎన్నికలు ఎలాంటి అవాంఛనీయ సంఘటనలకు తావులేకుండా ప్రశాంతంగా, స్వేచ్ఛగా, నిష్పక్షపాతంగా జరిగేలా అధికారులు, రాజకీయ నాయకులు, ప్రజలు సహకరించాలని జై భీమ్ రావు భారత్ పార్టీ సీనియర్ దళిత నాయకులు ముత్యాల చెనరాయుడు విజ్ఞప్తి చేశారు.

జాతీయ గ్రంథాలయ వారోత్సవాలు.

విద్యార్థులు, ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలి: గ్రంథాలయాధికారి ఎన్.వి. సుమలత

వెలుగోడు, నవంబర్ 12 (నంది పత్రిక):పౌర గ్రంథాలయ శాఖ, ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ ఆదేశాల మేరకు స్థానిక శాఖా గ్రంథాలయంలో ఈ నెల 14 నుండి 20వ తేదీ వరకు 59వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాలను అత్యంత ఘనంగా నిర్వహించనున్నట్లు గ్రంథాలయాధికారి ఎన్.వి. సుమలత ఒక ప్రకటనలో తెలిపారు. నేటి తరాలను గ్రంథాలయాలకు సన్నిహితం చేయడం, ప్రజల్లో పుస్తక పఠనాసక్తిని పెంపొందించడమే లక్ష్యంగా ఈ వేడుకలను నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు.

వారోత్సవాల కార్యాచరణ వివరాలు:

వారోత్సవాలలో భాగంగా వారం రోజుల పాటు వివిధ ప్రత్యేక కార్యక్రమాలను రూపొందించారు:

14-11-2026 (శనివారం): గ్రంథాలయ వారోత్సవాల ప్రారంభ వేడుకలు మరియు బాలల దినోత్సవం.

15-11-2026 (ఆదివారం): పుస్తక ప్రదర్శన ఏర్పాటు మరియు పుస్తక పఠన ప్రాముఖ్యతపై అవగాహన.

16-11-2026 (సోమవారం): గ్రంథాలయ ఉద్యమ ప్రముఖులు డాక్టర్ ఎస్.ఆర్. రంగనాథన్, పాతూరి నాగభూషణం, అయ్యంకి వెంకటరమణయ్య తదితరుల స్మరణ.17-11-2026 (మంగళవారం): కవి సమ్మేళనాలు, సెమినార్లు మరియు రచయితల సందేశాలు.

18-11-2026 (బుధవారం): పాఠశాల విద్యార్థినీ విద్యార్థులకు చిత్రలేఖనం, వ్యాసరచన, వక్తృత్వ, క్విజ్ మరియు క్రీడా పోటీలు.

19-11-2026 (గురువారం): మహిళా దినోత్సవం.

20-11-2026 (శుక్రవారం): జాతీయ గ్రంథాలయ వారోత్సవాల ముగింపు వేడుకలు మరియు బహుమతి ప్రదానం.

గ్రంథాలయాలు కేవలం పుస్తకాలు చదివే కేంద్రాలు మాత్రమే కాదని, సమాజానికి విజ్ఞానాన్ని పంచే ఆధునిక దేవాలయాలని ఆమె అభివర్ణించారు. ఈ వారం రోజుల పాటు జరిగే సాహిత్య, సాంస్కృతిక కార్యక్రమాలు మరియు పోటీలలో విద్యార్థులు, యువత, మహిళలు, పాఠకులు మరియు పురప్రముఖులు పెద్ద ఎత్తున పాల్గొని వారోత్సవాలను విజయవంతం చేయాలని గ్రంథాలయాధికారి విజ్ఞప్తి చేశారు.



సిరివెళ్ల మండలంలో ధూపదీప పూజా సామగ్రి పంపిణీ

కార్తీక మాసం సందర్భంగా దానధర్మా చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో సుమారు 50 ఆలయాలకు పూజా సామగ్రి అందజేత





సిరివెళ్ల, (నంది పత్రిక) కార్తీక మాసం సందర్భంగా సిరివెళ్ల మండలంలోని పలు హిందూ దేవాలయాలకు దానధర్మా చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ధూపదీప పూజా సామగ్రిని పంపిణీ చేశారు. ఆలయాల్లో నిత్యం దీపారాధన, పూజలు కొనసాగాలనే ఉద్దేశంతో ట్రస్ట్ నంద్యాల జిల్లా అధ్యక్షుడు నాగమల్లేశ్వర రెడ్డి ఈ సామగ్రిని అందజేశారు.ఈ సందర్భంగా నాగమల్లేశ్వర రెడ్డి మాట్లాడుతూ, కార్తీక మాసంలో సిరివెళ్ల మండలంలోని సుమారు 50 దేవాలయాలకు ధూపదీప, నైవేద్య పూజా సామగ్రిని అందిస్తున్నట్లు తెలిపారు. దాతల సహకారంతో గత కొన్నేళ్లుగా ఆంధ్రప్రదేశ్‌లో సుమారు 6 వేల దేవాలయాలకు ట్రస్ట్ ద్వారా పూజా సామగ్రి అందించినట్లు పేర్కొన్నారు.గత ఏడాది కూడా ఊటుకూరు వెంకట్ ఆధ్వర్యంలో నంద్యాల జిల్లాలోని సుమారు 100 దేవాలయాలకు ట్రస్ట్ సహాయం అందించిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో సుబ్బరాయుడు స్వామి, మహేష్, రామ గోవిందస్వామి, సుబ్బరాయుడు, నిరంజన్‌తో పాటు ట్రస్ట్ కమిటీ సభ్యులు, అర్చకులు, భక్తులు పాల్గొన్నారు.

మండల ప్రజా పరిషత్ కో-ఆప్షన్ సభ్యులు, ఉపాధ్యక్షుల ఎన్నికల నిర్వహణకు పకడ్బందీ ఏర్పాట్లు చేయాలి

జిల్లా కలెక్టర్ రాజకుమారి గణియా



నంద్యాల బ్యూరో, నవంబర్ 12(నంది పత్రిక):- జిల్లాలో మండల ప్రజా పరిషత్ కో-ఆప్షన్ సభ్యులు మరియు ఉపాధ్యక్షుల ఎన్నికల నిర్వహణకు సంబంధించి రాష్ట్ర ఎన్నికల సంఘం నిర్దేశించిన మార్గదర్శకాలు, నిబంధనలను పక్కాగా పాటిస్తూ ఎన్నికల ప్రక్రియను పారదర్శకంగా, ప్రశాంత వాతావరణంలో నిర్వహించేందుకు అవసరమైన ఏర్పాట్లు చేయాలని జిల్లా కలెక్టర్ రాజకుమారి గణియా సంబంధిత అధికారులను ఆదేశించారు. గురువారం కలెక్టరేట్లోనీ వీడియో కాన్ఫరెన్స్ హాలు నందు మండల ప్రజా పరిషత్ కో-ఆప్షన్ సభ్యులు, ఉపాధ్యక్షుల ఎన్నికల నిర్వహణ పై రిటర్నింగ్ అధికారులు, ఎంపీడీవోల తో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించారు. జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ.. ఎన్నికలు 2026 నవంబర్ 19వ తేదీన సంబంధిత మండల ప్రజా పరిషత్ కార్యాలయాల్లో నిర్వహించనున్న నేపథ్యంలో, ఎన్నికకు కనీసం ఆరు రోజుల ముందుగా నవంబర్ 14వ తేదీలోపు ఎంపీడీవోలు, ప్రిసైడింగ్ అధికారులు మండల ప్రజా పరిషత్ సభ్యులందరికీ ఫారం-2 ద్వారా ఎన్నికల నోటీసులను అందజేయాలని తెలిపారు. నోటీసులు అందజేసినట్లు సభ్యుల నుంచి రశీదులు తప్పనిసరిగా తీసుకోవాలని తెలిపారు.

నామినేషన్ల స్వీకరణ, పరిశీలన నవంబర్ 19వ తేదీన ఉదయం 10 గంటలలోపు కోఆప్షన్ సభ్యుల ఎన్నికకు సంబంధించి ఫారం-3 ద్వారా నామినేషన్లను స్వీకరించాలి. నామినేషన్ దాఖలు చేసే అభ్యర్థులు నిర్దేశించిన అర్హతలు కలిగి ఉండటంతో పాటు, ప్రతిపాదకులు, బలపరిచే సభ్యులు కూడా సంబంధిత మండల ప్రజా పరిషత్ ఎన్నుకోబడిన సభ్యులై ఉండాలని తెలిపారు. అభ్యర్థికి 21 సంవత్సరాల వయస్సు నిండి ఉండాలని, నిబంధనల ప్రకారం మత లేదా భాషా అల్పసంఖ్యాక వర్గానికి చెందిన అర్హతను సంబంధిత ధృవపత్రాలతో నిర్ధారించుకోవాలని సూచించారు. ఉదయం 10 గంటల నుంచి 11 గంటల వరకు నామినేషన్ల పరిశీలన నిర్వహించి, అనంతరం నిర్ణీత నిబంధనల ప్రకారం నామినేషన్ల ఉపసంహరణ ప్రక్రియ పూర్తి చేయాలని తెలిపారు.

కోఆప్షన్ సభ్యుల ఎన్నిక, ప్రమాణ స్వీకారం అదే రోజు మధ్యాహ్నం 1 గంటకు సమావేశం నిర్వహించి సభ్యులతో ప్రమాణ స్వీకారం చేయించాలని, ప్రమాణ స్వీకార పత్రాలను రెండు ప్రతులుగా సిద్ధం చేసి ఒక ప్రతిని సభ్యునికి, మరొక ప్రతిని ప్రిసైడింగ్ అధికారి వద్ద భద్రపరచాలని సూచించారు. మినిట్స్ పుస్తకంలో కూడా సభ్యుల సంతకాలు తీసుకోవాలని తెలిపారు. ఎన్నిక ఏకగ్రీవం కాని పక్షంలో నిబంధనల ప్రకారం చేతులెత్తే పద్ధతిలో ఎన్నిక నిర్వహించాలన్నారు.

ఉపాధ్యక్షుని ఎన్నిక: కోఆప్షన్ సభ్యుల ఎన్నిక ప్రక్రియ పూర్తయిన అనంతరం అదే రోజు మండల ప్రజా పరిషత్ అధ్యక్షులు, ఉపాధ్యక్షుల ఎన్నికకు సంబంధించి తదుపరి సమావేశం నిర్వహించాలి. సమావేశ సమయాన్ని కార్యాలయ నోటీసు బోర్డుపై ముందుగా ప్రకటించాలని అధికారులకు సూచించారు. ఎన్నికల నిర్వహణలో ఎలాంటి పొరపాట్లకు తావులేకుండా, నిర్ణీత సమయపాలన పాటిస్తూ, అన్ని రికార్డులు మరియు ఎన్నికల సంబంధిత పత్రాలను సక్రమంగా నిర్వహించాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో సిఈఓ శివశంకర్, జెడ్పి సీఈవో సుబ్బారెడ్డి, డి ఎల్ డి వో శివారెడ్డి పాల్గొన్నారు.

మాలలకు మున్సిపల్ వైస్ చైర్మన్ పదవి ఇవ్వాలి

మున్సిపాలిటీ లో మాలలకు సముచిత స్థానం కల్పించాలి

జిల్లా కేంద్రం లో మాలల ఓటు బ్యాంకు కు అధిక ప్రాధాన్యత కలదు

మాల ప్రజల సమస్యలపై త్వరలో మంత్రులకు వినతి పత్రం అందజేస్తాము

మాలమహానాడు జేఏసీ రాష్ట్ర కార్యదర్శి దస్తగిరి



నంద్యాల బ్యూరో, నవంబర్12(నంది పత్రిక):- నంద్యాల మున్సిపాలిటీ వైస్ చైర్మన్ పదవి మాలలకు కేటాయించాలని మాల మహానాడు జేఏసీ రాష్ట్ర కార్యదర్శి దస్తగిరి, మాల మహానాడు రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ వైసి పుల్లయ్య లు కోరారు. గురువారం నంద్యాల పట్టణంలోని మాల మహానాడు స్థానిక జిల్లా కార్యాలయంలో వారు ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాజకీయంగా మాలలకు ప్రాధాన్యత ఇవ్వాలని నంద్యాల మున్సిపాలిటీ లో మాలలకు సముచిత స్థానం కల్పించాలన్నారు. అదేవిదంగా మాలలకు పాలన వ్యవస్థలో ప్రాధాన్యత ఇవ్వాలని కోరుతున్నామన్నారు. జిల్లా కేంద్రం లో మాలల ఓటు బ్యాంకు కు అధిక ప్రాధాన్యత కలదని మాల ప్రజలు ఏ పార్టీ వైపు మొగ్గు చూపితే ఆ పార్టీ మాత్రమే అధికారం లోకి వస్తుందనే విషయం నంద్యాల ప్రజలతో పాటు, రాజకీయ నాయకులకు తెలుసన్నారు. మరి ముఖ్యంగా త్వరలో మాల మహానాడు జిల్లా కమిటీ ఆధ్వర్యంలో జిల్లా లోని మైనార్టీ సంక్షేమ, న్యాయ శాఖ మంత్రివర్యులు ఎన్ఎండీ ఫరుక్, రాష్ట్ర రోడ్డు రవాణా, పెట్టుబడుల శాఖ మంత్రివర్యులు బీసీ జనార్దన్ రెడ్డి లను కలిసి వినతిపత్రం అందజేస్తామని, మాలలకు జరుగుతున్న అన్యాయాన్ని వివరిస్తామని వారు వివరించారు. ఈ కార్యక్రమంలో మాల మహానాడు నంద్యాల జిల్లా లాయర్ల అసోసియేషన్ అధ్యక్షుడు రాజేందర్ ప్రసాదు తదితర మాల నాయకులు పాల్గొన్నారు.

ఉద్యోగాలకు అవసరమైన నైపుణ్యాలు విద్యార్థులు పెంపొందించుకోవాలి.





నంద్యాల సిటీ బ్యూరో నవంబర్ 12 (నంది పత్రిక)

విద్యార్థులు ఉద్యోగాలకోసం ఎదురుచూడకుండా ,ఉద్యోగాలకు అవసరమైన నైపుణ్యాలు పెంపొందించుకోవాలని శ్రీ రామకృష్ణ విద్యాసంస్థల చైర్మెన్ ,ప్రొఫెసర్ జి.రామకృష్ణారెడ్డి పేర్కొన్నారు. శ్రీ రామకృష్ణ డిగ్రీ కళాశాల లో గురువారం ,బ్యాంకింగ్ , ఎస్ఎస్సీ , ఆర్ఆర్బీ , పోస్టల్ , ఎల్ఐసీ , ఎఫ్సీఐ తదితర పోటీ పరీక్షలపై అవగాహన కార్యక్రమం జెరిగింది.శ్రీ గురు రాఘవేంద్ర ఎడ్యుకేషనల్ ఇన్స్టిట్యూషన్స్ ఆధ్వర్యంలో విద్యార్థులకు బ్యాంకింగ్ రంగంలోని వివిధ పోటీ పరీక్షలు మరియు ఉ ద్యోగ అవకాశాలపై అవగాహన కల్పించేందుకు ప్రత్యేక సమాచార సదస్సును నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని మొదటి,రెండవ,మూడవ సంవత్సరాల విద్యార్థులకు సెక్షన్ జరిగింది.ఈ కార్యక్రమంలో విద్యార్థులకు వివిధ పోటీ పరీక్షల ప్రాముఖ్యత, వాటి ద్వారా లభించే ఉద్యోగ అవకాశాలు మరియు పరీక్షలకు సిద్ధమయ్యే విధానం గురించి వివరించారు. శ్రీ గురు రాఘవేంద్ర ఎడ్యుకేషనల్ ఇన్స్టిట్యూషన్స్ వ్యవస్థాపకులు పి. దస్తగిరి రెడ్డి ముఖ్య అతిథిగా విచ్చేసిన ఈ కార్యక్రమానికి కళాశాల చైర్మన్ ప్రొఫెసర్ +.రామకృష్ణారెడ్డి , కళాశాల డైరెక్టర్ డాక్టర్ జి హేమంత్ రెడ్డి , ట్రైనింగ్ అండ్ ప్లేసెస్ సెల్ కోఆర్డినేటర్ వీ. ఇంతియాజ్ అహమ్మద్ పాల్గొన్నారు. చైర్మన్ ప్రొఫెసర్ జి రామకృష్ణారెడ్డి మాట్లాడుతూ,మన కళాశాలలో బ్యాంకింగ్, ఎస్ఎస్సీ, ఆర్ఆర్బీ, పోస్టల్, ఎల్ఐసీ, ఎఫ్సీఐ తదితర ప్రభుత్వ ఉద్యోగ పోటీ పరీక్షలపై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించడం.విద్యార్థులు తమ లక్ష్యాలను ఇప్పటి నుంచే నిర్ణయించుకోవాలి. ప్రతిరోజూ కొంత సమయాన్ని చదువుకు కేటాయిస్తూ, జనరల్ నాలెడ్జ్, రీజనింగ్, గణితం, ఇంగ్లీష్ వంటి అంశాలపై ప్రత్యేక శ్రద్ధ చూపాలి. నిరంతర సాధన, క్రమశిక్షణ, పట్టుదల ఉంటే ఏ లక్ష్యాన్నైనా సాధించవచ్చు.

ముఖ్యంగా విద్యార్థులు ఉద్యోగాల కోసం ఎదురుచూడకుండా, ఉద్యోగాలకు అవసరమైన నైపుణ్యాలను ఇప్పటి నుంచే పెంపొందించుకోవాలి. అపజయాలకు భయపడకుండా ప్రతి ప్రయత్నాన్ని ఒక అనుభవంగా తీసుకొని ముందుకు సాగాలి అన్ని చెప్పారు ఈ సందర్భంగా శ్రీ పి. దస్తగిరి రెడ్డి విద్యార్థులతో ముఖాముఖిగా మాట్లాడి, ఐ బిపిఎస్, స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా , రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా మరియు ఇతర బ్యాంకింగ్ నియామక సంస్థలు నిర్వహించే వివిధ పోటీ పరీక్షల గురించి విలువైన సూచనలు, సలహాలు అందించారు.అలాగే బ్యాంకింగ్ పరీక్షల విధానం, అర్హత ప్రమాణాలు, ఎంపిక ప్రక్రియ మరియు నియామక ప్రక్రియలోని వివిధ దశల గురించి వివరించారు. ముఖ్యంగా ఐ బిపిఎస్ పిఓ,,ఐబీపీఎస్ క్లర్క్ ,ఐబీపీఎస్ ఆర్.ఆర్.బి, ఎస్బిఐ పిఓ, ఎస్బిఐ క్లర్క్ మరియు స్పెషలిస్ట్ ఆఫీసర్ పరీక్షల ద్వారా లభించే ఉద్యోగ అవకాశాల గురించి విద్యార్థులకు అవగాహన కల్పించారు.విద్యార్థులు పోటీ పరీక్షల విధానంపై స్పష్టమైన అవగాహన పెంపొందించుకోవాలని,

సరైన ప్రణాళికతో క్రమబద్ధంగా చదవాలని, నిరంతరం సాధన చేస్తూ తమ లక్ష్య సాధనపై ఏకాగ్రతతో ముందుకు సాగాలని ఆయన సూచించారు.ఈ అవగాహన సదస్సు విద్యార్థులకు ఎంతో సమాచా ందాయ కంగా, ప్రోత్సాహకరంగా నిలిచింది. దీని ద్వారా బ్యాంకింగ్ పోటీ పరీక్షలు మరియు బ్యాంకింగ్ రంగంలో ఉన్న వివిధ ఉద్యోగ అవకాశాలపై విద్యార్థులకు మెరుగైన అవగాహన ఏర్పడింది.చివరగా ముఖ్య అతిథి పి. దస్తగిరి రెడ్డి విద్యార్థులకు విలువైన మార్గదర్శకత్వం మరియు సూచనలు అందించినందుకు కృతజ్ఞతలు తెలుపుతూ వందన సమర్పణ తో కార్యక్రమం ముగిసింది. చివరిగా ఈ కార్యక్రమం ముగింపు సందర్భంగా శ్రీ గురు రాఘవేంద్ర ఎడ్యుకేషనల్ ఇన్స్టిట్యూషన్స్ వ్యవస్థాపకులు మరియు ముఖ్య అతిథి పి. దస్తగిరి రెడ్డి ని వారి విలువైన సందేశం, స్ఫూర్తిదాయకమైన మాటలు మరియు విద్యార్థులకు అందించిన మార్గదర్శక త్వానికి గుర్తింపుగా కళాశాల యాజమాన్యం ఘనంగా సత్కరించారు. చివరిగా జాతీయ గీతాలాపనతో కార్యక్రమం ముగిసింది.

ఎన్నికల నిబంధనలను పక్కాగా అమలు చేయాలి : ఎంపీడీవో మహబూబ్ దౌలా



మహానంది,నవంబర్ 12 (నంది పత్రిక):- గ్రామ సర్పంచ్ ఎన్నికల నిర్వహణలో ఎన్నికల సంఘం జారీ చేసిన నిబంధనలను తప్పనిసరిగా, పక్కాగా అమలు చేయాలని ఎంపీడీవో మహబూబ్ దౌలా పేర్కొన్నారు. మహానంది మండలం తిమ్మాపురం లోని ఎంపీడీవో కార్యాలయంలో గ్రామ సర్పంచ్ ఎన్నికల నిర్వహణపై పంచాయతీ అభివృద్ధి అధికారులతో ప్రత్యేక సమీక్షా సమావేశం నిర్వహించారు.ఎన్నికల ప్రక్రియ ప్రశాంతంగా, పారదర్శకంగా జరిగేలా ప్రతి ఒక్కరూ బాధ్యతాయుతంగా వ్యవహరించాలన్నారు.పోలింగ్ కేంద్రాల వద్ద ఏర్పాట్లు, ఎన్నికల కోడ్ అమలుపై పలు కీలక సూచనలు చేశారు.

శ్రీశైలం దేవస్థానంలోవాహన విరాళం



శ్రీశైలం నవంబరు12(నంది పత్రిక) దేవస్థానానికి (12.11.2026) ఆంధ్రప్రదేశ్ గ్రామీణ బ్యాంకు, శ్రీశైలం శాఖ వారు టాటా గూడ్స్ కంటైనర్ ట్రక్ వాహనాన్ని విరాళంగా సమర్పించారు. గంగాధర మండపం వద్ద ఈ వాహనాన్ని మరియు సంబంధిత పత్రాలను ఆంధ్రప్రదేశ్ గ్రామీణ బ్యాంకు చైర్మెన్ శ్రీ కె. ప్రమోద్కుమార్రెడ్డి దేవస్థానం ధర్మకర్తల మండలి అధ్యక్షులు శ్రీ పోతుగుంట రమేష్నాయుడుకు అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముందుగా ధర్మకర్తల మండలి అధ్యక్షులు, అర్చకస్వాములు, దేవస్థానం అధికారులు బ్యాంకు ప్రతినిధులతో కలిసి సంప్రదాయబద్ధంగా వాహనపూజలను నిర్వహించారు.ఈ సందర్భంగా ఆంధ్రప్రదేశ్ గ్రామీణ బ్యాంకు చైర్మెన్ మాట్లాడుతూ టాటా గూడ్స్ కంటైనర్ ట్రక్ కొనుగోలు చేసి దేవస్థానానికి విరాళంగా అందజేయడం జరిగిందన్నారు. ఈ సందర్భంగా దేవస్థానం ధర్మకర్తల మండలి అధ్యక్షులు శ్రీ పోతుగుంట రమేష్నాయుడు మాట్లాడుతూ ఈ వాహనాన్ని అన్నప్రసాదవితరణకు సంబంధించిన కూరగాయలను సరఫరా చేసుకునేందుకు వినియోగించడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమములో ఆంధ్రప్రదేశ్ గ్రామీణ బ్యాంకు రీజినల్ మేనేజర్ శ్రీయం. సుధాకర్, శ్రీశైలం బ్రాంచ్ మేనేజరు శ్రీ రవీంద్రారెడ్డి, సంబంధిత బ్యాంకు సిబ్బంది పాల్గొన్నారు. అదేవిధంగా సహాయ కమిషనరు ఇ. చంద్రశేఖరరెడ్డి, సహాయ కార్యనిర్వహణాధికారులు జి.స్వాములు, యం.హరియానాయక్, పి. ఉమేష్, పర్యవేక్షకులు సి.హెచ్. కోమలి, ట్రాన్స్పోర్టు విభాగం అసిస్టెంట్ ఇంజనీరు యం. చిరంజీవి తదితరులు పాల్గొన్నారు.



చిన్నారి శ్రీజ సునందిని బాధ చూసి చలించిన ఎస్ఐ జగన్మోహన్ 17 వేలు అందజేత

నంది పత్రిక వార్తకు స్పందన




కూతురికి బ్రెయిన్ ట్యూమర్ తో తల్లడిల్లి పోతున్న పేద పూజారి



బండి ఆత్మకూరు నంది పత్రిక నవంబర్ 12: నంద్యాల జిల్లా బండి ఆత్మకూరు మండలం పార్నపల్లి గ్రామానికి చెందిన 15 ఏళ్ల చిన్నారి శ్రీజ సునందినికి రెండుసార్లు బ్రెయిన్ ట్యూమర్ రావడంతో, ఆ కుటుంబం వైద్య ఖర్చుల కోసం తీవ్రంగా ఇబ్బంది పడుతున్న విషయాన్ని రెండు రోజుల క్రితం కూతురికి బ్రెయిన్ ట్యూమర్ తో తల్లడిల్లి పోతున్న పేద పూజారి అన్న శీర్షిక రెండు రోజుల క్రితం నంది పత్రికలో వార్త ప్రచురించడం జరిగింది. ఈ కథనాన్ని చూసి చలించిపోయిన ఎస్ఐ జగన్మోహన్ స్పయంగా స్పందించారు. తన వంతుగా బాధిత కుటుంబానికిరూ.2,000 రూపాయల ఆర్థిక సాయం గురువారం పంపించారు. ఎస్పై ఆర్థిక సాయం పంపడమే గాక తనకు పరిచయం ఉన్న తోటి మిత్రులు,సన్నిహితులు శ్రేయోభిలాషులతో (బండి ఆత్మకూరు మండలం వాసులు కాదు) ఆర్థిక సాయం అందించారు. శ్రీనివాసరావు 2000 రూపాయలు, అంకిరెడ్డి, వై అచ్చయ్య, వెంకట సురేష్ ,ఏ గోపికృష్ణ, ఎం నవీన్ కృష్ణ ,ఎస్ అర్చన, ఎన్ శివప్రసాద్, ఏ ఆవులయ్య, ఎం శ్రీనివాసులు ,ఒక్కొక్కరు 1000 రూపాయలు చొప్పున, కే శ్రీనివాసరావు ,పి గోపాల్ కృష్ణ, సి గోపికృష్ణ ,కుమ్మరి శ్రీను , గిరిబోయినగంగ, తురగ నరేష్, టి నారాయణస్వామి ,పి శివరాం లనుండి ఒక్కొక్కరి వద్ద 500 రూపాయలు చొప్పున వసూలు చేయించారు. పావని ద్వారా వంద రూపాయలు సేకరించి, మొత్తం 17, 100 రూపాయల ఆర్థిక సహాయాన్ని పేద పూజారి కుటుంబానికి పంపించారు. శ్రీజ సునందినికి గతంలో ఒకసారి శస్త్ర చికిత్స జరుగగా, 20 రోజుల క్రితం మరోసారి బ్రెయిన్ ట్యూమర్ తో బాధపడుతున్న చిన్నారికి జరిగింది. ఖరీదైన వైద్యంతో పేద పూజారి కుటుంబం ఆర్థికంగా చితికిపోయిన నేపథ్యంలో ఎస్ఐ తో పాటు వారి శ్రేయోభిలాషులు అందించిన ఈ సాయం ఎంతో ఊరటనిచ్చింది. ఈ సందర్భంగా శ్రీజ సునందిని తల్లిదండ్రులు ,ఎస్ఐ జగన్మోహన్ తో పాటు వారి ద్వారా సాయం అందించిన వారందరికీ కృతజ్ఞతలు తెలుపుకుంటున్నారు. నంది పత్రిక కథనం వల్ల తమ బాధ అందరికీ తెలిసి సాయం అందిందని వారు భావోద్వేగంతో పేర్కొన్నారు. ప్రస్తుతానికి ఎస్ఐ ఆ కుటుంబానికి అందజేసిన ఉడతా భక్తి సాయంతో పాటు, మరో కొంతమంది ఆప్తుల నుండి ఆర్థిక సాయం సేకరించి ఆ కుటుంబాన్ని ఆదుకునేందుకు మానవతా హృదయంతో ప్రయత్నం చేస్తున్న ఎస్ఐ జగన్మోహన్ ను వారి శ్రేయోభిలాషులను మనసారా అభినందిద్దాం!

సహకార సంఘం ఓటర్లకు ఈ-కేవైసీ తప్పనిసరి.

సంఘంలో సభ్యత్వం కలిగిన రైతులందరూ వెంటనే ఈ-కేవైసీ పూర్తి చేసుకోవాలి.



రుద్రవరం ప్రతినిధి నవంబర్ 12 (నంది పత్రిక): రాబోయే సహకార సంఘాల ఎన్నికల నేపథ్యంలో రుద్రవరం ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి సంఘం లో సభ్యత్వం కలిగిన రైతులందరూ తమ సభ్యత్వానికి సంబంధించిన ఈ-కేవైసీ (వ-ఖ్జ) ప్రక్రియను తప్పనిసరిగా పూర్తి చేసుకోవాలని సంఘం పర్సన్ ఇన్చార్జి మాలేపాటి హేమలత తెలిపారు. గురువారం ఆమె మాట్లాడుతూ సంఘ పరిధిలోని రైతు సభ్యులు తమ ఆధార్ కార్డు వివరాలతో ఈ-కేవైసీ పూర్తి చేసుకోవాలని, ఇప్పటివరకు ఈ ప్రక్రియ పూర్తి చేయని సభ్యులు వెంటనే సంఘ కార్యాలయాన్ని సంప్రదించాలని ఆమె సూచించారు. సమావేశంలో సహకార సంఘండైరెక్టర్లు శీళ్ల పార్థసారధి రెడ్డి , పల్లె బాల లింగారెడ్డి పాల్గొన్నారు. రైతు సభ్యులందరూ ఈ-కేవైసీ ప్రక్రియను త్వరితగతిన పూర్తి చేసుకొని సంఘానికి సహకరించాలని వారు కోరారు.

వైసీపీ కార్యకర్త మృతికి కాటసాని నివాళి

అవుకు నవంబర్ 12నందిపత్రిక అవుకు మండలం రామాపురం గ్రామ వైఎస్సార్సీపీ కార్యకర్త మల్లు విశ్వనాథ రెడ్డి మృతి చెందడంతో వైసీపీ అవుకు మండల కన్వీనర్ కాటసాని తిరుపాల్ రెడ్డి గురువారం వారి స్వగృహానికి వెళ్లి మృత దేహానికి నివాళులు అర్పించి కుటుంబ సభ్యులను పరామర్శించారు. వైఎస్సార్సీపీ నాయకులు పేరం వెంకట సుబ్బారెడ్డి,రామసుబ్బారెడ్డి,సుధాకర్ రెడ్డి,రమేష్ రెడ్డి,రామచంద్రుడు, గిరి,రామారావు,ప్రకాశ్,ప్రమోద్,తల్లం సుబ్రమణ్యం,సుధాకర్ తదితరులు ఆయన వెంట ఉన్నారు.



నాటుసారా స్తావరాల పై ఎక్సైజ్ దాడులు

బనగానపల్లినవంబర్ 12నందిపత్రిక బనగానపల్లె ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ స్టేషన్ పరిధిలోని అవుకు మండలం కొండమనాయనపల్లి మరియు పిక్కలపల్లి తాండ గ్రామాలలో పాత నేరస్తుల మరియు అనుమానాస్పద వ్యక్తుల ఇళ్ల వద్ద మరియు స్థలాలలో దాడులు నిర్వహించారు. అయితే ఈ దాడులలో ఎక్కడ ఏమియు దొరకలేదు ఈ నేపథ్యంలో నాటు సారా తయారీదారుల్లో మార్పు కొరకు ఎక్సైజ్ పోలీసులు కౌన్సిలింగ్ నిర్వహించారు. ఈ దాడుల్లో బనగానపల్లె ఎక్సైజ్ స్టేషన్ అధికారులు ఎన్ఫోర్స్మెంట్ వింగ్ కర్నూల్ డిటిఎఫ్ నంద్యాల కోయలకుంట్ల ఎక్సైజ్ స్టేషన్ డోన్ ఎక్సైజ్ స్టేషన్ అధికారులు మరియు సిబ్బంది పాల్గొన్నారు.



ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్‌తో ఉన్నత విద్యలో నూతన విప్లవం

శ్రీ రామకృష్ణ కళాశాలలో ఏ ఐ యూ - ఏ.ఏ.డి.సి కేంద్రం ప్రారంభం.

అంతర్జాతీయ ప్రమాణాలతో అధ్యాపకులకు శిక్షణ .

విద్యార్థుల్లో స్టార్టప్‌లు, ఆవిష్కరణలకు ప్రోత్సాహం

నంద్యాల సిటీ బ్యూరో నవంబర్ 12 (నంది పత్రిక) ప్రస్తుత ఆధునిక సాంకేతిక యుగంలో ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ విద్యారంగంలో విప్లవాత్మక మార్పులకు నాంది పలుకుతోందని, ఉన్నత విద్యలో బోధన, అభ్యసనం, పరిశోధన, నైపుణ్యాభివృద్ధి రంగాలను ఏ. ఐ సరికొత్త దిశలో నడిపిస్తోందని శ్రీ రామకృష్ణ డిగ్రీ కళాశాల చైర్మన్ ప్రొఫెసర్ జి. రామకృష్ణారెడ్డి పేర్కొన్నారు.

శ్రీ రామకృష్ణ డిగ్రీ (అటానమస్) కళాశాల, నంద్యాలలో అసోసియేషన్ ఆఫ్ ఇండియన్ యూనివర్సిటీస్ సహకారంతో ఏర్పాటు చేసినఏ. ఐ.యూ ఐ.ఏ.డి.సి. ఎస్.అర్.కే.డి.సి కేంద్రం ప్రారంభోత్సవం మరియు ఐదు రోజుల ఆన్‌లైన్ ఫ్యాకల్టీ డెవలప్‌మెంట్ ప్రోగ్రామ్ ప్రారంభ కార్యక్రమం గురువారం ఘనంగా నిర్వహించారు.ఆర్టిఫీషియల్ ఇంటెలిజెన్స్ ఇన్ హయ్యర్ ఎడ్యుకేషన్ అప్లికేషన్స్,అప్పోర్టునిటీస్ మరియు రెస్పాన్సిబుల్ అడాప్షన్ అనే ప్రధాన అంశంపై నవంబర్ 12 నుంచి 17 వరకు నిర్వహిస్తున్న ఈ కార్యక్రమం ద్వారా అధ్యాపకులకు కృత్రిమ మేధస్సు వినియోగం, ఆధునిక డిజిటల్ బోధనా పద్ధతులు, పరిశోధనలో ఏ. ఐ అనువర్తనాలు, బాధ్యతాయుతమైన సాంకేతిక వినియోగంపై అవగాహన కల్పించనున్నారు.ఈ సందర్భంగా ముఖ్య అతిథిగా పాల్గొన్న చైర్మన్ ప్రొఫెసర్ జి. రామకృష్ణారెడ్డి మాట్లాడుతూ, విద్యాసంస్థలు కాలానుగుణంగా మార్పులను స్వీకరించాల్సిన అవసరం ఉందని, ఏ. ఐ సాంకేతికతను సమర్థవంతంగా ఉపయోగించుకుంటే అధ్యాపకుల బోధనా సామర్థ్యం పెరగడంతో పాటు విద్యార్థుల సృజనాత్మకత, పరిశోధనా దృక్పథం, నైపుణ్యాలు అభివృద్ధి చెందుతాయని తెలిపారు.ఏ. ఐ .యూఏ.ఏ.డి.సి కేంద్రం కళాశాల అకడమిక్ మరియు అడ్మినిస్ట్రేటివ్ అభివృద్ధికి ఒక కీలక మైలురాయిగా నిలుస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు. కళాశాల ప్రిన్సిపాల్ కె.బి.వి. సుబ్బయ్య మాట్లాడుతూ, నూతన విద్యా విధానం (ఎన్.ఈ.పి2020) లక్ష్యాలకు అనుగుణంగా సాంకేతిక పరిజ్ఞానాన్ని విద్యా వ్యవస్థలో భాగం చేయడం నేటి అవసరమని పేర్కొన్నారు. అధ్యాపకులు నిరంతరం నూతన సాంకేతిక పరిజ్ఞానాన్ని నేర్చుకుంటూ విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించాలని సూచించారు.కళాశాల డైరెక్టర్ డాక్టర్ జి. హేమంత్ రెడ్డి మాట్లాడుతూ, ఏ. ఐ ఆధారిత విద్యా విధానాలు భవిష్యత్తు విద్యారంగాన్ని పూర్తిగా ప్రభావితం చేయనున్నాయని, ఇలాంటి జాతీయ స్థాయి శిక్షణా కార్యక్రమాలు అధ్యాపకులకు నూతన అవకాశాలను అందిస్తాయని తెలిపారు.డీన్ ఆఫ్ స్టూడెంట్స్ ఏ.ఎస్. ప్రగతి రెడ్డి మాట్లాడుతూ, విద్యార్థులు కేవలం ఉద్యోగాల కోసం ఎదురుచూడకుండా, నూతన ఆలోచనలు, సృజనాత్మకత, ఆవిష్కరణలతో స్వయం ఉపాధి కల్పించుకునే స్థాయికి ఎదగాలని, స్టార్టప్ సంస్కృతిని విద్యార్థుల్లో ప్రోత్సహించాలని పేర్కొన్నారు.

మొదటి సెషన్ స్టార్టప్‌లు, ఆవిష్కరణలపై ప్రత్యేక అవగాహన

ఉదయం 10.00 గంటలకు ప్రారంభమైన మొదటి సెషన్‌లో ముఖ్య వక్త ఏ. చంద్రశేఖర్ స్టార్టప్‌లు, నూతన వ్యాపార ఆలోచనలు, ఆవిష్కరణలు, పారిశ్రామికవేత్తలుగా ఎదగడానికి అవసరమైన నైపుణ్యాలు మరియు అవకాశాలపై విలువైన అవగాహన కల్పించారు. ప్రస్తుత పోటీ ప్రపంచంలో విద్యార్థులు ఉద్యోగార్థులుగా మాత్రమే కాకుండా ఉద్యోగాలు కల్పించే పారిశ్రామికవేత్తలుగా ఎదగాలని, తమ ఆలోచనలను ఆచరణలో పెట్టే ధైర్యం, సాంకేతిక పరిజ్ఞానం, నైపుణ్యాలను పెంపొందించుకోవాలని వివరించారు. ఈ కార్యక్రమానికి ఎఫ్.డి.పి కోఆర్డినేటర్ డాక్టర్ డి. పుల్లయ్య, డాక్టర్ యు.వి.ఎస్. కుమార్ సమన్వయకర్తలుగా వ్యవహరించారు. వివిధ విభాగాలకు చెందిన అధ్యాపకులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. కేంద్రం ప్రారంభం, నిర్వహణ ద్వారా శ్రీ రామకృష్ణ డిగ్రీ కళాశాల ఉన్నత విద్యలో నాణ్యత, సాంకేతిక పరిజ్ఞానం, పరిశోధన, ఆవిష్కరణలు మరియు నైపుణ్యాభివృద్ధికి మరింత ప్రాధాన్యతనిస్తూ నూతన విద్యా ప్రమాణాల దిశగా ముందడుగు వేస్తోంది. ఈ కార్యక్రమం అధ్యాపకులకు మాత్రమే కాకుండా భవిష్యత్తు తరాల విద్యార్థులకు కూడా సాంకేతిక పరిజ్ఞానంతో కూడిన నూతన అవకాశాలకు మార్గదర్శకంగా నిలవనుంది.



Printed and published by M.Mahesh babu on behaly of m/s mahesh publications #D.NO.: 1-639-1-7-11, NEAR NANDYAL ROAD, CPI COLONY, 4TH ROAD, TADIPARI, ANANTHAPURAMU, ANDHRA PRADESH-515411, GST No:-37ACDFM5465G1Z1 EDITOR; Mahesh Babu RNI No:-APTEL/26/A6831. Phone No 9849499960,9059696959 Email id: Nandi patrika @gmail.com

గాంధీనగర్ లో త్రాగునీటి కొరత పనిచేయని వాటర్ ప్లాంట్ పట్టించుకోని పంచాయతీ కార్యదర్శి



కోవెలకుంట్ల నవంబర్ 12నందిపత్రిక కోవెలకుంట్ల పట్టణంలోని గాంధీనగర్ ప్రాథమిక పాఠశాల పక్కన ఉన్న వాటర్ ప్లాంట్ గత సంవత్సర కాలం నుండి నీళ్లు రాకపోవడంతో కాలనిలో తీవ్ర త్రాగునీటి సమస్య ఏర్పడి కాలానివాసులు ఇబ్బందులు పడుచున్నట్లు గురువారం కాలనివాసులు సామజిక మాధ్యమం ద్వారా కార్యదర్శికి విన్నవించారు. గాంధీనగర్ కాలనీలో జనాభా ఎక్కువగా ఉన్నది ఇక్కడ వ్యవసాయ కూలీలు రైతులు ఇతరులు ఉన్నారు. ఇక్కడి త్రాగునీటి సమస్య పై గ్రామ పంచాయితీ అధికారులకు ఎన్నోసార్లు విన్నవిస్తూ ఉన్నాము అయినా నీటి సమస్యను పట్టించుకోవడం లేదు. కోవెలకుంట్ల మేజర్ పంచాయతీ ముఖ్య కార్యదర్శి గాంధీనగర్ మినరల్ వాటర్ ప్లాంటు సమస్య తీర్చి గాంధీనగర్ ప్రజలకు నీటి కొరత లేకుండా చేయాలని వారు కోరారు.

రెవెన్యూ సేవల్లో జాప్యం ఉండొద్దు.

పెండింగ్ సమస్యల పరిష్కారానికి అధికారులకు ఆర్డీఓ అరుణదేవి ఆదేశాలు.



ఆదోని ఆదోని సబ్ కలెక్టర్ కార్యాలయంలో డివిజన్ స్థాయి రెవెన్యూ అధికారుల సమీక్ష సమావేశం గురువారం నిర్వహించారు. ఆదోని రెవెన్యూ డివిజనల్ అధికారి (ఆర్డీఓ) శ్రీమతి కె. అరుణదేవి ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ సమావేశంలో డివిజన్ పరిధిలోని అన్ని మండలాల తహసీల్దార్లు, టీఐఓఎస్‌లు, ఆర్ఎస్‌బీడీలు, మండల సర్వేయర్లు పాల్గొన్నారు.ఈ సందర్భంగా డివిజన్ పరిధిలో కొనసాగుతున్న వివిధ రెవెన్యూ కార్యక్రమాల పురోగతిపై ఆర్డీఓ సమీక్షించారు. ప్రధానంగా రీ-సర్వే కార్యక్రమం, ప్రజా ఫిర్యాదుల పరిష్కార వ్యవస్థ (పీజీఆర్ఎస్), గృహ నిర్మాణ పథకం, 22-ఏ(1) భూములకు సంబంధించిన సమస్యలు, భూసేకరణ అంశాలు, పట్టాదారు పాస్‌బుక్‌ల (పీపీబీలు) పంపిణీపై మండలాల వారీగా వివరాలను అడిగి తెలుసుకున్నారు.క్షేత్రస్థాయిలో ఉన్న పెండింగ్ సమస్యలను గుర్తించి, వాటి పరిష్కారానికి తీసుకోవాల్సిన చర్యలపై అధికారులకు అవసరమైన సూచనలు, ఆదేశాలను జారీ చేశారు. ప్రభుత్వ పథకాలు, రెవెన్యూ సేవలను ప్రజలకు పారదర్శకంగా, సమర్థవంతంగా అందించాలని ఆర్డీఓ సూచించారు. ప్రజల నుంచి అందుతున్న ఫిర్యాదులను సకాలంలో పరిష్కరించడంతో పాటు, రెవెన్యూ శాఖకు సంబంధించిన పనుల్లో జాప్యం లేకుండా అధికారులు సమన్వయంతో పనిచేయాలని ఆదేశించారు. ప్రజలకు మెరుగైన సేవలు అందించడం ద్వారా రెవెన్యూ శాఖపై సానుకూల అభిప్రాయం పెంపొందించేలా ప్రతి అధికారి బాధ్యతాయుతంగా విధులు నిర్వహించాలని ఆర్డీఓ కె. అరుణదేవి సూచించారు.



మందలూరులో టీడీపీకి షాక్

– వైసీపీలోకి 20 కుటుంబాలు చేరిక.



రుద్రవరం ప్రతినిధి నవంబర్ 12 (నంది పత్రిక): రుద్రవరం మండలంలోని మందలూరు గ్రామంలో గురువారం టీడీపీకి భారీ షాక్ తగిలింది. గ్రామానికి చెందిన 20 కుటుంబాలు టీడీపీని వీడి వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీలో చేరాయి. గంగుల ప్రభాకర్ రెడ్డి ఆధ్వర్యంలో గంధం వీరారాఘవరెడ్డి సమక్షంలోజరిగిన కార్యక్రమంలో వైసిపిలో చేరిన వారికి కండువాలు కప్పి పార్టీలోకి ఘనంగా ఆహ్వానించారు. వైఎస్ జగన్ మోహన్ రెడ్డి ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలకు ఆకర్షితులై, వైసీపీ అభివృద్ధిని చూసి తాము పార్టీలో చేరుతున్నట్లు వారు తెలిపారు.వైసీపీలో చేరిన వారిలో నంద్యాల పరమేశ్వర రెడ్డి, నంద్యాల పాపిరెడ్డి, వడ్ల రామచంద్ర ఆచారి, చాకలి లింగమయ్య, దూదేకుల బాబయ్య, నంద్యాల రామలింగారెడ్డి, నంద్యాల వీరారెడ్డి, రామ తిరుపాల్ రెడ్డి, నంద్యాల లింగమూర్తి రెడ్డి, దూదేకుల దస్తగిరి, దూదేకుల గఫూర్, చింతల పుల్లయ్య, సుంకేసుల సూర్య నాగన్న, శాంతయ్య, అబ్రహాము తదితరులు ఉన్నారు. ఈ కార్యక్రమంలో వైసీపీ నాయకులు, కార్యకర్తలు, గ్రామ ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



గెలుపొందిన అభ్యర్థులకు నోటీసులు జారీ

- ఎంపీడీఓ మేరీ



కొత్తపల్లి – నంది పత్రిక : మండలంలోని 12 గ్రామ పంచాయతీల గాను 9 ఎంపీటీసీ స్థానాలకు, ఒక జడ్పిటిసి స్థానానికి ఈ నెల ఐదవ తేదీన ఎన్నికలు జరిగాయి. అయితే ఈనెల 7న ఎన్నికల ఫలితాలు వెలువడ్డాయి. గెలుపొందిన ఎంపీటీసీ, జెడ్పిటిసి అభ్యర్థులకు గురువారం మండల కేంద్రంలోని మండల పరిషత్ కార్యాలయంలో ఎన్నికల ప్రిసైడింగ్ ఆఫీసర్ శ్రీధర్ రెడ్డి, ఎన్నికల అసిస్టెంట్ రిటర్నింగ్ అధికారి దాసరి మేరీ తో కలిసి నోటీసులు జారీ చేశారు. ఈనెల 19వ తారీఖున ఎంపీటీసీల ప్రమాణ స్వీకారం కార్యక్రమం ఉన్నందున ఈ నోటీసులు చేసినట్లు వారు వెల్లడించారు. ఐదు మంది వైయస్సార్సీపి గెలుపొందిన అభ్యర్థులకు, నలుగురు టిడిపి నుండి గెలుపొందిన అభ్యర్థులకు నోటీసులు ఇచ్చామన్నారు. ఈనెల 19వ తేదీన స్థానిక ఎంపీడీవో కార్యాలయం నందు వారికి ప్రమాణ స్వీకారం ఉంటుందని తెలిపారు

రేషన్ డీలర్లతో తహసిల్దార్ సమావేశం



బండి ఆత్మకూరు నంది పత్రిక నవంబర్ 12: బండి ఆత్మకూరు తహసిల్దార్ కార్యాలయంలో గురువారం మండల రేషన్ డీలర్లతో , గ్రామ రెవిన్యూ కార్యదర్శులతో ఒక సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా తహసిల్దార్ మాట్లాడుతూ రేషన్ కార్డులు కలిగిన లబ్ధిదారులందరూ తమ ఆధార్ కార్డుకు అనుసంధానమైన మొబైల్ నెంబర్ను రేషన్ కార్డుకు తప్పనిసరిగా లింకు చేసుకోవాలని పేర్కొన్నారు. ఈ ప్రక్రియను గ్రామాల వారీగా తోరితగతిన పూర్తి చేయాలని, అర్హులైన లబ్ధిదారులందరికీ సమాచారం అందించి ఎవరు మిగిలిపోకుండా సంబంధిత గ్రామ రెవెన్యూ అధికారులు రేషన్ డీలర్లు సమన్వయంతో కలిసి చర్యలు తీసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ తహసిల్దార్ నాగరాజు, సి ఎస్ డి టి శ్రీనివాసులతోపాటు గ్రామ రెవెన్యూ కార్యదర్శి రేషన్ డీలర్లు పాల్గొన్నారు.



మాజీ డైరెక్టర్ బాబు రెడ్డిని కలిసిన చైర్మన్ దూదేకుల దస్తగిరి. కౌన్సిలర్ ఆకుల రమణ

ఈ విజయం బుగ్గనరాజేంద్రనాథ్ రెడ్డి కి అంకితమన్న చైర్మన్.



బేతంచెర్ల నవంబర్ 12 (నంది పత్రిక). బేతంచెర్ల నగర పంచాయతీ చైర్మన్ దూదేకుల దస్తగిరి, కౌన్సిలర్ ఆకుల రమణ రాష్ట్ర గిడ్డంగుల శాఖ మాజీ డైరెక్టర్ బాబు రెడ్డి ని ఆయన స్వగృహంలో గురువారం మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా బాబురెడ్డికి పూలమాల వేసి ఘనంగా సత్కరించారు.స్థానిక సంస్థల ఎన్నికలలో భాగంగా బేతంచెర్ల నగర పంచాయతీ పరిధిలోని 28 వార్డులకు ఎన్నికలు హోరాహోరీగా జరిగాయి. టీడీపీ, వైఎస్ఆర్సీపీ, మధ్య నువ్వా నేనా అన్నట్టుగా పోటీ నడిచింది.ఈ ఉత్కంఠ భరిత పోరులో చివరకు వైఎస్ఆర్సీపీదే పైచేయి అయింది. మొత్తం 28 వార్డులకు గాను వైఎస్ఆర్సీపీ 18 వార్డులను కైవసం చేసుకోగా, టీడీపీ10వార్డులతోసరిపెట్టుకుంది.చైర్మన్ పీఠాన్ని కూడా వైఎస్ఆర్సీపీ సొంతం చేసుకుంది. మాజీ మంత్రి బుగ్గన రాజేంద్రనాథ్ రెడ్డి ఆశీస్సులతో, ఆయన బల పరిచిన అభ్యర్థి దస్తగిరి చైర్మన్‌గా ఘన విజయం సాధించారు.ఈ సందర్భంగా రాష్ట్ర గిడ్డంగుల మాజీ డైరెక్టర్ బాబురెడ్డి మాట్లాడుతూ, నూతన చైర్మన్ దస్తగిరికి హృదయ పూర్వక అభినందనలు తెలిపారు. ఈ విజయం ఆర్థిక శాఖ మాజీ మంత్రి బుగ్గన రాజేంద్రనాథ్ రెడ్డి కి అంకితం అని స్పష్టం చేశారు.దస్తగిరి అందరితో కలిసిపోయే మనిషి, మంచివాడు, ఉత్తముడు, సౌమ్యుడు. చైర్మన్‌గా తన వంతు బాధ్యతను సమర్థవంతంగా నిర్వహిస్తారని ఆశాభావం వ్యక్తం చేశారు.అనంతరం చైర్మన్ దస్తగిరి మాట్లాడుతూ, నాకు సహకరించిన మీకు, పార్టీ నాయకులకు, కార్యకర్తలకు, ప్రజలకు హృదయపూర్వక ధన్యవాదాలు. మీ రుణం ఎప్పటికీ తీర్చలేను అని భావోద్వేగంగా తెలిపారు. ఈ కార్యక్రమంలో వైఎస్ఆర్సీపీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

మహానందిలో 4 నామినేషన్ కేంద్రాలు



మహానంది నవంబర్ 12 (నంది పత్రిక):- సర్పంచ్ ఎన్నికల సందర్భంగా మహానంది మండలంలోని 4 గ్రామాల్లో నామినేషన్ కేంద్రాలు ఏర్పాటు చేసినట్లు ఎంపీడీవో మహబూబ్ దౌలా తెలిపారు.సంబంధిత గ్రామాల అభ్యర్థులు ఆయా కేంద్రాల్లో నామినేషన్లు దాఖలు చేసుకోవచ్చన్నారు.

కేంద్రాలు & పరిధిలోని గ్రామాలు :

తిమ్మాపురం: తిమ్మాపురం, అబ్బీపురం, మహానంది.

గాజులపల్లె: గాజులపల్లె, గోపవరం, ఆర్.ఎస్.గాజులపల్లె.

తమ్మడపల్లె: బొల్లవరం, తమ్మడపల్లె, బుక్కాపురం, అల్లినగరం.

సీతారామపురం: మసీదుపురం, సీతారామపురం, నందిపల్లె.

గ్రామాల్లో నామినేషన్ కేంద్రాలు ఏర్పాటు చేసినట్లు తెలిపారు.

పంచాయతీ ఎన్నికల నామినేషన్ల స్వీకరణకు 7 క్లస్టర్లు ఏర్పాటు.



రుద్రవరం ప్రతినిధి నవంబర్ 12 (నంది పత్రిక) ఈనెల 26వ తేదీ జరిగే పంచాయతీ ఎన్నికల లామినేషన్ల స్వీకరణకు 7 క్లస్టర్లు ఏర్పాటు చేసినట్లు ఎంపీడీవో భాగ్యలక్ష్మి తెలిపారు. గురువారం ఆమె మాట్లాడుతూ నామినేషన్ స్వీకరణ క్లస్టర్ల వారిగా నరసాపురం క్లస్టర్లో నరసాపురం, టి లింగం దిన్నె, ఆలమూరు లో ఆలమూరు ,హరినగరం చిత్రేనిపల్లి , రుద్రవరం 1 లో రుద్రవరం , కొండమాయపల్లి, ఆర్ నాగులవరం, ఎల్లా వత్తుల లో కోటకొండ, ఎల్లవత్తుల, బీరవోలు, శ్రీరంగాపురం, చిన్న కంబలూరు క్లస్టర్లో పెద్ద కంబలూరు, దక్షిణ కొట్టాల, చిన్న కంబలూరు , మందలూరులో చందలూరు, ముత్తలూరు, మందలూరు, ఎర్రగుడిదిన్నె గ్రామంలో చిలకలూరు, పేరూరు, ఎర్రగుడి దీన్నే, లో అధికారులు నామినేషన్లను స్వీకరిస్తారని ఎంపీడీవో తెలిపారు.

క్రీడా ప్రాంగణమా.. మందుబాబుల అడ్డానా?

పోరుమామిళ్ల ప్రభుత్వ జూనియర్ కళాశాల మైదానంలో అస్తవ్యస్త పరిస్థితులు.. పట్టించుకునే వారేరీ? మద్యం సీసాలు, ప్లాస్టిక్ వ్యర్థాలతో నిండిన మైదానం.. వాకర్లు, క్రీడాకారులకు తప్పని ఇబ్బందులు సాయంత్రమైతే మందుబాబుల హల్‌చల్.. మహిళలు, వృద్ధుల్లో ఆందోళన అద్దెల రూపంలో ఆదాయం వస్తోంది.. నిర్వహణ బాధ్యత మాత్రం మరిచారా? చెత్త తొలగించి, పోలీస్ పెట్రోలింగ్ ఏర్పాటు చేయాలని పట్టణ ప్రజల డిమాండ్

పోరుమామిళ్ల, నవంబర్ 12 (నంది పత్రిక): ఎంతోమంది క్రీడాకారులను, ఆర్మీ, పోలీస్ ఉద్యోగులను సమాజానికి అందించిన ఘన చరిత్ర కలిగిన పోరుమామిళ్ల ప్రభుత్వ జూనియర్ కళాశాల క్రీడా మైదానం నేడు దుర్వినియోగానికి, నిర్లక్ష్యానికి నిలయంగా మారుతోంది. ఒకప్పుడు యువత క్రీడా ప్రతిభకు వేదికగా నిలిచిన ఈ మైదానం ప్రస్తుతం మద్యం సీసాలు, ప్లాస్టిక్ వ్యర్థాలు, చెత్తాచెదారంతో అధ్వానంగా తయారైంది. ఈ పరిస్థితులపై స్థానికులు, వాకర్లు తీవ్ర ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

వ్యాయామానికి రావాలంటేనే భయం.. మైదానంలో మందుబాబుల స్వైరవిహారం!

ప్రతిరోజూ ఉదయం, సాయంత్రం ఆరోగ్య పరిరక్షణ కోసం మైదానానికి వచ్చే మహిళలు, పురుషులు, వృద్ధులు అక్కడి పరిస్థితులను చూసి ఆందోళన చెందుతున్నారు. సాయంత్రం వేళల్లో కొందరు మైదానాన్ని మద్యం సేవించే ప్రాంతంగా మార్చుకుంటున్నారని స్థానికులు ఆరోపిస్తున్నారు. ఖాళీ మద్యం సీసాలను అక్కడే పడేయడం, పగలగొట్టడం వల్ల వాకర్లు, వ్యాయామం చేసే యువతకు గాయాలయ్యే ప్రమాదం ఉందని ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.



అద్దె వసూళ్లపై ఆసక్తి.. పరిశుభ్రతపై నిర్లక్ష్యమా?

కళాశాల మైదానాన్ని ప్రైవేటు వ్యక్తులకు, వివిధ కార్యక్రమాల నిర్వహణకు అద్దెకు ఇస్తున్నప్పటికీ, కార్యక్రమాలు ముగిసిన అనంతరం మైదానాన్ని శుభ్రం చేయడంలో సరైన శ్రద్ధ చూపడం లేదని స్థానికులు ఆరోపిస్తున్నారు. ఎక్కడ చూసినా ప్లాస్టిక్ కవర్లు, ఇతర వ్యర్థాలు పేరుకుపోవడంతో క్రీడా ప్రాంగణం రూపురేఖలు మారిపోయాయని వాపోతున్నారు.

విద్యార్థుల భవిష్యత్తుకు బాటలు వేసిన మైదానానికి ఈ దుస్థితి ఎందుకు?

ఎంతోమంది క్రీడాకారుల భవిష్యత్తుకు పునాది వేసిన ఈ మైదానం నేడు ఇలాంటి పరిస్థితుల్లో ఉండటంపై క్రీడాభిమానులు అసహనం వ్యక్తం చేస్తున్నారు. మైదానాన్ని అద్దెకు ఇచ్చే విషయంలో చూపుతున్న శ్రద్ధ, దాని నిర్వహణ, పరిశుభ్రత విషయంలోనూ చూపించాలని కళాశాల ప్రిన్సిపాల్, సంబంధిత అధికారులను కోరుతున్నారు.

ఇప్పటికైనా మేల్కొంటారా.. వాకర్లకు భద్రత కల్పిస్తారా?

ఉన్నతాధికారులు, కళాశాల ప్రిన్సిపాల్ తక్షణమే స్పందించి మైదానంలోని మద్యం సీసాలు, చెత్తాచెదారాన్ని తొలగించాలని పట్టణ ప్రజలు కోరుతున్నారు. సాయంత్రం వేళల్లో అసాంఘిక కార్యకలాపాలను అరికట్టేందుకు పోలీస్ పెట్రోలింగ్ ఏర్పాటు చేయడంతో పాటు, మైదానాన్ని నిరంతరం పరిశుభ్రంగా ఉంచి వాకర్లు, క్రీడాకారులకు భద్రత కల్పించాలని డిమాండ్ చేస్తున్నారు.

పబ్లిక్ పరీక్షల తరహాలో ఎస్ఏ-1 నిర్వహించాలి

గాజులపల్లి జెడ్పీ పాఠశాలను ఆకస్మికంగా తనిఖీ చేసిన డీఈఓ జనార్దన్ రెడ్డి

మహానంది, నవంబర్ 12 (నంది పత్రిక):-

రాబోయే పబ్లిక్ పరీక్షలకు సన్నద్ధమయ్యేలా ప్రస్తుత ఎస్ఏ-1 పరీక్షలను అత్యంత పారదర్శకంగా, పగడ్బందీగా నిర్వహించాలని జిల్లా విద్యాశాఖాధికారి జనార్దన్ రెడ్డి అధికారులను ఆదేశించారు. గురువారం ఆయన మహానంది మండలం, గాజులపల్లి గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను ఆకస్మికంగా తనిఖీ చేశారు.

పాఠశాలలో జరుగుతున్న ఎస్ఏ-1 పరీక్షల తీరును, విద్యార్థుల హాజరును డీఈవో స్వయంగా పరిశీలించారు. పరీక్షల నిర్వహణలో ఎక్కడా లోటుపాట్లు లేకుండా చూడాలని సూచించారు.అనంతరం తరగతి గదుల్లోకి వెళ్లి విద్యార్థులతో ముఖాముఖి మాట్లాడారు. పాఠశాలలో ఏవైనా సమస్యలు ఉన్నాయా అని అడిగి తెలుసుకున్నారు. కష్టపడి చదివి రాబోయే పబ్లిక్ పరీక్షల్లో అత్యుత్తమ మార్కులు సాధించి పాఠశాలకు, తల్లిదండ్రులకు మంచి పేరు తీసుకురావాలని విద్యార్థులకు దిశానిర్దేశం చేశారు. చివరగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులతో ప్రత్యేకంగా సమావేశమై విద్యా ప్రమాణాలు, పరీక్షల నిర్వహణపై సమీక్షించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయ బృందం పాల్గొన్నారు.



ఎంపీ బస్తిపాటి నాగరాజును కలిసిన కౌతాళం జెడ్పీటీసీ ఉలిగయ్య

కర్నూలు సిటీ నందిపత్రిక కర్నూలు ఎంపీ బస్తిపాటి నాగరాజును కౌతాళం జెడ్పీటీసీ గా విజయం సాధించిన చూడి ఉలిగయ్య మర్యాద పూర్వకంగా కలిశారు... నగరంలోని ఎంపీ కార్యాలయంలో ఆయనను కలిసి సత్కరించారు...కాగా జిల్లా పరిషత్ చైర్మన్ రేసులో ఉలిగయ్య పేరు ప్రముఖంగా వినిపిస్తున్న నేపథ్యంలో, ఉలిగయ్య ఎంపీ నాగరాజును కలవడం రాజకీయ ప్రాధాన్యత సంతరించుకుంది.



ఆలూరు నియోజకవర్గం దేవనకొండ మండలంలో ఎన్ డి ఏ కూటమి ఘన విజయం

గుడిసె ఆది క్రిష్ణమ్మ ను సన్మానించిన విజేతలు

ప్రజలు కల్పించిన ఈ విజయాన్ని గ్రామాల అభివృద్ధికి అంకితం చేయాలి జిల్లా అధ్యక్షురాలు గుడిసె ఆది కృష్ణమ్మ



కర్నూల్ సిటీ నంది పత్రిక ఆలూరు నియోజకవర్గం దేవనకొండ మండలంలో జడ్పీటీసీ సభ్యురాలిగా విజయం సాధించిన సాదికా , ఎంపీటీసీ సభ్యుడిగా గెలుపొందిన వీరేష్ గురువారం కర్నూలు జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షురాలు గుడిసె ఆది కృష్ణమ్మ ని మర్యాద పూర్వకంగా కలిసి ఘనంగా సన్మానించారు.ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షురాలు గుడిసె ఆది కృష్ణమ్మ విజేతలకు హృదయపూర్వక అభినందనలు తెలియజేశారు. ప్రజలు తమపై ఉంచిన నమ్మకాన్ని నిలబెట్టుకుంటూ, గ్రామాల్లో మౌలిక సదుపాయాల కల్పన, తాగునీరు, రహదారులు, పారిశుద్ధ్యం వంటి అభివృద్ధి కార్యక్రమాలకు ప్రాధాన్యత ఇవ్వాలని సూచించారు.కూటమి ప్రభుత్వం ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నాయకత్వంలో ప్రజల సంక్షేమం, గ్రామాల అభివృద్ధే లక్ష్యంగా ముందుకు సాగుతోందని తెలిపారు. పార్టీ నాయకులు, కార్యకర్తలు సమన్వయంతో పనిచేస్తూ ప్రజలకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉండాలని పేర్కొన్నారు.ఈ విజయం కోసం కృషి చేసిన పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులకు ఆమె ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ప్రజల ఆశయాలకు అనుగుణంగా పనిచేస్తూ దేవనకొండ మండల అభివృద్ధిలో విజేతలు కీలక పాత్ర పోషించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు సుభాన్, రాజా సాబ్, రామాంజిని, అశోక్, రాజగోపాల్ గౌడ్, తిమ్మయ్య మరియు టిడిపి నాయకులు పాల్గొన్నారు.

అచల పీఠానికి విద్యుత్ మోటార్ పంపు విరాళం

పాతపాడు మాజీ సర్పంచ్, ప్రస్తుత ఎంపీటీసీ బి. మహేశ్వరరెడ్డి సహాయం



బనగానపల్లె నవంబర్ 12నందిపత్రిక బనగానపల్లె మండలంలోని ఎర్రమల కొండల్లో వెలసిన శ్రీ ఉమామహేశ్వర స్వామి యాగంటి దేవస్థానం సమీపంలోని సదాశివ శ్రీ గురు దక్షిణామూర్తి అచల పీఠానికి పాతపాడు మాజీ సర్పంచ్, ప్రస్తుత ఎంపీటీసీ బి. మహేశ్వరరెడ్డి రూ.50 వేల విలువైన విద్యుత్ పంపు మోటార్ సెట్‌ను విరాళంగా అందజేశారు.అచల పీఠంలో నిత్యం ఆధ్యాత్మిక కార్యక్రమాలు నిర్వహిస్తుంటారు. ఈ క్రమంలో ఆశ్రమానికి వచ్చే భక్తులు మంచినీటి కొరతతో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. భక్తుల సౌకర్యార్థం ఆశ్రమంలో మంచినీటి బోరు ఏర్పాటు చేసినప్పటికీ, విద్యుత్ మోటార్ పంపు లేకపోవడంతో నీటిని వినియోగించుకోవడంలో ఇబ్బందులు ఏర్పడ్డాయి.ఈ విషయాన్ని ఆశ్రమ పీఠాధిపతి మద్దిలేటి స్వామి పాతపాడు మాజీ సర్పంచ్, ప్రస్తుత ఎంపీటీసీ బి. మహేశ్వరరెడ్డి దృష్టికి తీసుకెళ్లారు. స్పందించిన ఆయన ఆశ్రమంలో నీటి సమస్యను గుర్తించి, రూ.50 వేల విలువైన విద్యుత్ పంపు మోటార్ సెట్‌ను తన సొంత ఖర్చులతో కొనుగోలు చేసి పీఠాధిపతి మద్దిలేటి స్వామికి అందజేశారు. ఈ సందర్భంగా మద్దిలేటి స్వామి మాట్లాడుతూ.. బి. మహేశ్వరరెడ్డి సర్పంచ్‌గా పనిచేసిన సమయంలో గ్రామానికి ఎన్నో సేవలు అందించారని కొనియాడారు. గ్రామస్థుల సహకారంతో ఆయన ఆధ్వర్యంలో నూతన రామాలయాన్ని నిర్మించి ప్రజల్లో భక్తిభావాన్ని పెంపొందించారని తెలిపారు. ఆధ్యాత్మిక భావనతో పాటు సేవాభావం, దైవభక్తి కలిగిన ఉన్నతమైన వ్యక్తిత్వం ఆయనదని ప్రశంసించారు. ఆశ్రమానికి వచ్చే భక్తుల మంచినీటి సమస్యను పరిష్కరించేందుకు ముందుకొచ్చి మోటార్ పంపు అందించడం అభినందనీయమని అన్నారు.

హత్యాయత్నం కేసులో ముగ్గురు నిందుతులు అరెస్ట్

డీఎస్పీ రవి కుమార్



ఆళ్లగడ్డ ప్రతినిధి నవంబర్ 12 నంది పత్రిక, ఆళ్లగడ్డ రూరల్ పరిధిలోని ఆర్ కృష్టాపురం గ్రామం నాగతోట జకరయ్య పై హత్యాయత్నం కేసులో ముగ్గురు నిందితులను అరెస్ట్ చేసి, రిమాండ్ కు పంపినట్లు ఆళ్లగడ్డ డిఎస్పి రవికుమార్ తెలిపారు. గురువారం తమ కార్యాలయంలో నిందితులను కనపరిచి, అనంతరం ఆయన మాట్లాడుతూ ఆర్ కృష్టాపురం కు చెందిన నాగతోట రాజేష్ అలియాస్ యోహాను భార్య మరియమ్మ కనిపించక పోవడంతో నాగతోట చరణ్ పై అనుమానంతో నాగతోట రాజేష్ రూరల్ పోలీస్ స్టేషన్లో పిర్యాదు చేశారన్నారు. కేసు విచారణ సమయంలో నాగతోట జక్కిరయ్య అతని తమ్ముని కుమారుడైన ఎన్ చరణ్ కు మద్దతుగా మాట్లాడడంతో అతనిపై ఎన్ రాజేష్ కక్ష పెంచు కున్నారన్నారు. ఈ నేపథ్యంలో నాగతోట రాజేష్, పొట్టిపాటి యోహాను, అతని కుమారుడు పొట్టిపాటి రమేష్ ముగ్గురు కలిసి నాగతోట జక్కిరయ్య పై హత్యయత్నం చేసినట్లు విచారణలో వెళ్ళడైందన్నారు. దర్యాప్తులో రూరల్ ఎస్ ఐ రామ్మోహన్ రెడ్డి, సిబ్బందితో నిందితులను అరెస్ట్ చేసి, వారివద్దనుండి ఆయుధాలను స్వాదినం చేసుకోవడం జరిగిందని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో రూరల్ సి ఐ బీ. వీ. రమణ, ఎస్ ఐ రామ్మోహన్ రెడ్డి, సిబ్బంది పాల్గొన్నారు.

వైస్ చైర్‌పర్సన్ ఎన్నికలను పకడ్బందీగా నిర్వహించాలి..!

జిల్లా కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి డా. శ్రీధర్ చెరుకూరి



కడప బ్యూరో చీఫ్, నవంబర్ 12: నంది పత్రిక జిల్లాలోని ఎనిమిది మున్సిపాలిటీలు, నగర పంచాయతీల్లో వైస్ చైర్‌పర్సన్ ఎన్నికలను పూర్తి పారదర్శకంగా, నిబంధనల ప్రకారం నిర్వహించేందుకు అవసరమైన అన్ని చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి డా. శ్రీధర్ చెరుకూరి సంబంధిత అధికారులను ఆదేశించారు. రాష్ట్ర ఎన్నికల సంఘం తాజాగా విడుదల చేసిన ఎన్నికల నోటిఫికేషన్, షెడ్యూల్‌లో పేర్కొన్న ప్రతి విధివిధానాన్ని ఖచ్చితంగా పాటించాలని, ఎన్నికల ప్రక్రియలో ఎలాంటి పొరపాట్లకు తావులేకుండా జిల్లా యంత్రాంగం సమన్వయంతో పనిచేయాలని స్పష్టం చేశారు.రాష్ట్ర ఎన్నికల సంఘం జారీ చేసిన నోటిఫికేషన్ ప్రకారం జిల్లాలోని మున్సిపాలిటీలు, నగర పంచాయతీల్లో వైస్ చైర్‌పర్సన్ ఎన్నికలు నిర్వహించనున్నట్లు కలెక్టర్ వివరించారు. ఈ ఎన్నికల నిర్వహణకు సంబంధించి కలెక్టర్ అధికారం కల్పించిన గెజిటెడ్ అధికారి నవంబర్ 18వ తేదీన అనుబంధం-××లో ప్రత్యేక సమావేశానికి నోటీసులు జారీ చేస్తారని తెలిపారు. సంబంధిత చైర్‌పర్సన్, వార్డు సభ్యులు, ఎక్స్-అఫీషియో సభ్యులకు ఈ నోటీసులు జారీచేయాల్సి ఉందన్నారు. ఎన్నికల కోసం నవంబర్ 23వ తేదీ ఉదయం 11 గంటలకు ప్రత్యేక సమావేశం నిర్వహించనున్నట్లు తెలిపారు. ఏదైనా కారణంతో ఆ రోజు ఎన్నిక నిర్వహించడం సాధ్యం కాకపోతే నవంబర్ 24వ తేదీ ఉదయం 11 గంటలకు నిర్వహించాలని, ఆ రోజు సెలవు దినమైనప్పటికీ ఎన్నికలు జరపాల్సి ఉంటుందని వివరించారు. నవంబర్ 24వ తేదీన కూడా ఎన్నిక నిర్వహించడం సాధ్యం కాని పరిస్థితి ఏర్పడితే.. ఆ విషయాన్ని రాష్ట్ర ఎన్నికల సంఘానికి నివేదించాలని, తదుపరి ఎన్నికల తేదీని సంఘం నిర్ణయిస్తుందని పేర్కొన్నారు.జిల్లాలో రాజంపేట, ప్రొద్దుటూరు, పులివెందుల, బద్వేలు, మైదుకూరు, జమ్మలమడుగు, ఎర్రగుంట్ల, కమలాపురం మున్సిపాలిటీలు, నగర పంచాయతీల్లో వైస్ చైర్‌పర్సన్ పదవులకు ఎన్నికలు నిర్వహించనున్నట్లు వివరించారు. రాష్ట్ర ఎన్నికల సంఘం జారీ చేసిన నోటిఫికేషన్‌లోని ప్రతి అంశాన్ని సంబంధిత అధికారులు క్షుణ్ణంగా పరిశీలించి, నిర్దేశించిన గడువులోగా అన్ని కార్యాచరణలు పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ ఆదేశించారు. ఎన్నికల నిర్వహణలో ఎలాంటి పొరపాట్లకు, నిబంధనల ఉల్లంఘనలకు తావులేకుండా అధికారులు సమన్వయంతో బాధ్యతాయుతంగా విధులు నిర్వర్తించాలని సూచించారు.

జనగణనను సమర్థవంతంగా పూర్తి చేయాలి

నగరపాలక సంస్థ కమిషనర్ చల్లా ఓబులేసు

మాస్టర్ ట్రైనర్లకు శిక్షణ తరగతులు ప్రారంభం

జనవరి 10 నుంచి స్వీయ గణన ప్రక్రియ



కర్నూల్ సిటీ నందిపత్రిక జనగణన-2027లో భాగంగా రెండో దశలో నిర్వహించనున్న జనాభా గణన (పావులేషన్ ఎన్యుమరేషన్) ప్రక్రియను కర్నూలు నగరంలో పకడ్బందీగా, సమర్థవంతంగా పూర్తి చేయాలని నగరపాలక సంస్థ కమిషనర్ చల్లా ఓబులేసు ఆదేశించారు. గురువారం స్థానిక ఎస్బీఐ ఎంప్లాయిస్ కాలనీలోని నగరపాలక సంస్థ సమావేశ భవనంలో మాస్టర్ ట్రైనర్లకు నిర్వహించే శిక్షణ తరగతులను ఆయన ప్రారంభించారు.ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ.. జనవరి 10వ తేదీ నుంచి 24వ తేదీ వరకు స్వీయ గణన (సెల్ఫ్ ఎన్యుమరేషన్) ప్రక్రియకు అవకాశం ఉంటుందని, జనవరి 25వ తేదీ నుంచి ఫిబ్రవరి 28వ తేదీ వరకు ఇంటింటి జనాభా గణన నిర్వహించనున్నట్లు తెలిపారు. అనంతరం మార్చి 1వ తేదీ నుంచి 5వ తేదీ వరకు పునఃపరిశీలన ప్రక్రియ కొనసాగుతుందన్నారు. ప్రస్తుతం శిక్షణ పొందుతున్న 22 మంది మాస్టర్ ట్రైనర్లు, తదుపరి సూపర్‌వైజర్లు, ఎన్యుమరేటర్లకు డిసెంబర్ రెండో వారంలో శిక్షణ అందించనున్నట్లు వివరించారు. జనగణన ప్రక్రియలో ఎలాంటి పొరపాట్లకు తావులేకుండా ప్రతి అంశంపై పూర్తి అవగాహనతో శిక్షణ పొందాలని సూచించారు. జనగణన దేశ అభివృద్ధికి అవసరమైన కీలకమైన సమాచార సేకరణ ప్రక్రియ కావడంతో అధికారులు, సిబ్బంది బాధ్యతాయుతంగా విధులు నిర్వహించాలని ఆదేశించారు.కార్యక్రమంలో డిప్యూటీ కమిషనర్ సతీష్ కుమార్ రెడ్డి, సెన్సస్ ఇంచార్జి ఇక్రాయేలు, తదితరులు పాల్గొన్నారు.

జడ్పీ చైర్మన్ పదవి కురువ కులస్తులకే కేటాయించాలి.

కురువ బీసీ సాధికారిక కమిటీ సభ్యుడు చాగి మల్లికార్జునరెడ్డి.



ఆదోని నంది పత్రిక ప్రతినిధి ఇటీవల జరిగిన స్థానిక సంస్థల ఎన్నికల్లో ఆదోని మండలం నుంచి జడ్పీటీసీగా విజయం సాధించిన కురువ శంకరమ్మకు జిల్లా పరిషత్ చైర్మన్ పదవిని కేటాయించాలని కురువ బీసీ సాధికారిక కమిటీ సభ్యుడు, కురువ సంఘం మండల అధ్యక్షుడు చాగి మల్లికార్జునరెడ్డి డిమాండ్ చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కురువ సామాజిక వర్గానికి చెందిన శంకరమ్మ జడ్పీటీసీగా విజయం సాధించడం పట్ల హర్షం వ్యక్తం చేశారు. కురువ సామాజిక వర్గానికి రాజకీయంగా సముచిత ప్రాధాన్యత కల్పించేందుకు జిల్లా పరిషత్ చైర్మన్ పదవిని కురువ కులస్తులకే కేటాయించాలని కోరారు. కురువ సామాజిక వర్గం అభివృద్ధి, రాజకీయ ప్రాతినిధ్యం కోసం ప్రభుత్వం ప్రత్యేకంగా దృష్టి సారించాలని ఆయన విజ్ఞప్తి చేశారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో కురువ వర్గానికి ప్రజలు అందించిన మద్దతును గుర్తించి, శంకరమ్మకు జడ్పీ చైర్మన్ పదవి కల్పించాలని చాగి మల్లికార్జునరెడ్డి కోరారు.

తాగునీటి జలాలను సాగుకు వినియోగించరాదు

రైతులకు కమిషనర్ చల్లా ఓబులేసు విజ్ఞప్తి

జలచౌర్యానికి పాల్పడితే మోటార్లు స్వాధీనం

వేసవిని దృష్టిలో ఉంచుకొని ముందస్తు చర్యలు

కర్నూల్ సిటీ నంది పత్రిక కర్నూలు నగర ప్రజల తాగునీటి అవసరాల కోసం సుంకేసుల జలాశయం నుంచి మునగాలపాడు ఎస్.ఎస్. ట్యాంకుకు కేసీ కెనాల్ ద్వారా తరలిస్తున్న నీటిని సాగు అవసరాలకు మళ్లించవద్దని నగరపాలక సంస్థ కమిషనర్ చల్లా ఓబులేసు రైతులకు విజ్ఞప్తి చేశారు. ఎవరైనా అక్రమంగా నీటిని మళ్లించి జలచౌర్యానికి పాల్పడితే మోటార్లను స్వాధీనం చేసుకోవడంతో పాటు చట్టపరమైన ఇతర చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. గురువారం ఆయన మునగాలపాడు ఎస్.ఎస్. ట్యాంకు, సుంకేసుల జలాశయాన్ని పరిశీలించారు.ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ.. రానున్న వేసవిని దృష్టిలో ఉంచుకొని నగరంలో తాగునీటి ఎద్దడి ఏర్పడకుండా ముందస్తు చర్యలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు. జలవనరుల శాఖ అధికారులతో సమన్వయం చేసుకుంటూ నగర ప్రజల అవసరాలకు సరిపడా తాగునీటిని ముందుగానే నిల్వ చేసుకునేలా చర్యలు తీసుకోవాలన్నారు. అలాగే సుంకేసుల నుంచి మునగాలపాడు ఎస్.ఎస్. ట్యాంకు వరకు రూ.82 కోట్లతో నిర్మిస్తున్న పైప్‌లైన్ పనులను త్వరితగతిన పూర్తి చేయాలని ఆదేశించారు.కార్యక్రమంలో ఎస్ఈ రమణమూర్తి, ఎంఈ మనోహర్ రెడ్డి, ఏఈ జనార్ధన్, తదితరులు పాల్గొన్నారు.

జలాశయాల నీటిని తాగునీటి అవసరాలకు మాత్రమే వినియోగించాలి

సాగునీటి అవసరాలకు నీటిని వినియోగించేందుకు అనుమతి లేదు

జిల్లా కలెక్టర్ డా.ఏ.సిరి


నంది పత్రిక కర్నూలు బ్యూరో : గాజులదిన్నె ప్రాజెక్టు, సుంకేసుల జలాశయాల్లో ఉన్న నీటిని కేవలం తాగునీటి అవసరాలకు మాత్రమే వినియోగించాలని, సాగునీటి అవసరాలకు ఎట్టి పరిస్థితుల్లోనూ వినియోగించుకోవడానికి వీలులేదని కలెక్టర్ సంబంధిత అధికారులను ఆదేశించారు.గురువారం రెవెన్యూ అంశాల పై కలెక్టర్ సంబంధిత అధికారులతో టెలి కాన్ఫరెన్స్ నిర్వహించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జలాశయాల పరిసర ప్రాంతాల్లో ఎవరైనా తాగునీరు మినహా ఇతర అవసరాలకు, ముఖ్యంగా సాగునీటి అవసరాలకు నీటిని వినియోగిస్తున్నట్లు గుర్తిస్తే వారిపై చర్యలు తీసుకోవాలని కలెక్టర్ స్పష్టం చేశారు. ఈ విషయంపై గ్రామస్థాయిలో దండోరా వేయించి ప్రజలకు విస్తృతంగా అవగాహన కల్పించాలని, ప్రతి గ్రామంలో ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేసి నిరంతరం క్షేత్రస్థాయి తనిఖీలు నిర్వహించాలన్నారు. ఈ అంశాలపై ప్రత్యేక దృష్టి సారించి, ఆదేశాలను తప్పనిసరిగా అమలు చేయాలని కలెక్టర్ ఆర్డీవోలను ఆదేశించారు.ఈ టెలి కాన్ఫరెన్స్ లో డిఆర్ఓ సి.వెంకట నారాయణమ్మ, కర్నూలు ఆర్డీఓ సందీప్ కుమార్, పత్తికొండ ఆర్డీఓ ఓబులేసు, ఆదోని ఆర్డీఓ అరుణ దేవి, తహసిల్దార్ లు తదితరులు పాల్గొన్నారు.





మూడు విడతల్లో పంచాయతీ ఎన్నికలు..!

జిల్లా కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి డాక్టర్ శ్రీధర్ చెరుకూరి



కడప బ్యూరో చీఫ్, నవంబర్ 12 నంది పత్రిక: జిల్లాలో గ్రామ పంచాయతీ ఎన్నికలను మూడు విడతల్లో ప్రశాంతంగా, కట్టుదిట్టంగా, పారదర్శకంగా నిర్వహించేందుకు చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి డా. శ్రీధర్ చెరుకూరి అధికారులను ఆదేశించారు. గురువారం రాష్ట్ర రాజధాని నుండి.. స్థానిక సంస్థల పంచాయతీ ఎన్నికల నిర్వహణ ఏర్పాట్లపై రాష్ట్ర ఎన్నికల కమిషనర్ అనిల్ చంద్ర పునేతా అన్ని జిల్లాల కలెక్టర్లు, ఎస్పీలతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సమావేశానికి స్థానిక కలెక్టరేట్‌లోని బోర్డు మీటింగ్ హాలు నుంచి జిల్లా కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి డా. శ్రీధర్ చెరుకూరి తోపాటు జిల్లా ఎస్పీ షెల్కే నచికేత్ విశ్వనాథ్, జేసీ డా. నిధి మీనా హాజరయ్యారు. ఈ సందర్భంగా పంచాయతీ ఎన్నికల నోటిఫికేషన్ విడుదల కానున్న నేపథ్యంలో.. జిల్లాలో ఎన్నికల నిర్వహణకు చేపట్టిన ఏర్పాట్లు, భద్రతా చర్యలు, అధికారుల బాధ్యతలు, ఎన్నికల సిబ్బంది నియామకం తదితర అంశాలను రాష్ట్ర ఎన్నికల కమిషనర్ జిల్లా కలెక్టర్లు, ఎస్పీలతో సమీక్షించారు.విసి ముగిసిన అనంతరం జిల్లా కలెక్టర్ అధికారులతో మాట్లాడుతూ... జిల్లాలో ఎన్నికలను పూర్తి పారదర్శకంగా, నిష్పక్షపాతంగా నిర్వహించేందుకు యంత్రాంగం సర్వసన్నద్ధంగా ఉండాలన్నారు. ఎన్నికల నిర్వహణకు సంబంధించి రాష్ట్ర ఎన్నికల సంఘం జారీ చేసిన ఆదేశాలను తూచా తప్పకుండా అమలు చేసేందుకు అవసరమైన అన్ని చర్యలు చేపట్టాలన్నారు.ఎన్నికల నిర్వహణలో ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా ముందస్తు ప్రణాళికతో అన్ని ఏర్పాట్లు చేయాలని, సంబంధిత శాఖల అధికారులతో ఎప్పటికప్పుడు సమావేశాలు నిర్వహిస్తూ వారికి బాధ్యతలు అప్పగించాలన్నారు. ఎన్నికల నిర్వహణపై శిక్షణా తరగతులు కూడా నిర్వహించాలని డిపివోకు జిల్లా కలెక్టర్ సూచించారు. పోలింగ్ కేంద్రాల ఏర్పాటు, ఎన్నికల సామగ్రి పంపిణీ, సిబ్బంది నియామకం, విధుల కేటాయింపు, భద్రతా ఏర్పాట్లపై ప్రత్యేక దృష్టి సారించాలన్నారు. ఎన్నికల ప్రవర్తనా నియమావళిని ప్రతి ఒక్కరూ తప్పనిసరిగా పాటించాలని, ఎలాంటి అవాంఛనీయ సంఘటనలకు తావులేకుండా అధికారులు సమన్వయంతో పనిచేయాలన్నారు.ఎన్నికలు ప్రశాంతంగా, నిష్పక్షపాతంగా జరిగేలా పోలీసు శాఖ ఆధ్వర్యంలో పటిష్టమైన భద్రతా చర్యలు చేపడుతున్నట్లు జిల్లా ఎస్పీ తెలిపారు. ఈ సమావేశంలో డీఆర్ఓ కె. మల్లికార్జునుడు, ఎస్డీసీలు ప్రతాప్ రెడ్డి, శివరామిరెడ్డి, జిల్లా పంచాయతీ అధికారి రామచంద్ర, డీఆర్డీఏ పీడీ రాజ్యలక్ష్మి, డ్వామా పీడీ ఆదిశేషారెడ్డి, ఎస్ఎస్ఏ ఏపిసి అనురాధ, సంబంధిత అధికారులు, పోలీసు అధికారులు తదితరులు పాల్గొన్నారు.



ప్రజా ఫిర్యాదుల పరిష్కారంలో పెండింగ్ అర్జీలను తక్షణమే పరిష్కరించాలి





బియాండ్ ఎస్ఎల్ఏ, రీఓపెన్ అయిన పెండింగ్ అర్జీల పరిష్కారానికి ప్రత్యేక చర్యలు చేపట్టాలి

తహశీల్దార్లు, ఎంపీడీవోలు, శాఖాధికారులు ప్రతిరోజూ పీజీఆర్ఎస్ లాగిన్ పరిశీలించాలి

జిల్లా కలెక్టర్ డా.ఏ.సిరి

నంది పత్రిక కర్నూలు బ్యూరో : ప్రజా ఫిర్యాదుల పరిష్కార వ్యవస్థ (పీజీఆర్ఎస్)లో అందిన అర్జీలను నిర్ణీత గడువులోగా పరిష్కరించడంతో పాటు, బియాండ్ ఎస్ఎల్ఏ మరియు రీఓపెన్ అయిన పెండింగ్ అర్జీలను తక్షణమే పరిష్కరించే విధంగా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ డా.ఏ.సిరి జిల్లా అధికారులను ఆదేశించారు.గురువారం కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాల్ లో పిజిఆర్ఎస్, గ్రామ పంచాయతీ ఎన్నికల నిర్వహణ అంశాల పై సంబంధిత అధికారులతో కలెక్టర్ సమీక్ష నిర్వహించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఎన్నికల విధుల కారణంగా ఇటీవల పీజీఆర్ఎస్ అర్జీల పరిష్కారంపై కొంత మేర దృష్టి తగ్గినప్పటికీ, ఇకపై ప్రతి అధికారి ప్రతిరోజూ తమ లాగిన్‌ను తెరిచి కొత్తగా వచ్చిన అర్జీలు, పెండింగ్ అర్జీలు, వాటి పరిష్కార స్థితిని పరిశీలించాలని కలెక్టర్ స్పష్టం చేశారు. ముఖ్యంగా బియాండ్ ఎస్ఎల్ఏలో ఉన్న వాటిని, రీఓపెన్ అయి పెండింగ్‌లో ఉన్న అర్జీలను ప్రాధాన్యతతో పరిష్కరించాలన్నారు.. శాఖల వారీగా పెండింగ్ అర్జీలను పరిశీలించగా రెవెన్యూ శాఖలో 134 అర్జీలు బియాండ్ ఎస్ఎల్ఏలో ఉండగా, రీఓపెన్ అయిన అర్జీలు 300 పెండింగ్‌లో ఉన్నాయని కలెక్టర్ తెలిపారు. రీఓపెన్ పెండింగ్ శాతం 10 శాతంగా ఉందని, ఈ పరిస్థితిని మెరుగుపరిచేందుకు ప్రత్యేక కార్యాచరణ చేపట్టాలన్నారు. సర్వే శాఖలో 47 అర్జీలు బియాండ్ ఎస్ఎల్ఏలో, 68 అర్జీలు రీఓపెన్ అయి పెండింగ్‌లో ఉన్నాయని కలెక్టర్ తెలిపారు. వీటన్నింటినీ త్వరితగతిన పరిష్కరించాలని, ప్రీ ఆడిట్ విభాగంలో కూడా 37 శాతం పెండింగ్ ఉన్నందున పరిష్కార వేగాన్ని పెంచాలన్నారు.పీజీఆర్ఎస్ ఫిర్యాదుల పరిష్కారంపై నిర్వహించిన విశ్లేషణలో ఫిర్యాదుదారులకు సరైన ఎండార్స్‌మెంట్ ఇవ్వకపోవడం, ఫిర్యాదుదారులతో అధికారుల ప్రవర్తన వంటి అంశాల్లో మెరుగుదల అవసరమని కలెక్టర్ పేర్కొన్నారు. జిల్లా స్థాయి విశ్లేషణ ప్రకారం సుమారు 22.44 శాతం అర్జీలకు సరైన ఎండార్స్‌మెంట్ ఇవ్వలేదని, ఫిర్యాదు పరిష్కరించిన అధికారి సామర్థ్యం, పనితీరుపై 14.31 శాతం అసంతృప్తి వ్యక్తమైందన్నారు. ఫిర్యాదుదారుల మొత్తం సంతృప్తి శాతాన్ని మెరుగుపరిచేందుకు అధికారులు ప్రత్యేక శ్రద్ధ చూపాలన్నారు. ప్రతి ఫిర్యాదుపై తీసుకున్న చర్యలు, పరిష్కార వివరాలను స్పష్టంగా పేర్కొంటూ ఫిర్యాదుదారులకు తప్పనిసరిగా ఎండార్స్‌మెంట్ అందించాలన్నారు. కేవలం అర్జీలను క్లోజ్ చేయడం కాకుండా, ఫిర్యాదుదారులు నిజంగా సంతృప్తి చెందేలా పరిష్కారం చూపాలని కలెక్టర్ స్పష్టం చేశారు.రెవెన్యూ శాఖకు సంబంధించిన 22-ఏ దరఖాస్తులను ఎట్టి పరిస్థితుల్లోనూ పెండింగ్‌లో ఉంచరాదని, వాటిని పూర్తిస్థాయిలో పరిష్కరించి జీరో పెండింగ్‌కు తీసుకురావాలని కలెక్టర్ స్పష్టం చేశారు. శాఖల వారీగా నిర్దేశించిన కేపీఐ , జీవీఏ లక్ష్యాల సాధనలోనూ అధికారులు ప్రత్యేక శ్రద్ధ చూపాలని కలెక్టర్ తెలిపారు. 'సి' గ్రేడ్‌లో ఉన్న శాఖలు తమ పనితీరును మెరుగుపరుచుకుని 'బి' గ్రేడ్‌కు చేరుకోవాలని, ప్రతి శాఖ నిర్దేశిత లక్ష్యాలను సాధించేలా కార్యాచరణ రూపొందించుకోవాలని కలెక్టర్ సంబంధిత అధికారులను ఆదేశించారు.ఈ సమావేశంలో డిఆర్ఓ సి.వెంకట నారాయణమ్మ, డిపిఓ భాస్కర్, డ్వామా పిడి నరసింహా రెడ్డి, జిల్లా పరిషత్ సీఈఓ సుధాకర్ రెడ్డి, జిల్లా వ్యవసాయ అధికారి వరలక్ష్మి, సిపిఓ భారతి, డీటీసి శాంత కుమారి, కర్నూలు నగరపాలక సంస్థ అదనపు మున్సిపల్ కమిషనర్ కృష్ణ, వీడియో కాన్ఫరెన్స్ ద్వారా జాయింట్ కలెక్టర్ నూరుల్ ఖమర్, పత్తికొండ ఆర్డీఓ ఓబులేసు, ఆదోని ఆర్డీఓ అరుణ దేవి తదితరులు పాల్గొన్నారు.

మిద్దెల సర్పంచ్ అభ్యర్థిగా ఎర్రబల్లె కాశమ్మ ఎంపిక



కాశినాయన, నవంబర్ 12 (నంది పత్రిక):కాశినాయన మండలంలోని మిద్దెల గ్రామ పంచాయతీ సర్పంచ్ ఎన్నికలకు సంబంధించి వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా ఎర్రబల్లె ఓబయ్య భార్య ఎర్రబల్లె కాశమ్మను ఎంపిక చేశారు.ఎన్నికల సన్నాహాల్లో భాగంగా యువ నాయకుడు దేవసాని ఆదిత్య రెడ్డి, ఎమ్మెల్సీ డీసీ గోవిందరెడ్డి ఆధ్వర్యంలో నియోజకవర్గ బూత్ కన్వీనర్ల సమన్వయకర్త కల్లూరి రమణారెడ్డి, మాజీ సర్పంచ్ వెంకట్రాంరెడ్డి, బాల నారాయణరెడ్డి, జగన్మోహన్ రెడ్డితో పాటు స్థానిక పంచాయతీ నాయకులు, పార్టీ సీనియర్ నాయకులు సమావేశమయ్యారు. ఈ సమావేశంలో మిద్దెల పంచాయతీ పరిధిలోని మూలపల్లె, నరసన్నపల్లె, మిద్దెల, హరిజనవాడ గ్రామాలకు చెందిన ప్రజలు, పార్టీ నాయకులు చర్చించి సమష్టి నిర్ణయం తీసుకున్నారు. ఈ మేరకు వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ తరఫున సర్పంచ్ అభ్యర్థిగా ఎర్రబల్లె కాశమ్మ పేరును ప్రకటించారు.రానున్న సర్పంచ్ ఎన్నికల్లో పార్టీ అభ్యర్థికి ప్రజల మద్దతు కోరుతూ నాయకులు, కార్యకర్తలు సమన్వయంతో ఐక్యంగా పనిచేయాలని సమావేశంలో దిశానిర్దేశం చేశారు.

కౌన్సిల్ హాల్లో ముమ్మరంగా మరమ్మత్తులు



కర్నూలు సిటీ నందిపత్రిక నవంబర్ 23న కర్నూలు నగరపాలక సంస్థ పాలకవర్గం కొలువుదీరనున్న నేపథ్యంలో స్థానిక ఎస్బీఐ ఎంప్లాయీస్ కాలనీలోని నగరపాలక సంస్థ సమావేశ భవనం (కౌన్సిల్ హాల్)లో ఏర్పాట్లను ముమ్మరం చేయాలని కమిషనర్ చల్లా ఓబులేసు అధికారులను ఆదేశించారు. గురువారం కౌన్సిల్ హాల్లో జరుగుతున్న మరమ్మత్తు పనులను ఆయన పరిశీలించి, పనుల పురోగతిపై ఆరా తీశారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ.. కౌన్సిల్ హాల్లో కుర్చీలు, డోర్లు, పీఓపీ పనులతో పాటు టాయిలెట్లలో ఉన్న మరమ్మత్తులను త్వరితగతిన పూర్తి చేయాలని ఆదేశించారు. పాలకవర్గ సమావేశాల నిర్వహణకు అవసరమైన అన్ని ఏర్పాట్లను ముందుగానే సిద్ధం చేయాలని సూచించారు.కార్యక్రమంలో ఎస్ఈ రమణమూర్తి, ఎంఈ మనోహర్ రెడ్డి, డీఈఈ పవన్ కుమార్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

ముస్లింలకు జిల్లా పరిషత్ చైర్మన్ పదవి కేటాయించాలి: ముస్లిం హక్కుల పోరాట సమితి డిమాండ్

కర్నూల్ సిటీ నంది పత్రిక కర్నూలు జిల్లా పరిషత్ 1959 లో ఏర్పడగా దీనికి మొదటి చైర్మన్‌గా దివంగత మాజీ ముఖ్యమంత్రి కోట్ల విజయభాస్కర్ రెడ్డి పనిచేశారు.ఇప్పటివరకు 15 మంది కీలకమైన సామాజిక వర్గాలకు చెందిన నేతలు జిల్లా పరిషత్ చైర్మన్లుగా పని చేయగా ముస్లిం సామాజిక వర్గానికి చెందిన వారు ఒక్కరు కూడా లేకపోవడం గమనార్హం.ఈ విషయాన్ని దృష్టిలో ఉంచుకుని స్థానిక ఎన్నికల్లో కర్నూలు జిల్లా,దేవనకొండ జడ్పీటీసీ (జడ్పీటీసీ) సభ్యురాలిగా తెలుగుదేశం పార్టీ కూటమి తరపున 3585 ఓట్ల మెజారిటీతో గెలుపొందిన డాక్టర్ షేక్.సాధికా ఎంబిబిఎస్ కి కర్నూలు జిల్లా పరిషత్ చైర్మన్ పదవి ఇవ్వాలని ముస్లిం హక్కుల పోరాట సమితి కర్నూలు జిల్లా అధ్యక్షులు బొందిమడుగుల మహబూబ్ భాష తెలుగుదేశం పార్టీ నాయకత్వానికి విజ్ఞప్తి చేశారు.ఆమే తాత హుసేన్ ఆలం 30 ఏళ్లుగా ప్యాలకుర్తి సర్పంచ్ గా ప్రజలకు సేవ చేశారని,అలాగే వారి మామ దేవరబండ సుభాన్ 30ఏళ్ల నుంచి టీడీపీలో ఉండి ప్రజా సేవ చేస్తున్నా విషయం తెలుగుదేశం పార్టీ నాయకత్వం గ్రహించి వారికి సమన్యాయం చేయాలని ఆయన కోరారు.నారా లోకేష్ యువత రాజకీయాల్లోకి రావాలని పిలుపు మేరకు వైద్య సేవతో పాటు ,ప్రజా సేవసేవ చేయడానికి రాజకీయాల్లో





వచ్చినటువంటి డాక్టర్ షేక్ షాదికా ఎంబిబిఎస్ కి జిల్లా పరిషత్ చైర్మన్ పదవి ఇవ్వాలని బొందిమడుగుల మహబూబ్ భాష డిమాండ్ చేశారు. పార్టీ కోసం నిరంతరం శ్రమిస్తున్న ముస్లిం నాయకులకు రాజకీయంగా సముచిత స్థానం కల్పించాల్సిన అవసరం ఉంది.సామాజిక న్యాయం పాటించడంలో ఎప్పుడూ ముందుండే గౌరవ ముఖ్యమంత్రి మరియు టీడీపీ జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడు ,పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ ,ఉపముఖ్యమంత్రి కొణిదెల పవన్ కళ్యాణ్ ,రాష్ట్ర పరిశ్రమలు & వాణిజ్యం మరియు ఆహార శుద్ధి శాఖల మంత్రి టీజీ భరత్ ,రాష్ట్ర మైనారిటీ సంక్షేమ శాఖ మంత్రి ఎన్.ఎం.డి.ఫరూఖ్ ,జిల్లా అధ్యక్షురాలు గుడిసె కృష్ణమ్మ ,ఈ విషయంపై సానుకూలంగా స్పందించాలని ఆయన కోరారు.జిల్లాలో పార్టీకి మరింత ఆదరణ పెరిగేలా,మైనారిటీ వర్గాలలో ఆత్మస్థైర్యం నింపేలా కర్నూలు జడ్పీ చైర్మన్ పీఠాన్ని ముస్లింలకు కేటాయించాలని పార్టీ నాయకత్వాన్ని డిమాండ్ చేస్తున్నాము.కేవలం పదవుల కోసం కాకుండా,వైద్య సేవలతో పాటు రాజకీయాల ద్వారా వెనుకబడిన గ్రామీణ ప్రాంతాల అభివృద్ధికి కృషి చేయాలనే ఉద్దేశంతో రాజకీయాల్లోకి వచ్చినా 24 ఏళ్ల జెన్-జీ (జెన్ జి) యువ వైద్యురాలు డాక్టర్ షేక్ సాధిక ఎం బి బి యస్ కి కర్నూలు జిల్లా పరిషత్ చైర్మన్ పదవి ఇవ్వాలని కర్నూలు జిల్లా ముస్లిం హక్కుల పోరాట సమితి తరపున డిమాండ్ చేస్తున్నాం.జిల్లాలో మైనారిటీలు ఎన్నికల్లో గెలుపు ఓటములను నిర్ణయించే స్థాయిలో ఉండగా వారికి ఓటర్లుగా చూస్తున్నారే తప్ప రాజకీయంగా ఎదిగేందుకు వారికి ఎవరు అవకాశం కల్పించడంలేదని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు.జిల్లా ఇంచార్జ్ మంత్రి నిమ్మల రామానాయుడు ప్రత్యేక చొరవతో అధిష్టానం దృష్టికి తీసుకెళ్లి డాక్టర్ సాధికా షేక్ ఎంబిబిఎస్ కి జిల్లా పరిషత్ చైర్మన్ పదవి ఇవ్వాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

టీడీపీ సీనియర్ నేత శత్రుచర్ల మృతి పై ఎంపీ దిగ్భ్రాంతి

కర్నూలు సిటీ నందిపత్రిక తెలుగుదేశం పార్టీ సీనియర్ నేత, మాజీ మంత్రి శత్రుచర్ల విజయరామరాజు మృతి పై ఎంపీ బస్తిపాటి నాగరాజు దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు..శత్రుచర్ల ఎం.ఎల్.ఏ గా, ఎంపీగా, మంత్రిగా ప్రజలకు చేసిన సేవలు చిరస్మరణీయమని, ప్రధానంగా ఉత్తరాంధ్ర అభివృద్ధికి, గిరిజన ప్రాంత ప్రజల హక్కుల కోసం ఆయన చేసిన కృషి మరువలేనిదని కొనియాడారు...శత్రుచర్ల మృతి పార్టీకి తీరని లోటన్న ఎంపీ, ఆయన పవిత్ర ఆత్మకు శాంతి చేకూరాలని భగవంతుడిని ప్రార్థిస్తూ, వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు.



పదవ తరగతి పరీక్షల్లో వంద శాతం ఉత్తీర్ణత సాధించాలి

విద్యార్థుల హాజరుపై ప్రత్యేక దృష్టి సారించి డ్రాపౌట్లను తగ్గించాలి

జిల్లా కలెక్టర్ డాక్టర్ ఏ. సిరి

నంది పత్రిక కర్నూలు బ్యూరో : జిల్లాలో పదవ తరగతి పబ్లిక్ పరీక్షల్లో ఈ ఏడాది వంద శాతం ఉత్తీర్ణత సాధించే విధంగా ఉపాధ్యాయులు సమష్టిగా కృషి చేయాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ ఏ. సిరి సూచించారు. విద్యార్థుల అభ్యసన సామర్థ్యాలను మెరుగుపరచడంతో పాటు, బడి మానేసిన విద్యార్థులను తిరిగి పాఠశాలలకు తీసుకువచ్చేందుకు ప్రత్యేక కార్యాచరణ అమలు చేయాలని ఆదేశించారు.గురువారం సునయన ఆడిటోరియంలో కర్నూలు విద్యా డివిజన్ పరిధిలోని పదో తరగతి పబ్లిక్ పరీక్షల వంద శాతం ఉత్తీర్ణత లక్ష్యంగా రూపొందించిన కార్యాచరణ ప్రణాళికపై విద్యాశాఖ అధికారులు, మండల విద్యాశాఖ అధికారులు, ప్రధానోపాధ్యాయులతో జిల్లా కలెక్టర్ సమీక్ష సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ...గత ఏడాది పదవ తరగతి విద్యార్థులపై ప్రత్యేక శ్రద్ధ చూపుతూ నిరంతర అభ్యసనం, స్లిప్ టెస్టులు, ప్రత్యేక పర్యవేక్షణ వంటి చర్యలు చేపట్టడం ద్వారా ఉత్తీర్ణత శాతాన్ని సుమారు 10 శాతం పెంచగలిగామని కలెక్టర్ తెలిపారు. ఈ ఏడాది కూడా అదే స్ఫూర్తితో మంచి ఉత్తీర్ణత లక్ష్యాన్ని నిర్దేశించుకోవాలన్నారు. ఈ లక్ష్య సాధనలో ఉపాధ్యాయుల పాత్ర అత్యంత కీలకమని, ఒక విద్యార్థి జీవితాన్ని మార్చగల శక్తి ఉపాధ్యాయులకు ఉందని పేర్కొన్నారు. కర్నూలు జిల్లాలో వలసలు,ఇతర కారణాలతో మధ్యలోనే చదువు మానేసి తిరిగి పాఠశాలలకు రాని విద్యార్థులపై ప్రత్యేక దృష్టి సారించాలన్నారు. ప్రతి పాఠశాలలో బడి మానేసిన విద్యార్థుల వివరాలను గుర్తించి, ఒక్కో పాఠశాల పరిధిలో ఉన్న సుమారు ఏడెనిమిది మంది విద్యార్థులను తిరిగి తీసుకురావడానికి ప్రత్యేక చర్యలు చేపట్టాలన్నారు. ప్రతి ప్రధానోపాధ్యాయుడు తమ పాఠశాలలోని ఇద్దరు లేదా ముగ్గురు ఉత్తమ ఉపాధ్యాయులను ఎంపిక చేసి, విద్యార్థుల ఇళ్లకు పంపించాలని సూచించారు. తల్లిదండ్రులతో మాట్లాడి, పిల్లలను తిరిగి పాఠశాలకు పంపించేలా అవగాహన కల్పించాలని తెలిపారు. రానున్న పది రోజులను ప్రత్యేక డ్రైవ్‌గా నిర్వహించి, సాధ్యమైనంత ఎక్కువ మంది విద్యార్థులను తిరిగి పాఠశాలల్లో చేర్పించాలని ఆదేశించారు. కనీసం 70 శాతం మంది విద్యార్థులనైనా తిరిగి పాఠశాలలకు తీసుకురావడానికి కృషి చేయాలన్నారు. ప్రతిరోజూ విద్యార్థుల హాజరును పర్యవేక్షిస్తూ, గైర్హాజరుకు గల కారణాలను తెలుసుకోవాలని సూచించారు. విద్యార్థులు క్రమం తప్పకుండా పాఠశాలకు వచ్చేలా ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు ప్రత్యేక శ్రద్ధ చూపాలన్నారు.

వెనుకబడిన విద్యార్థులపై ప్రత్యేక దృష్టి పెట్టాలి

గణితం, ఆంగ్లం, సైన్స్ తదితర సబ్జెక్టుల్లో వెనుకబడిన విద్యార్థులను గుర్తించి, వారి సామర్థ్యాలకు అనుగుణంగా ప్రత్యేక బోధన అందించాలని కలెక్టర్ సూచించారు. ఉదయం 8 నుంచి 9 గంటల వరకు, సాయంత్రం 4 నుంచి 5 గంటల వరకు రెమెడియల్ తరగతులు నిర్వహించాలని తెలిపారు. ఏయే సబ్జెక్టుల్లో విద్యార్థులు వెనుకబడి ఉన్నారో గుర్తించి, ఆయా సబ్జెక్టుల ఉపాధ్యాయులతో ప్రత్యేక తరగతులు నిర్వహించాలన్నారు. ప్రతి విద్యార్థికి రోజువారీగా రెండు పాఠాలు లేదా నిర్దిష్ట అంశాలపై హోంవర్క్ ఇవ్వాలని, మరుసటి రోజు వాటిపై ప్రశ్నలు అడిగి విద్యార్థుల అభ్యసన స్థాయిని అంచనా వేయాలని సూచించారు. అవసరమైతే ఫార్మేటివ్ అసెస్‌మెంట్ ద్వారా కూడా వారి ప్రగతిని పరిశీలించాలని తెలిపారు. 'రైజింగ్ స్టార్స్'గా ఉన్న విద్యార్థులను మరింత ప్రోత్సహించి 'షైనింగ్ స్టార్స్' స్థాయికి తీసుకురావాలని పేర్కొన్నారు. పదో తరగతి సిలబస్‌ను నవంబర్ నెలాఖరులోగా అన్ని పాఠశాలల్లో పూర్తి చేయాలని కలెక్టర్ స్పష్టం చేశారు. ఇప్పటికే రెండు ఫార్మేటివ్ అసెస్‌మెంట్లు పూర్తయ్యాయని, మరో రెండు మాత్రమే మిగిలి ఉన్నందున అందుబాటులో ఉన్న సమయాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. సిలబస్ పూర్తి చేయడంతో పాటు పరీక్షలకు విద్యార్థులను సమగ్రంగా సిద్ధం చేయాలని సూచించారు. సబ్జెక్టుల వారీగా బోధన, ఉదయంసాయంత్రం స్టడీ అవర్స్, ప్రత్యేక శిక్షణ తరగతులు నిర్వహించాలన్నారు. హెడ్‌మాస్టర్లు కీలక బాధ్యత తీసుకొని ఉపాధ్యాయులు, విద్యార్థులు, తల్లిదండ్రుల మధ్య సమన్వయం చేసుకుంటూ నిరంతరం పర్యవేక్షించాలన్నారు.

మధ్యాహ్న భోజనం నాణ్యత, పాఠశాలల్లో మౌలిక వసతులపై దృష్టి

పాఠశాలలకు వచ్చే పేద విద్యార్థులకు మధ్యాహ్న భోజనం ఎంతో ముఖ్యమని, నాణ్యమైన భోజనాన్ని నిర్దేశించిన మెనూ ప్రకారం సకాలంలో అందించడం ప్రధాన బాధ్యతగా భావించాలని కలెక్టర్ తెలిపారు. పాఠశాలల్లో పారిశుద్ధ్యం, మరుగుదొడ్ల నిర్వహణ, ఇతర మౌలిక వసతులపై కూడా ప్రత్యేక శ్రద్ధ చూపాలన్నారు. తల్లిదండ్రుల నుంచి పాఠశాలలపై సానుకూల అభిప్రాయం వచ్చేలా విద్యాశాఖ అధికారులు, ప్రధానోపాధ్యాయులు చర్యలు తీసుకోవాలని సూచించారు. ప్రతి విద్యార్థి భవిష్యత్తును తీర్చిదిద్దే బాధ్యత ఉపాధ్యాయుల చేతుల్లోనే ఉందన్నారు. సమాజంలోని ప్రతి చిన్నారికి నాణ్యమైన విద్య అందినప్పుడే సమాజం అభివృద్ధి చెందుతుందని తెలిపారు. పదో తరగతి పరీక్షల్లో మెరుగైన ఫలితాలు సాధించడంతో పాటు, బడి మానేసిన విద్యార్థులను తిరిగి పాఠశాలలకు తీసుకురావడం అనే రెండు ప్రధాన లక్ష్యాలపై ఉపాధ్యాయులు ప్రత్యేక దృష్టి సారించాలని కలెక్టర్ పిలుపునిచ్చారు.ఈ సమావేశంలో జిల్లా విద్యా శాఖ అధికారి జి. సుధాకర్, సమగ్ర శిక్ష అభియాన్ ఏపీసీ లోకరాజు, డిప్యూటీ డిఈవో శ్రీధర్ బాబు, కర్నూలు డివిజన్ మండల విద్యాధికారులు, ప్రధానోపాధ్యాయులు పాల్గొన్నారు.



సచివాలయ సిబ్బంది ఇష్టారాజ్యం.. ప్రజలకు అందని ప్రభుత్వ సేవలు!

ఉదయం 10:30 గంటలైనా తెరుచుకోని సచివాలయాలు

మూమెంట్ రిజిస్టర్ ఏర్పాటు చేయాలని గ్రామస్తుల డిమాండ్.

నంది పత్రిక ఆత్మకూరు: నంద్యాల జిల్లా ఆత్మకూరు మండలంలోని కృష్ణాపురం, అమలాపురం గ్రామ సచివాలయాల్లో సిబ్బంది సమయపాలన పాటించడం లేదని గ్రామ ప్రజలు ఆరోపిస్తున్నారు. సిబ్బందిని అడిగేవారు ఎవరూ లేకపోవడంతో తమ ఇష్టానుసారంగా విధులకు హాజరవుతున్నారని, ఉదయం 10:30 గంటలైనా కొన్ని సందర్భాల్లో సచివాలయాలు తెరుచుకోవడం లేదని ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.సచివాలయాల్లో వివిధ శాఖలకు చెందిన సిబ్బంది విధులు నిర్వహిస్తున్నప్పటికీ,వారు ఎప్పుడు వస్తున్నారు, ఎప్పుడు బయటకు వెళ్తున్నారు అనే విషయాలపై స్పష్టమైన సమాచారం ఉండటం లేదని గ్రామస్తులు పేర్కొంటున్నారు. ప్రజలు తమ పనుల నిమిత్తం సచివాలయాలకు వెళ్లినప్పుడు సంబంధిత అధికారులు అందుబాటులో ఉండటం లేదని, ఫోన్ ద్వారా సంప్రదిస్తే వ్యక్తిగత పనులపై బయట ఉన్నామని, మరుసటి రోజు రావాలని చెబుతూ ప్రజలను పదేపదే తిప్పించుకుంటున్నారని వాపోతున్నారు.ప్రభుత్వం "ప్రజల వద్దకే పాలన" అనే లక్ష్యంతో గ్రామ సచివాలయ వ్యవస్థను ఏర్పాటు చేసి, ప్రజలకు ప్రభుత్వ సేవలను గ్రామస్థాయిలో అందుబాటులోకి తీసుకువచ్చింది. అయితే సిబ్బంది సమయపాలన పాటించకపోవడం వల్ల ఆ లక్ష్యం నెరవేరడం లేదని ప్రజలు అభిప్రాయపడుతున్నారు.కావున సంబంధిత ఉన్నతాధికారులు కృష్ణాపురం, అమలాపురం గ్రామ సచివాలయాలను ఆకస్మికంగా తనిఖీ చేసి, సిబ్బంది సమయపాలనపై ప్రత్యేక దృష్టి సారించాలని గ్రామ ప్రజలు కోరుతున్నారు. ప్రతి సచివాలయంలో మూవ్‌మెంట్ రిజిస్టర్ ఏర్పాటు చేసి, విధుల నిమిత్తం బయటకు వెళ్లే సిబ్బంది వెళ్లే సమయం, వెళ్లడానికి గల కారణం, తిరిగి వచ్చిన సమయాన్ని తప్పనిసరిగా నమోదు చేసేలా చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేస్తున్నారు. ప్రజలకు అందుబాటులో ఉండాల్సిన సచివాలయ సిబ్బంది బాధ్యతాయుతంగా విధులు నిర్వహించేలా అధికారులు కఠిన చర్యలు తీసుకోవాలని కృష్ణాపురం, అమలాపురం గ్రామ ప్రజలు కోరుతున్నారు.



"వారానికి ఒకరోజు ఇన్సులిన్ తో ఎన్నోప్రయోజనాలు"

డా. నీలవేణి, ఎండోక్రనాలజీ విభాగాధిపతి ఉస్మానియా మెడికల్ కాలేజ్ హైదరాబాద్

కర్నూల్ సిటీ నంది పత్రిక మధుమేహ వ్యాధిగ్రస్తుల ఇన్సులిన్ చికిత్సలో విప్లవాత్మక మార్పులు వస్తున్నాయని గతంతో పోలిస్తే చికిత్సలో ఎంతో మెరుగైన మందులు ఇంజక్షన్లు అందుబాటులోకి వచ్చాయని అందులో భాగమే ప్రతిరోజు ఇన్సులిన్ తీసుకోవడానికి బదులు వారానికి ఒక్కరోజు ఇన్సూరెన్స్ తీసుకుంటే సరిపోతుందని ఉస్మానియా మెడికల్ కాలేజీ ఎండోక్రనాలజీ విభాగాధిపతి డాక్టర్ నీలవేణి అన్నారు గురువారం కర్నూలు మెడికల్ కాలేజీ యందు ఎండోక్రనాలజీ విభాగం ఆధ్వర్యంలో మోర్టాన్ స్కిల్ ల్యాబ్ యందు ప్రపంచ మధుమేహ దినోత్సవం2026 పురస్కరించుకొని "ఎర్లీ యాక్షన్ ఆన్ డయాబెట్స్ ట్రాన్స్ఫార్మింగ్ ఇన్సులిన్ థెరపీ : ఒన్స్ వీక్లీ ఇన్సులిన్ " అనే అంశంపై సీఎంఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆమె మాట్లాడుతూ ఇన్సులిన్ చికిత్సలో కొత్తగా వచ్చిన ఇంజెక్షన్ ల వల్ల షుగర్ వ్యాధి కంట్రోల్ లో ఉండడంతో పాటు బరువు కూడా తగ్గేందుకు అవకాశం ఉందని తెలిపారు. వైద్యులుగా షుగర్ వ్యాధి చికిత్సలో కేవలం వ్యాధి అదుపు మాత్రమే కాదని శరీరంలోని ఇతర భాగాలపై దాని ప్రభావం పడకుండా చూడ్డం కూడా ఎంతో ముఖ్యమని ఆమె పేర్కొన్నారు. కొత్తగా వచ్చిన ఇన్సులిన్ చికిత్సలో గ్లసీమిక్ కంట్రోల్ తో పాటు కార్డియోవాసిక్యులార్ రిస్కు తగ్గించడం, హార్ట్ ఎటాక్ నుంచి రక్షణ కల్పించడం, కిడ్నీ వ్యాధుల నుండి రక్షణ కల్పించడం జరుగుతుందని తెలిపారు. వైద్య శిక్షలో ప్రతిదీ రోగికి తెలియజేసి వారి అనుమతితోనే చికిత్స ప్రారంభించాలని తెలిపారు. ఈ కార్యక్రమానికి అడిషనల్ డీఎంఈలు, కర్నూలు మెడికల్ కాలేజీ ప్రిన్సిపల్ డాక్టర్ కె. చిట్టి నరసమ్మ, ప్రభుత్వ సర్వజన ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ వెంకటేశ్వర్లు లు మాట్లాడుతూ ఎండోక్రైనాలజీ విభాగాధిపతి డాక్టర్ శ్రీనివాసులు, జనరల్ మెడిసిన్ విభాగాధిపతి డాక్టర్ శ్రీరాములు తదితరులు హాజరయ్యారు. ఈ సందర్భంగా ప్రిన్సిపల్ డాక్టర్ కె. చిట్టి నరసమ్మ, సూపరిండెంటు డా. వెంకటేశ్వర్లులుమాట్లాడుతూ మధుమేహ వ్యాధి నియంత్రణలో ముందస్తు గుర్తింపు, సకాలంలో చికిత్స ప్రారంభించడం ఎంతో కీలకమని, ఆధునిక వైద్య పరిజ్ఞానాన్ని ఎప్పటికప్పుడు అందిపుచ్చుకోవడం ద్వారా రోగులకు మెరుగైన వైద్య సేవలు అందించవచ్చని తెలిపారు. వారానికి ఒకసారి ఇన్సులిన్ తీసుకునే నూతన చికిత్సా విధానం రోజువారీ ఇంజెక్షన్ల భారాన్ని తగ్గించి, రోగులకు చికిత్స సౌలభ్యాన్ని పెంచే దిశగా ఒక ముఖ్యమైన ముందడుగు అని పేర్కొన్నారు.ఎండోక్రైనాలజీ విభాగాధిపతి డాక్టర్ శ్రీనివాసులు వారానికి ఒకసారి ఇచ్చే ఇన్సులిన్ యొక్క పనితీరు, దీర్ఘకాలిక ప్రభావం, హెచ్ బి ఏ 1సి తగ్గింపులో దాని పాత్ర, హైపోగ్లైసీమియా ప్రమాదం తదితర అంశాలను శాస్త్రీయ అధ్యయనాల ఆధారంగా వివరించారు. రోజువారీ ఇన్సులిన్ చికిత్సతో పోలిస్తే ఈ విధానం రోగుల చికిత్సా సౌలభ్యాన్ని, మందుల పట్ల క్రమబద్ధతను మెరుగుపరిచే అవకాశాలను వివరించారు. ఈ సి ఎం ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపల్, జనరల్ మెడిసిన్ విభాగాధిపతి డాక్టర్ శ్రీరాములు ఎండోక్రనాలజీ జనరల్ మెడిసిన్ పీజీ వైద్యులు వివిధ విభాగాల వైద్యులు ఈ సీఎంఈలో పాల్గొన్నారు.



భక్తుల సౌకర్యార్థం అహోబిలం నరసింహ స్వామి క్షేత్రంకు ఆటో వాహనం విరాళం



ఆళ్లగడ్డ ప్రతినిధి నవంబర్ 12, నంది పత్రిక ప్రముఖ పుణ్యక్షేత్రమైన అహోబిలంలో భక్తుల సౌకర్యార్థం యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా అధికారులు ఆటో వాహనాన్ని గురువారం విరాళంగా అందించారు. ఈ కార్యక్రమం ద్వారా బ్యాంక్ అధికారులు తమ సేవాభావాన్ని చాటుకున్నారు. అహోబిలం శ్రీ లక్ష్మీనరసింహ స్వామి వారి దర్శనానికి విచ్చేసే భక్తులకు మరింత సౌకర్యం కల్పించాలనే ఉద్దేశంతో ఈ వాహనాన్ని అందించడం అభినందనీయమని పలువురు అభినందించారు. ఈ కార్యక్రమంలో సిఇఒ మాదవన్, ఎ ఒ రంగరాజు, ప్రధాన అర్చకులు కిడాంబీ వేణుగోపాలన్, యూనియన్ బ్యాంక్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



అగ్నిప్రమాద బాధిత కుటుంబానికి ఆర్థిక చేయూత

సంఘటన స్థలాన్ని పరిశీలించిన మాజీ ఎమ్మెల్యే కాటసాని



కర్నూలు సిటీ నంది పత్రిక కల్లూరు అర్బన్ 34వ వార్డు కృష్ణానగర్‌లో కుట్టు మిషన్ల ద్వారా జీవనం సాగిస్తున్న అజయ్ కుమార్ కుటుంబం విద్యుత్ షార్ట్ సర్క్యూట్ కారణంగా తీవ్రంగా నష్టపోయింది. కుటుంబ సభ్యులు ఇంట్లో లేని సమయంలో జరిగిన అగ్ని ప్రమాదంలో వ్యాపారం కోసం కొనుగోలు చేసి ఉంచిన చీరలతోపాటు ఫ్రిడ్జ్, కుట్టు మిషన్లు, ఇతర విలువైన వస్తువులు పూర్తిగా కాలిపోయాయి. దీంతో ఆ కుటుంబ జీవనాధారం తీవ్రంగా దెబ్బతింది.ఈ విషయం తెలుసుకున్న మాజీ ఎమ్మెల్యే కాటసాని రామభూపాల్ రెడ్డి ఘటనాస్థలానికి చేరుకుని ప్రమాద వివరాలను తెలుసుకున్నారు. బాధిత కుటుంబాన్ని పరామర్శించి, వారికి ధైర్యం చెప్పి రూ 50 వేలు ఆర్థిక చేయూతనందించారు. ఈ కార్యక్రమంలో వైకాపా నాయకులు అచ్చిరెడ్డి, ఎద్దుల శివారెడ్డి, మాజీ కార్పొరేటర్ దండు లక్ష్మీకాంత్ రెడ్డి, వెంకట సాయికృష్ణ, ఇలియాస్ భాష, జగదీష్ వార్డు నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.₹12/11, 8:09 జూ.ఎ.రి బఎఱుశ్రీఖుతీఖుయిుంవనిష్ముతీ6235: పేదలకు వరం సీఎం సహాయనిది ముఖ్యమంత్రి సహాయనిధి పేదలకు వరంగా నిలుస్తోందని టిడిపి నంద్యాల జిల్లా అధ్యక్షురాలు పాణ్యం ఎమ్మెల్యే గౌరు చరిత రెడ్డి అన్నారు. పాణ్యం నియోజకవర్గశీ కల్లూరు అర్బన్ 22 వార్డ్ లలో 17 మంది లబ్ధిదారులకు మొత్తం రూ 10,40,806 లు సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను పాణ్యశీ ఎమ్మెల్యే, టీడీపీ నంద్యాల జిల్లా అధ్యక్షురాలు గౌరు చరిత రెడ్డి అందజేశారు ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ లు రెడ్డి గారి తిరుమలేశ్వర్ రెడ్డి, శైలజ, ఎన్ విద్యావతి, పేరపోగు చిన్న మారెన్న, పూల శంకరన్న, కడమంచి మహాలక్ష్మి, వార్డు నాయకులు పందిపాడు దేవేంద్రారెడ్డి శేఖర్ చౌదరి, ప్రభాకర్ యాదవ్ గుణంపల్లి శ్రీనివాస్ రెడ్డి మల్లికార్జున ఎన్ గోపి కృష్ణ, సీనియర్ నాయకులు ఎస్ పోలి రెడ్డి, వెంకటరామిరెడ్డి నాగిరెడ్డి వెంకటస్వామి తదితరులు పాల్గొన్నారు

మాజీ ఎమ్మెల్యే హఫీస్ ఖాన్ ను కలిసిన 15వ వార్డు కార్పొరేటర్ మాలిక సుమయ్య



కర్నూలు సిటీ నంది పత్రిక కర్నూలు మున్సిపల్ ఎన్నికల్లో విజయం సాధించిన 15వ వార్డు వైఎస్సార్‌సీపీ కార్పొరేటర్ మాలిక సుమయ్య కర్నూలు మాజీ ఎమ్మెల్యే ఎం.ఏ. హఫీజ్ ఖాన్ ని మర్యాదపూర్వకంగా కలిసి తన విజయానికి సహకరించినందుకు కృతజ్ఞతలు తెలిపారు.ఈ సందర్భంగా హఫీజ్ ఖాన్ మాలిక సుమయ్య కి అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ జలీల్ అహ్మద్ పలువురు వైఎస్సార్‌సీపీ నాయకులు పాల్గొన్నారు.

ఏకగ్రీవంగా సర్పంచ్‌గా అవకాశం కల్పిస్తే గ్రామాభివృద్ధికి రూ.30 లక్షల విరాళం...!

సర్పంచ్ అభ్యర్థి సాలిగారి కవిత



కడప నవంబర్ 12 (నంది పత్రిక రిపోర్టర్) తవ్వారిపల్లి గ్రామానికి చెందిన సాలిగారి రామప్రతాపరెడ్డి భార్య సాలిగారి కవిత ఒక కీలక ప్రకటన చేశారు.తనను గ్రామ సర్పంచ్‌గా ఏకగ్రీ వంగా ఎంపిక చేసి అవకా శం కల్పిస్తే, గ్రామాభివృద్ధి కోసం తన వంతుగా రూ.30 లక్షలు విరాళంగా అందిస్తానని ప్రకటిం చారు.గ్రామంలో ఇప్పటివ రకు సర్పంచ్ ఎన్నిక ఏకగ్రీవం కాలేదని, ఈసారి గ్రామ ప్రజలందరూ ఐక్యంగా ముందుకొచ్చి ఏకగ్రీవ నిర్ణయం తీసుకుంటే గ్రామాభివృద్ధికి మరింత తోడ్పడతానని తెలిపారు.గ్రామానికి సేవ చేయాలన్నదే తన ఆకాం క్షని, తనకు అవకాశం కల్పిస్తే తన భర్త సాలిగారి రామప్రతాపరెడ్డి ఆశయా లకు అనుగుణంగా తవ్వారిపల్లిని అభివృద్ధి పథంలో ముందుకు తీసుకెళ్లేందుకు కృషి చేస్తానని పేర్కొన్నారు.

రామలక్ష్మి పాప పుట్టినరోజు వేడుకలు



కడప నవంబర్ 12 (నంది పత్రిక రిపోర్టర్) బి ఎన్ ఆర్ టెక్నికల్ డ్రైవింగ్ స్కూల్ కరస్పాండెంట్ నాగేంద్ర కుమార్తె రామలక్ష్మి పాప పుట్టినరోజు వేడుకలు కుటుంబ సభ్యులు, బంధువులు, శ్రేయోభి లాషుల సమక్షంలో ఘనంగా జరిగాయి.ఈ సందర్భంగా పాపను కుటుంబ సభ్యులందరూ ఆశీర్వదించి, కేక్ కట్ చేసి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపారు. పాప ఆయు రారోగ్యాలతో, చదువులో ఉన్నత శిఖరాలను అధిరోహిం చాలని, భవిష్యత్తులో గొప్ప వ్యక్తిగా ఎదగాలని అందరుఆకాంక్షించారు.ఈ వేడుకల్లో తండ్రి నాగేంద్ర, తల్లి జ్యోతి, చెల్లెలి నిత్య, తమ్ముడు కార్తికేయ, మామ-అత్త ఏశబు - సారమ్మ, బావ ప్రేమ్ కుమార్ తో పాటు బంధువులు, మిత్రులు పాల్గొన్నారు.

సూర్యనారాయణ రెడ్డి వ్యాఖ్యలు హాస్యాస్పదం.. గోవింద్ రెడ్డిపై చిన్న మచ్చ కూడా లేదు: సింగమాల వెంకటేశ్వర్లు

బద్వేల్, నవంబర్ 12 (నంది పత్రిక):బద్వేల్ టీడీపీ ఇన్‌చార్జి సూర్యనారాయణ రెడ్డి చేసిన వ్యాఖ్యలు హాస్యాస్పదంగా ఉన్నాయని వైఎస్సార్‌సీపీ ఎస్సీ సెల్ జిల్లా అధ్యక్షుడు సింగమాల వెంకటేశ్వర్లు విమర్శించారు. బద్వేల్‌లో నిర్వహించిన ప్రెస్‌మీట్‌లో ఆయన మాట్లాడుతూ సూర్యనారాయణ రెడ్డికి, ఎమ్మెల్సీ డీసీ గోవింద్ రెడ్డికి నక్కకు నాగలోకానికి ఉన్నంత తేడా ఉందని వ్యాఖ్యానించారు.గోవింద్ రెడ్డి రాజకీయాల్లోకి వచ్చి 25 సంవత్సరాలు అవుతోందని, ఇంతవరకు ఆయనపై చిన్న మచ్చ కూడా లేదని పేర్కొన్నారు. మరోవైపు చైర్మన్, కౌన్సిలర్, జడ్పీటీసీ, ఎంపీటీసీల వద్ద డబ్బులు తీసుకున్నారంటూ మీ వర్గానికి చెందిన వారే చెబుతున్నారని ఆరోపించారు. ఈ విషయాలు ప్రస్తుతం కాకపోయినా భవిష్యత్తులో వెలుగులోకి వస్తాయని, కాలమే అన్నింటినీ నిర్ణయిస్తుందని వ్యాఖ్యానించారు. అలాగే పోలీసులు, ఎన్నికల అధికారులు కుమ్మక్కయ్యారంటూ ఆరోపించిన ఆయన, ఎన్నికల ప్రక్రియలో అధికారుల వ్యవహారశైలిపై పలు ప్రశ్నలు లేవనెత్తారు. ఈ సందర్భంగా సూర్యనారాయణ రెడ్డి వ్యాఖ్యలను ఆయన తీవ్రంగా ఖండించారు.



కృష్ణానగర్ లో ఓ ఇంటిలో షార్ట్ సర్క్యూట్తో అగ్నిప్రమాదం

బాధిత కుటుంబానికి ఆర్థిక చేయూత

కాలి బూడిదైన ఇంటిని పరిశీలించిన టిడిపి సీనియర్ నాయకులు గౌరు వెంకటరెడ్డి



కర్నూలు సిటీ నంది పత్రిక కల్లూరు అర్బన్ 34 వార్డు కృష్ణానగర్ నందు చీరల వ్యాపారం చేసుకుంటూ జీవనం సాగిస్తున్న అజయ్ ఇంటిలో విద్యుత్ షార్ట్ సర్క్యూట్ జరిగింది. కుటుంబ సభ్యులు ఇంట్లో లేని సమయంలో విద్యుత్ షార్ట్ సర్క్యూట్ వల్ల ఇల్లంతా మంటలు చెలరేగి విలువైన వస్తువులు, వ్యాపార నిమిత్తమై తెచ్చుకున్న చీరలు కాలిపోయి తీవ్ర నష్టం జరిగింది. సమాచారం తెలుసుకున్న టీడీపీ సీనియర్ నాయకులు నందికొట్కూరు ఇన్చార్జి గౌరు వెంకట రెడ్డి విద్యుత్ షార్ట్ సర్క్యూట్ వల్ల పూర్తిగా దగ్ధమైన ఇంటిని పరిశీలించి కుటుంబ సభ్యులను పరామర్శించారు. బాధిత కుటుంబానికి ఆర్థిక సహాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు బ్రాహ్మణ పల్లె నాగిరెడ్డి, విశ్వం, చరణ్ కుమార్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు

పేదలకు వరం సీఎం సహాయనిది

లబ్ధిదారులకు చెక్కులు పంపిణీ చేసిన ఎమ్మెల్యే గౌరు చరిత రెడ్డి



కర్నూలు సిటీ నంది పత్రిక ముఖ్యమంత్రి సహాయనిధి పేదలకు వరంగా నిలుస్తోందని టిడిపి నంద్యాల జిల్లా అధ్యక్షురాలు పాణ్యం ఎమ్మెల్యే గౌరు చరిత రెడ్డి అన్నారు. పాణ్యం నియోజకవర్గశీ కల్లూరు అర్బన్ 22 వార్డ్ లలో 17 మంది లబ్ధిదారులకు మొత్తం రూ 10,40,806 లు సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను పాణ్యశీ ఎమ్మెల్యే, టీడీపీ నంద్యాల జిల్లా అధ్యక్షురాలు గౌరు చరిత రెడ్డి అందజేశారు ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ లు రెడ్డి గారి తిరుమలేశ్వర్ రెడ్డి, శైలజ, ఎన్ విద్యావతి, పేరపోగు చిన్న మారెన్న, పూల శంకరన్న, కడమంచి మహాలక్ష్మి, వార్డు నాయకులు పందిపాడు దేవేంద్రారెడ్డి శేఖర్ చౌదరి, ప్రభాకర్ యాదవ్ గుణంపల్లి శ్రీనివాస్ రెడ్డి మల్లికార్జున ఎన్ గోపి కృష్ణ, సీనియర్ నాయకులు ఎస్ పోలి రెడ్డి, వెంకటరామిరెడ్డి నాగిరెడ్డి వెంకటస్వామి తదితరులు పాల్గొన్నారు



పంచాయితీ ఎన్నికలలో నాయకులు కార్యకర్తలు సమన్వయంతో ముందుకు సాగండి

దిశా నిర్దేశం చేసిన ఎమ్మెల్యే గౌరు చరిత రెడ్డి, సీనియర్ నాయకులు గౌరు వెంకటరెడ్డి

కర్నూలు సిటీ నంది పత్రిక గ్రామాలలో త్వరలో జరగబోయే సర్పంచ్ ఎన్నికలలో నాయకులు కార్యకర్తలు సమన్వయంతో ముందుకు సాగాలని పాణ్యం ఎమ్మెల్యే, టిడిపి నంద్యాల జిల్లా అధ్యక్షురాలు గౌరు చరిత రెడ్డి సీనియర్ నాయకులు నందికొట్కూరు ఇన్చార్జి గౌరు వెంకటరెడ్డి అన్నారు. పంచాయతీ ఎన్నికల నేపథ్యంలో కల్లూరు మండల పరిధిలోని అన్ని గ్రామాలకు చెందిన తెలుగుదేశం పార్టీ నాయకులతో మాధవి నగర్ ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ప్రత్యేక సమావేశం నిర్వహించారు ఈ సమావేశంలో పాణ్యం ఎమ్మెల్యే, టీడీపీ నంద్యాల జిల్లా అధ్యక్షురాలు గౌరు చరిత రెడ్డి, టీడీపీ సీనియర్ నాయకులు గౌరు వెంకట రెడ్డి పాల్గొని నాయకులతో ఎన్నికల సన్నద్ధత, గ్రామాల వారీగా పార్టీ పరిస్థితులు, అనుసరించాల్సిన కార్యాచరణపై చర్చించారు. గ్రామ స్థాయి నాయకులు, కార్యకర్తల సమన్వయంతో ఎన్నికల ప్రక్రియలో ముందుకు సాగేందుకు తీసుకోవాల్సిన చర్యలపై దిశానిర్దేశం చేశారు. కార్యక్రమంలో అన్ని గ్రామాల నాయకులు ముఖ్య కార్యకర్తలు పాల్గొన్నారు.



Printed and published by M.Mahesh babu on behaly of m/s mahesh publications #2-189, journalist colony, lakshmi narasimha swamy temple back side, Pulivendula Town, Y.S.R Kadapa District, Andhra Pradesh -PinCode:-516390, GST No:-37ACDFM5465G1Z1 EDITOR; Mahesh Babu RNI No:- APTEL/26/A6827 Phone No 9849499960,9059696959 Email id: Nandi patrika @gmail.com

మాతృ, శిశు మరణాల నివారణలో నిర్లక్ష్యం వహించే వైద్యులపై కలెక్టర్ ఆగ్రహం

జన్మనిస్తూ తల్లి, జన్మిస్తూ శిశువు మరణించకూడదు

జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి



భీమవరం బ్యూరో చీఫ్ నవంబర్ 12 నంది పత్రిక జిల్లాలో మాతృ, శిశు మరణాలను సంపూర్ణంగా నివారించడమే లక్ష్యంగా సంబంధిత శాఖల అధికారులు సమన్వయంతో, బాధ్యతాయుతంగా పనిచేయాలని జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి ఆదేశించారు.గురువారం జిల్లా కలెక్టరేట్‌లోని వశిష్ట సమావేశ మందిరంలో జిల్లా కలెక్టర్ అధ్యక్షతన వైద్య ఆరోగ్య శాఖ ఆధ్వర్యంలో జూలై, ఆగస్టు, నెలల్లో సంభవించిన మాతృ, శిశు మరణాలపై సంబంధిత కమిటీ సభ్యులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లాలో సంభవించిన మాతృ, శిశు మరణాలకు గల కారణాలు, భవిష్యత్తులో ఇటువంటి ఘటనలు పునరావృతం కాకుండా తీసుకోవాల్సిన నివారణ చర్యలపై సమగ్రంగా సమీక్షించారు.

ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ మాతృ శిశు మరణాల నివారణలో నిర్లక్ష్యం వహించే వైద్యులు పట్ల ఆమె ఆగ్రహం వ్యక్తం చేశారు.

జన్మనిస్తూ తల్లి, జన్మిస్తూ శిశువు మరణించకూడదని అన్నారు

వైద్యరంగంలో ఆధునిక సాంకేతిక పరిజ్ఞానం, మెరుగైన వైద్య సదుపాయాలు అందుబాటులో ఉన్న ప్రస్తుత పరిస్థితుల్లో మాతృ, శిశు మరణాలు సంభవించడం విచారకరమన్నారు. ప్రతి తల్లి, ప్రతి శిశువు ఆరోగ్యంగా ఉండేలా వైద్యులు, వైద్య సిబ్బంది ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని సూచించారు.

గర్భం దాల్చిన నాటి నుంచి ప్రసవం జరిగే వరకు గర్భిణులకు క్రమం తప్పకుండా వైద్య పరీక్షలు నిర్వహించాలని, అవసరమైన మందులు అందిస్తూ వారి ఆరోగ్య పరిస్థితిని నిరంతరం పర్యవేక్షించాలని ఆదేశించారు. అధిక రక్తపోటు, రక్తహీనత తదితర ఆరోగ్య సమస్యలను ముందుగానే గుర్తించి తగిన వైద్యం అందించాలన్నారు. ప్రసవానంతరం కూడా తల్లి, శిశువు ఆరోగ్యంపై ప్రత్యేక శ్రద్ధ వహిస్తూ నిరంతరం పర్యవేక్షించాలని తెలిపారు.అత్యవసర వైద్య కేసుల పట్ల ఏమాత్రం నిర్లక్ష్యం వహించకూడదని కలెక్టర్ స్పష్టం చేశారు. ప్రమాదకర పరిస్థితుల్లో ఉన్న గర్భిణులను గుర్తించిన వెంటనే మెరుగైన వైద్యం అందించేందుకు చర్యలు తీసుకోవాలని, అవసరమైతే ఉన్నత స్థాయి వైద్య సదుపాయాలు కలిగిన ఆసుపత్రులకు సకాలంలో తరలించాలని ఆదేశించారు. రిఫరల్ కేసుల్లో ఎలాంటి జాప్యం జరగకుండా వైద్యులు, సిబ్బంది అప్రమత్తంగా వ్యవహరించాలని సూచించారు.మాతృ, శిశు మరణాలు సంభవించిన ఆసుపత్రులకు చెందిన వైద్యులు, సిబ్బందిని కమిటీ సమక్షంలో ప్రశ్నించి, ఆయా ఘటనలకు సంబంధించిన వివరాలను కలెక్టర్ తెలుసుకున్నారు. మరణాలకు దారితీసిన పరిస్థితులు, వైద్యపరమైన లోపాలు, అందించిన చికిత్స, భవిష్యత్తులో ఇటువంటి ఘటనలు జరగకుండా చేపట్టాల్సిన చర్యలపై క్షుణ్ణంగా పరిశీలించారు. ప్రతి కేసును సమగ్రంగా విశ్లేషించి, గుర్తించిన లోపాలను తక్షణమే సరిదిద్దుకోవాలని వైద్యాధికారులను ఆదేశించారు. మాతృ, శిశు మరణాల పట్ల నిర్లక్ష్యం వహించే వైద్యులు, సిబ్బందిపై బాధ్యత నిర్ణయించి తగిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.గర్భిణులు, బాలింతలకు సకాలంలో నాణ్యమైన వైద్య సేవలు అందేలా ప్రభుత్వ, ప్రైవేట్ ఆసుపత్రులు సమన్వయంతో పనిచేయాలని కలెక్టర్ సూచించారు. క్షేత్రస్థాయిలో ఆశా కార్యకర్తలు, ఏఎన్ఎంలు, అంగన్‌వాడీ కార్యకర్తలు గర్భిణుల ఆరోగ్య పరిస్థితిని నిరంతరం పర్యవేక్షిస్తూ, ప్రమాదకర లక్షణాలు కనిపించిన వెంటనే సంబంధిత వైద్య సిబ్బందికి సమాచారం అందించాలని తెలిపారు.మాతృ, శిశు మరణాల నివారణకు ప్రతి ఒక్కరూ బాధ్యతాయుతంగా పనిచేయాలని, జిల్లాలో ఒక్క మాతృ మరణం, ఒక్క శిశు మరణం కూడా సంభవించకుండా సమష్టి కృషి చేయాలని కలెక్టర్ పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ ఎం. రాంబాబు, డీసీహెచ్ఎస్ డాక్టర్ పి. సూర్యనారాయణ, చిన్నపిల్లల వైద్య నిపుణురాలు డాక్టర్ జి. మౌనిక, గైనకాలజిస్టులు డాక్టర్ మాధవి కళ్యాణి, డాక్టర్ ఐ. లక్ష్మి, డాక్టర్ కీర్తి, ప్రైవేట్ ఆసుపత్రుల వైద్యులు, ప్రభుత్వ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల వైద్యులు, ఆశా కార్యకర్తలు, ఏఎన్ఎంలు, అంగన్‌వాడీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించిన జిల్లా జాయింట్ కలెక్టర్ కె.ఆర్. కల్పశ్రీ

పంట నష్టాల నమోదు ప్రక్రియను పరిశీలించి రైతులతో మాట్లాడిన జాయింట్ కలెక్టర్ కె ఆర్ కల్ప శ్రీ



తాడేపల్లిగూడెం బ్యూరో చీఫ్ నవంబర్ 12 నంది పత్రికతాడేపల్లిగూడెం మండలం కుంచనపల్లి గ్రామంలో ఖరీఫ్ 202627 సీజన్‌కు సంబంధించి ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని జిల్లా జాయింట్ కలెక్టర్ కె.ఆర్. కల్పశ్రీ గురువారం ప్రారంభించారు. ఈ సందర్భంగా జాయింట్ కలెక్టర్ ధాన్యం కొనుగోలు కేంద్రంలో రైతులకు కల్పించిన సౌకర్యాలను పరిశీలించారు. రైతులు తమ ధాన్యాన్ని ప్రభుత్వ కొనుగోలు కేంద్రాల ద్వారా విక్రయించి, మద్దతు ధర పొందేలా అధికారులు అవసరమైన చర్యలు తీసుకోవాలని సూచించారు.అనంతరం ఇటీవల కురిసిన భారీ వర్షాలు, వరదల కారణంగా దెబ్బతిన్న పంట పొలాల్లో పంట నష్టం అంచనా వేసి నమోదు చేస్తున్న ప్రక్రియను జాయింట్ కలెక్టర్ పరిశీలించారు. పంట నష్టాల వివరాలను క్షేత్రస్థాయిలో సమగ్రంగా నమోదు చేయాలని, అర్హులైన రైతులకు ప్రభుత్వ నిబంధనల మేరకు న్యాయం జరిగేలా చూడాలని అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో తాడేపల్లిగూడెం ఆర్డీఓ సూర్యారావు, వ్యవసాయ శాఖ జాయింట్ డైరెక్టర్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు

గర్భస్థ శిశు లింగ నిర్ధారణ పరీక్షలను పూర్తిస్థాయిలో అరికట్టాలి

పీసీ అండ్ పీ ఎన్ డీ టీ చట్టాన్ని పటిష్టంగా అమలు చేయాలి

జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి



భీమవరం బ్యూరో చీఫ్ నవంబర్ 12 నంది పత్రికగురువారం జిల్లా కలెక్టరేట్ వశిష్ట కాన్ఫరెన్స్ సమావేశ మందిరంలో పీసీ అండ్ పీఎన్‌డీటీ చట్టం అమలుపై జిల్లా స్థాయి మల్టీ మెంబర్ అప్రాప్రియేట్ అథారిటీ కమిటీ సమావేశం నిర్వహించారు.

ఈ సమావేశానికి జిల్లా కలెక్టర్ అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా జిల్లాలో పీసీ అండ్ పీ ఎన్ డీ టీ చట్టం అమలు తీరుపై సమీక్షించారు. స్కానింగ్ కేంద్రాల నిర్వహణ, నిబంధనల అమలు, గర్భస్థ శిశువు లింగ నిర్ధారణ పరీక్షల నివారణకు తీసుకుంటున్న చర్యలను సంబంధిత అధికారులు అడిగి తెలుసుకున్నారు,ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఆడ శిశువుల పట్ల వివక్షకు తావులేకుండా గర్భధారణకు ముందు, గర్భధారణ అనంతరం లింగ ఎంపిక పరీక్షలను నిషేధిస్తూ, గర్భస్థ శిశువు లింగ నిర్ధారణ పరీక్షలు నిర్వహించకుండా చట్టం పరమైన చర్యలు తీసుకోవాలని అన్నారు. నిబంధనలకు విరుద్ధంగా వ్యవహరించే స్కానింగ్ కేంద్రాలపై చట్టప్రకారం చర్యలు తీసుకోవడం జరుగుతుందని హెచ్చరించారు. ఈ సమావేశంలో జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి, ఎం రవిబాబు, డాక్టర్ హాయ్ లక్ష్మి, సీఐ మురళీకృష్ణ, డిప్యూటీ డెమో ఏ వి వి రాజా ఆక్కులు, సంబంధిత శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.



ఎమ్మెల్యే భూమా అఖిల ప్రియ సమక్షంలో తెలుగుదేశం పార్టీలో చేరికలు



ఆళ్లగడ్డ ప్రతినిధి నవంబర్ 12, నంది పత్రిక దొర్నిపాడు మండలం గోవిందిన్నె గ్రామానికి చెందిన 10 కుటుంబాలు, చాగలమర్రి మండలం చిన్న వంగలి గ్రామానికి చెందిన 15 కుటుంబాలు వైసీపీని వీడి ఎమ్మెల్యే భూమా అఖిలప్రియ, యువ నాయకుడు భూమా జగత్ విఖ్యాత్ రెడ్డి సమక్షంలో తెలుగుదేశం పార్టీలో చేరారు. దొర్నిపాడుకు చెందిన కమలషా గారి పెద్ద గౌస్, కె. చిన్న గౌస్, కె. అజీమ్ బాషా, కె. కరీముల్లా, చిన్నకరీముల్లా, మద్దిలేటి, జమాల్ బాషా, చాకలి బోగేశం లతో పాటు 10 కుటుంబాల వారికి, చిన్నవంగలి కి చెందిన చింతమల్ల కాసిం పీరా, పరుగు రాళ్లపల్లె పిరాన్ సాహెబ్, కమల్, గఫూర్, చిన్న బికారి సాహెబ్, జంగాలపల్లె హుస్సేన్ వలి, జంగాలపల్లె అబ్దుల్, చింతమల్ల మస్తాన్, డోజర్ భాష, సుబ్బయ్య పల్లె మస్తాన్, టైలర్ మా భాష, చిన్న అల్లా బకాష్, కరిముల్లా లతో పాటు 15 కుటుంబాల వారికి ఎమ్మెల్యే భూమా అఖిల ప్రియ కండువా వేసి పార్టీలోకి ఆహ్వానించారు.





భూముల సమస్యలపై క్షేత్రస్థాయిలో పరిశీలన

జిల్లా జాయింట్ కలెక్టర్ కె.ఆర్ కల్పశ్రీ



భీమవరం బ్యూరో చీఫ్ నవంబర్ 12 నంది పత్రిక అత్తిలి మండలం గుమ్మంపాడు గ్రామంలో నిషేధిత జాబితాలో (22-ఏ) చేర్చిన గ్రామకంఠం భూముల సమస్యపై జిల్లా జాయింట్ కలెక్టర్ కె.ఆర్. కల్పశ్రీ గురువారం క్షేత్రస్థాయిలో పరిశీలన చేశారు.ఈ సందర్భంగా ఆర్డీవో, డ్వామా, ఇరిగేషన్, గ్రామీణ నీటి సరఫరా, పంచాయతీరాజ్, దేవాదాయ శాఖల అధికారులతో కలిసి సంబంధిత భూములను పరిశీలించారు.గ్రామకంఠం భూములను నిషేధిత జాబితాలో చేర్చడానికి గల కారణాలు, భూముల వాస్తవ పరిస్థితులు, సంబంధిత రికార్డులను క్షేత్రస్థాయిలో పరిశీలించారు. అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పనిచేస్తూ, సంబంధిత రికార్డులను క్షుణ్ణంగా పరిశీలించి సమస్య పరిష్కారానికి అవసరమైన చర్యలు తీసుకోవాలని జాయింట్ కలెక్టర్ అధికారులు ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఆర్డిఓ సూర్యారావు, డ్వామా పిడి డా.కె సి హెచ్ అప్పారావు, తహసిల్దార్ , ఎంపీడీవో,సంబంధిత శాఖల అధికారులు పాల్గొన్నారు.

స్థానిక సంస్థల ఎన్నికలు పారదర్శకంగా, ప్రశాంత వాతావరణంలో నిర్వహించేందుకు పటిష్టమైన ముందస్తు ఏర్పాట్లు చేపట్టాలి.



జిల్లా కలెక్టర్లు, ఎస్పీలు సమన్వయంతో పనిచేయాలి.

రాష్ట్ర ఎన్నికల సంఘం కమిషనర్ అనిల్ చంద్ర పునేఠా.

భీమవరం, బ్యూరో చీఫ్ నవంబర్, 12 నంది పత్రిక స్థానిక సంస్థల ఎన్నికలను పూర్తి పారదర్శకంగా, నిష్పక్షపాతంగా, ప్రశాంత వాతావరణంలో నిర్వహించేందుకు అన్ని జిల్లాల కలెక్టర్లు, జిల్లా పోలీసు సూపరింటెండెంట్లు సమన్వయంతో పనిచేస్తూ పటిష్టమైన ముందస్తు చర్యలు చేపట్టాలని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఎన్నికల సంఘం కమిషనర్ అనిల్ చంద్ర పునేఠా ఆదేశించారు.అమరావతి సచివాలయం నుంచి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఎన్నికల సంఘం కమిషనర్ అనిల్ చంద్ర పునేఠా అన్ని జిల్లాల కలెక్టర్లు, జిల్లా పోలీస్ సూపర్డెంట్లు, మున్సిపల్ కమిషనర్లు, జిల్లా పంచాయతీ అధికారులతో స్థానిక సంస్థల ఎన్నికల నిర్వహణపై నిర్వహించిన వీడియో కాన్ఫరెన్స్ లో గురువారం కలెక్టరేట్ వీడియో కాన్ఫరెన్స్ హాలు నుంచి జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి, జిల్లా జాయింట్ కలెక్టర్ కె.ఆర్ కల్పశ్రీ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఎన్నికల సంఘం కమిషనర్ మాట్లాడుతూ స్థానిక సంస్థల ఎన్నికలలో భాగంగా పంచాయితీ ఎన్నికలు, మున్సిపల్ ఎన్నికలు నిర్వహించు జిల్లాలలో ఆయా జిల్లా కలెక్టర్లు, జిల్లా పోలీస్ సూపరింటెండెంట్లు ఎన్నికల నిర్వహణ పారదర్శకంగా, ప్రశాంత వాతావరణంలో నిర్వహించేలా అన్ని ముందస్తు చర్యలు తీసుకోవాలని తెలిపారు. జిల్లాలో పంచాయతీ ఎన్నికలకు మూడు విడతలుగా నోటిఫికేషన్ జారీ చేయడం జరిగిందన్నారు. మొదటి విడత నోటిఫికేషన్ నవంబర్ 13వ తేదీ, రెండవ విడత నవంబర్ 16వ తేదీ, మూడవ విడత నవంబర్ 19వ తేదీ విడుదల చేయటం జరిగిందన్నారు.మూడు విడతలుగా నామినేషన్ స్వీకరించడం జరుగుతుందని అన్నారు. మొదటి విడత నవంబర్, 15వ తేదీ, రెండవ విడత నవంబర్ 18 వ తేదీ, మూడవ విడత నవంబర్ 21వ తేదీన అభ్యర్థులు నామినేషన్లు దాఖలు చేయవచ్చని తెలిపారు.

పోలింగ్ అండ్ కౌంటింగ్ ఎన్నికల షెడ్యూల్ వివరాలు:

మొదటి విడత: నవంబర్ 26, 2026.

రెండవ విడత: నవంబర్ 29, 2026.

మూడవ విడత: డిసెంబర్ 02, 2026.

పోలింగ్ ప్రక్రియ ఉదయం 7 గంటల నుంచి మధ్యాహ్నం 1 గంట వరకు నిర్వహించబడుతుందని, పోలింగ్ ముగిసిన అనంతరం నిబంధనల ప్రకారం ఓట్ల లెక్కింపు చేపట్టేందుకు అవసరమైన ఏర్పాట్లు చేయాలని తెలిపారు.ఎన్నికల నిర్వహణకు అవసరమైన సిబ్బంది సమీకరణపై ప్రత్యేక దృష్టి సారించాలని తెలిపారు. జిల్లా నుంచి జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి మాట్లాడుతూ జిల్లాలో పంచాయతీ ఎన్నికల నిర్వహణకు అన్ని ముందస్తు చర్యలు తీసుకోవడం జరుగుతున్నదని తెలిపారు. ఎన్నికలు మూడు విడతలుగా నిర్వహించనున్నందున ఎన్నికల నిర్వహణకు అవసరమైన సిబ్బంది సమీకరణపై ప్రత్యేక దృష్టి సారించటం జరిగిందని ఎన్నికల కమిషన్ కు తెలిపారు. ఎన్నికల సమయంలో శాంతిభద్రతల పరిరక్షణ, పోలింగ్ కేంద్రాల వద్ద అవసరమైన భద్రతా ఏర్పాట్లు, సిబ్బంది విధుల నిర్వహణ, ఎన్నికల సామగ్రి పంపిణీ, రవాణా, పోలింగ్ అనంతరం కౌంటింగ్ ఏర్పాట్లు వంటి అన్ని అంశాలపై సంబంధిత శాఖల అధికారులు సమన్వయంతో ముందస్తు కార్యాచరణ సిద్ధం చేయాలని తెలియజేయడం జరిగిందని

ఎన్నికల కమిషనర్ కు తెలిపారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఎన్నికల సంఘం విడుదల చేసిన మునిసిపల్ ఎన్నికల నోటిఫికేషన్ 14 నవంబర్, 2026. ఈ తేదీ నుండి అభ్యర్థులు ఉదయం 11:00 నుండి మధ్యాహ్నం 3:00 గంటల వరకు నామినేషన్లు దాఖలు చేయవచ్చు. నామినేషన్ల స్వీకరణకు చివరి తేదీ 16 నవంబర్, 2026 మధ్యాహ్నం 3:00 గంటల వరకు.పోలింగ్ 26 నవంబర్, 2026 ఉదయం 7:00 నుండి సాయంత్రం 5:00 గంటల వరకు. ఓట్ల లెక్కింపు ప్రక్రియ 30 నవంబర్, 2026 ఉదయం 8:00 గంటల నుండి నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. జిల్లాలోని తాడేపల్లిగూడెం, తణుకు, పాలకొల్లు, భీమవరం మున్సిపాలిటీలకు ఈ నోటిఫికేషన్ అమలు కానున్నందున ఎన్నికలకు అన్ని ముందస్తు చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. వీడియో కాన్ఫరెన్స్ లో జిల్లా జాయింట్ కలెక్టర్ కె ఆర్ కల్ప శ్రీ, డిఆర్ఓ పీ. గ్లోరీ, జిల్లా పంచాయతీ అధికారి పి. విజయ భాస్కర్, తణుకు, తాడేపల్లిగూడెం, పాలకొల్లు, భీమవరం మున్సిపల్ కమిషనర్లు తదితరులు పాల్గొన్నారు.

నిమోనియా నివారణపై ప్రజల్లో విస్తృత అవగాహన కల్పించాలి

అవగాహన గోడ పత్రికను ఆవిష్కరించిన

జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి

భీమవరం బ్యూరో చీఫ్ నవంబర్ 12 నంది పత్రిక నిమోనియా నివారణపై ప్రజల్లో విస్తృత అవగాహన కల్పించేందుకు వైద్య, ఆరోగ్య శాఖ ఆధ్వర్యంలో ప్రత్యేక అవగాహన కార్యక్రమాలను నిర్వహించాలని జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి సంబంధిత అధికారులను ఆదేశించారు.2026 నవంబరు 12వ తేదీ నుంచి 2027 ఫిబ్రవరి 28వ తేదీ వరకు నిర్వహించనున్న నిమోనియా నివారణ అవగాహన కార్యక్రమాలకు సంబంధించిన గోడ పత్రికను గురువారం జిల్లా కలెక్టరేట్ వశిష్ట సమావేశ మందిరంలో జిల్లా కలెక్టర్ ఆవిష్కరించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి, మాట్లాడుతూ నిమోనియా నివారణతో బాల్యానికి భరోసా కల్పించవచ్చని అన్నారు. చిన్నపిల్లలను నిమోనియా బారిన పడకుండా కాపాడేందుకు తల్లిదండ్రులు తగిన జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు.శిశువు జన్మించినప్పటి నుంచి ఆరు నెలల వయస్సు పూర్తయ్యే వరకు తల్లిపాలను మాత్రమే అందించాలని, ఆరు నెలల అనంతరం తల్లిపాలతో పాటు వయస్సుకు తగిన పౌష్టికాహారాన్ని అందించాలని తెలిపారు. పిల్లలకు పరిశుభ్రమైన, ఆరోగ్యకరమైన వాతావరణాన్ని కల్పించాలని, ఇంటి పరిసరాల్లో మరియు గృహాల లోపల పొగ, దుమ్ము వంటి కాలుష్య కారకాలు లేకుండా జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు.పిల్లల్లో జలుబు, దగ్గు, జ్వరం, వేగంగా శ్వాస తీసుకోవడం, శ్వాస తీసుకోవడంలో ఇబ్బంది వంటి లక్షణాలు కనిపించినప్పుడు నిర్లక్ష్యం చేయకుండా వెంటనే సమీపంలోని ప్రభుత్వ ఆసుపత్రికి తీసుకెళ్లి వైద్యులను సంప్రదించాలని సూచించారు. చలిగాలుల ప్రభావం నుంచి పిల్లలను రక్షించేందుకు తగిన వెచ్చని దుస్తులు ధరింపజేయాలని తెలిపారు.నిమోనియా వ్యాధి లక్షణాలు, నివారణ చర్యలు, తీసుకోవాల్సిన జాగ్రత్తలపై గ్రామీణ, పట్టణ ప్రాంతాల్లో ప్రజలకు అవగాహన కల్పించేలా విస్తృత ప్రచార కార్యక్రమాలు నిర్వహించాలని వైద్య, ఆరోగ్య శాఖ అధికారులను కలెక్టర్ ఆదేశించారు. అంగన్‌వాడీ కేంద్రాలు, ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల ద్వారా తల్లిదండ్రులకు అవగాహన కల్పించాలని జిల్లా కలెక్టర్ సూచించారు.ఈ కార్యక్రమంలో జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ ఎం. రవిబాబు, డాక్టర్ దేవసుధాలక్ష్మి, వైద్యులు, వైద్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

ఆళ్లగడ్డ కూటమి విజయంతో రాష్ట్రానికి ఆదర్శం





ఎమ్మెల్యే భూమా అఖిలప్రియ

స్థానిక సంస్థల ఎన్నికల్లో విజయం ఆదర్శం

ఎమ్మెల్యే భూమా అఖిల ప్రియ

ఆళ్లగడ్డ ప్రతినిధి నవంబర్ 12, నంది పత్రిక ఆళ్లగడ్డ నియోజకవర్గంలో స్థానిక సంస్థల ఎన్నికలలో కూటమి ఘన విజయం రాష్ట్రం లోనే ఆళ్లగడ్డ ఆదర్శమని ఎమ్మెల్యే భూమా అఖిల ప్రియ తెలిపారు. గురువారం మున్సిపల్, ఎంపిటిసి, జెడ్పిటిసి ఎన్నికల్లో విజయం సాధించిన వారికి సన్మాన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఆళ్లగడ్డ మున్సిపాలిటీలో 32 వార్డు లలో 24 వార్డులను కూటమి గెలుచుకోవడంతో పాటు చైర్మెన్, వైస్ చైర్మెన్ పదవులకు కూడా కైవసం చేసుకుందన్నారు. అలాగే ఆరు మండలాలలో 71 ఎంపిటిసి స్థానాలకు గాను 46 స్థానాలను కూటమి గెలుచుకుందని, ఆరు జెడ్పిటిసి లను టిడిపి కైవశం చేసుకుందన్నారు. ఆరు మండలాల్లో ఎంపిపి పదవులు కూటమికి దక్కడం కార్యకర్తల కృషికి నిదర్శనం అన్నారు. ఇటీవల ఎన్నికల ఫలితాల ప్రకారం నియోజకవర్గంలో టిడిపి 42 జనసేన 4 వైసీపీ 25 ఎంపీటీసీ స్థానాలు గెలుచుకున్నారు కూటమి ఇంతటి ఘన విజయం సాధించడం ప్రజల విశ్వాసనికి నిదర్శనమని తెలిపారు. అలాగే ఆళ్లగడ్డ అంటే గొడవలకు మారుపేరు అనే అభిప్రాయాన్ని ఈ ఎన్నికలు పూర్తిగా మార్చేషాయని, ఇదే అభిప్రాయాన్ని సర్పంచి ఎన్నికలలో కూడా నిలపాలని ఆమె తెలిపారు. గ్రామాల్లో చేపడుతున్న అభివృద్ధి కార్యక్రమాలు సంక్షేమ పథకాలు అమలుపై ప్రజల్లో విశ్వాసం పెరగడం వల్లే ఈ ఫలితాలు వచ్చాయని పేర్కొన్నారు భవిష్యత్తులో కూడా ప్రజల నమ్మకాన్ని నిలబెట్టేలా మరింత బాధ్యతతో పని చేయాలని ఎన్నికైన ప్రజాప్రతినిధులకు సూచించారు రాజకీయాల్లో మహిళలకు అధిక అవకాశాలు కల్పించిన ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు మంత్రి నారా లోకేష్ కు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు మహిళా ప్రజాప్రతినిధులు కుటుంబ సభ్యుల సహకారంతో ప్రజలకు మరింత చేరువై సేవ లందించాలని సూచించారు ప్రతినెల మండల పరిషత్ మున్సిపల్ కౌన్సిల్ సమావేశం నిర్వహించి ప్రజా సమస్యలను చర్చించి వాటి పరిష్కరించాలని అభివృద్ధి పనుల పై నిరంతరం దృష్టి సారించాలని అనుకోరారు ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేర్చడం ద్వారా భవిష్యత్తులో మరింత విశ్వాసం పొందగలమని పేర్కొన్నారు ప్రజల సమస్యలను ఓపిగ్గా విని కూటం ప్రభుత్వము ప్రతిష్టకు భంగం కలగకుండా ప్రతి నాయకుడు బాధ్యతాయుతంగా పనిచేయాలని ఎమ్మెల్యే భూమా అఖిలప్రియ పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ వైస్ చైర్మన్ కౌన్సిల్ సభ్యులు జడ్పీటీసీలు ఎంపీటీసీలు టిడిపి నాయకులు తదితరులు పాల్గొన్నారు.





స్పీడ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్‌కు కియా యూనిట్ ఓ మంచి ఉదాహరణ: సీఎం చంద్రబాబు







అమరావతిని బ్లూగ్రీన్ సిటీగా నిర్మిస్తున్నాం.. పారిశ్రామికవేత్తలు రెండో నివాసంగా మార్చుకోవాలి

తిరుపతిని గ్లోబల్ సెమీకండక్టర్ చిప్ డిజైన్ క్యాపిటల్‌గా తీర్చిదిద్దుతాం

అభి మీడియా డిజిటల్ న్యూస్ ‌, సీఐఐ భాగస్వామ్య సదస్సు ప్రత్యేక కథనం

విశాఖపట్నం బ్యూరో చీఫ్ నవంబర్ 12 నంది పత్రిక ఆంధ్రప్రదేశ్‌లో అమలు చేస్తున్న స్పీడ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్ విధానానికి కియా కార్ల తయారీ యూనిట్ ఓ మంచి ఉదాహరణ అని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అన్నారు. విశాఖపట్నంలో జరుగుతున్న 31వ సీఐఐ భాగస్వామ్య సదస్సులో ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో పరిశ్రమలకు వేగంగా అనుమతులు మంజూరు చేయడంతోపాటు అవసరమైన భూమిని కేటాయిస్తున్నామని వివరించారు. ఆమ్మా డిఫెన్స్ ప్రాజెక్టుకు కేవలం 36 రోజుల్లోనే అనుమతులు ఇచ్చి భూమి కేటాయించామని, ఎల్జీ ఎలక్ట్రానిక్స్ సంస్థ కూడా కేవలం 19 నెలల్లోనే ఉత్పత్తి ప్రారంభించేందుకు సిద్ధంగా ఉందని తెలిపారు. పరిశ్రమల స్థాపనలో అనుమతుల మంజూరుకు సంబంధించి ఏపీ అనుసరిస్తున్న వేగానికి ఇవి నిదర్శనమని పేర్కొన్నారు.

బ్లూగ్రీన్ సిటీగా అమరావతి అమరావతి రాజధానిని బ్లూగ్రీన్ సిటీగా అభివృద్ధి చేస్తున్నామని చంద్రబాబు తెలిపారు. ఆధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని వినియోగిస్తూ ఐకానిక్ భవనాలతో ప్రపంచస్థాయి నగరంగా నిర్మిస్తున్నామని చెప్పారు. పారిశ్రామికవేత్తలు అమరావతిని తమ రెండో నివాసంగా మార్చుకోవాలని కోరారు.

లాజిస్టిక్స్‌కు ఏపీ అనుకూలం

రాష్ట్రంలో ప్రస్తుతం ఆరు ఆపరేషనల్ పోర్టులు, విమానాశ్రయాలు, హైస్పీడ్ రైలు నెట్‌వర్క్, మెరుగైన రోడ్డు కనెక్టివిటీ అందుబాటులో ఉన్నాయని ముఖ్యమంత్రి వివరించారు. ఇవన్నీ ఆంధ్రప్రదేశ్‌ను అత్యుత్తమ లాజిస్టిక్స్ హబ్‌గా నిలబెడతాయని అన్నారు.

గోదావరికావేరీ అనుసంధానంతో జల భద్రత

నదుల అనుసంధానం ద్వారా సాగు, తాగునీటితోపాటు పారిశ్రామిక అవసరాలకు కూడా నీటిని అందించేలా కార్యాచరణ రూపొందిస్తున్నామని తెలిపారు. గోదావరి కుడి, ఎడమ కాలువల ద్వారా విశాఖపట్నం, అమరావతికి నీటిని అందించడంతోపాటు కావేరీ నదీ పరీవాహక ప్రాంతానికి కూడా నీటిని తరలించే అవకాశాలున్నాయని చెప్పారు.ఎగోదావరికావేరీ అనుసంధానం ద్వారా ఐదు రాష్ట్రాల నీటి అవసరాలను తీర్చే అవకాశం ఉందని పేర్కొన్నారు. దేశంలో విద్యుత్ గ్రిడ్ తరహాలో వాటర్ గ్రిడ్ ఏర్పాటు చేస్తే ప్రజలకు ఎంతో ప్రయోజనం చేకూరుతుందని అభిప్రాయపడ్డారు.

25 సెక్టోరల్ పార్కుల ఏర్పాటు

రాష్ట్రంలో 25 సెక్టోరల్ పార్కులను ఏర్పాటు చేస్తున్నామని చంద్రబాబు వెల్లడించారు. తిరుపతిని ప్రపంచస్థాయి సెమీకండక్టర్ చిప్ డిజైన్ కేంద్రంగా తీర్చిదిద్దడమే లక్ష్యంగా పనిచేస్తున్నామని తెలిపారు. పారిశ్రామిక పెట్టుబడులు, మౌలిక సదుపాయాలు, జల వనరులు, సాంకేతిక రంగాల అభివృద్ధికి ప్రాధాన్యం ఇస్తూ ఆంధ్రప్రదేశ్‌ను దేశంలోనే కీలక పారిశ్రామిక, పెట్టుబడుల కేంద్రంగా తీర్చిదిద్దేందుకు ప్రభుత్వం కృషి చేస్తోందని ముఖ్యమంత్రి వివరించారు.

భారతీయ అస్తిత్వం.. 'బయటి మనిషి'

బహుశా, సమకాలీన భారత రాజకీయాలలో సోనియాగాంధీ వలే అవమానాలకు గురైన వ్యక్తి మరొకరు లేరేమో?! 1998లో ప్రజా జీవితంలోకి ప్రవేశించింది మొదలు, ఆమె నిరంతరం తీవ్ర విమర్శలకు గురయ్యారు. సోనియా రాజకీయాలపై కాకుండా, తన మూలాలకు వ్యతిరేకంగా ఆ విమర్శలు వెల్లువెత్తాయి. సోనియా జన్మతః ఇటలీ జాతీయురాలు. విమర్శకులు ఈ యాదృచ్ఛిక విషయాన్నే ఆమెకు పదేపదే గుర్తు చేశారు. ఒక విదేశీయురాలు భారతీయ అస్తిత్వానికి అనర్హురాలు అయినట్టుగా ఆమెను కించపరిచారు.ఈ కారణంగానే సోనియా తన ఆత్మకథాత్మక జ్ఞాపకాల సంపుటికి 'బిలాంగింగ్: ఎ జర్నీ ఆఫ్ లవ్' అని పేరుపెట్టారు. అదొక అసాధారణ జీవితగాథ. ఇటలీలోని ఒక చిన్న పట్టణంలో పుట్టి పెరిగిన ఒక యువతి అంతిమంగా భారత జాతీయ కాంగ్రెస్‌కు అధినేత్రి కావడం అద్భుతం కాదూ? కాంగ్రెస్ అధ్యక్షురాలిగా ఆమె ఒక దశాబ్దకాలం పాటు నిస్సందేహంగా అత్యంత ప్రభావశీల రాజకీయ నాయకురాలిగా వెలుగొందారు. ఇటలీ జాతీయురాలు నుంచి భారతీయ పౌరురాలిగా సోనియా ప్రస్థానం ఊహకు అందని ఒక వింత జీవనయాత్ర. సోనియా 'బిలాంగింగ్'లోని కొన్ని కథలు ఇంతకుముందు విన్నవే. కేంబ్రిడ్జ్‌లోని ఒక గ్రీక్ రెస్టారెంట్‌లో రాజీవ్‌గాంధీ ఆమెకు పరిచయమయ్యారు. తొలిచూపులోనే ఇరువురి మధ్య ప్రేమ అంకురించింది. ఒక హిందీ సినిమా ప్రేమకథకు కావల్సిన అంశాలు అన్నీ ఆ ప్రేమోదయంలో ఉన్నాయి. ఈ కలయిక తమను ఎక్కడికి తీసుకువెళుతుందో ఆ యువ భారతీయ విద్యార్థిగానీ, ఇటాలియన్ అమ్మాయిగానీ ఊహించలేదు. ఇటలీలోని అర్బాసానో అనే చిన్న పట్టణం నుంచి అధికార ప్రభావాలకు నెలవైన లూట్యెన్స్ ఢిల్లీకి జరిగిన ప్రస్థానానికి సంబంధించిన సోనియా జ్ఞాపకాలు పాఠకులను సమ్ముగ్ధం చేస్తాయి. భారతీయ ఆహారం, దాని మసాలాలు, చీర కట్టుకోవడం, గృహ పనులలో పాల్గొనడం, భారతీయ పండుగల ఆచారాలు, ఆనందాలలో నిమగ్నమవడం మొదలైనవాటిని నేర్చుకోవడం ద్వారా సోనియా క్రమంగా భారత్‌ను తన సొంత దేశంగా చేసుకున్నారు. ఆమె తరచూ ఒంటరితనానికి గురయ్యేవారు. ఆత్మ సందేహాలు తలెత్తేవి. అయితే రాజీవ్‌తోను, ఆయన కుటుంబంతోను, వారి ద్వారా భారత్‌తో పెరిగిన ప్రగాఢ అనుబంధమూ ఆమె జీవితంలో వెలుగులను, ఎనలేని ఆనందానుభూతులను నింపింది. 1984లో అత్తగారు ఇందిర, 1991లో భర్త రాజీవ్ హత్యలు సోనియా జీవితాన్ని పూర్తిగా మార్చివేశాయి. రాజీవ్ హత్య అనంతరం ఇటలీకి తిరిగివచ్చేయమని సోనియాను ఆమె తోబుట్టువు కోరింది. లేనిపక్షంలో ఆ కుటుంబంలో తరువాత హత్యకు గురయ్యేది సోనియానే అని ఆమె సోదరి భయపడింది. ఇది నిర్హేతుకమైన భయం కాదు. అయినప్పటికీ భారత్‌లోనే ఉండిపోయేందుకు సోనియా నిర్ణయించుకున్నారు. ఆమె భావోద్వేగ అనుబంధాలు ఇంకెంత మాత్రం పుట్టిన దేశంతో కాకుండా తనకు, తన పిల్లలకు నివాసయోగ్యమైన భారత భూమితో పెనవేసుకుపోయాయి. బహుశా సోనియా ఆత్మకథలో అంతర్లీనంగా సాగే ప్రధాన సారాంశం ఇదే కావచ్చు: ఒక ప్రాంతంతో ఉండే అనుబంధం కేవలం వారసత్వంగా మాత్రమే రావాల్సిన అవసరం లేదు. అది ప్రేమ, వియోగం, విధేయత, మనం తీసుకునే నిర్ణయాల ద్వారా కూడా ఏర్పడుతుంది.వ్యక్తిగత ఆకాంక్షల వల్ల సోనియా రాజకీయాల్లోకి రాలేదు. నిజానికి రాజకీయవేత్తల పట్ల ఆమెకు సదభిప్రాయం కూడా లేదు. వారు కపటులు, డబ్బుకు అమ్ముడుపోయేవాళ్లని ఆమె అభిప్రాయపడేవారు. తమ తల్లి రాజకీయాల్లోకి వెళ్లడాన్ని ఆమె పిల్లలు రాహుల్, ప్రియాంక కూడా వ్యతిరేకించారు. ఒక విధ్యుక్తధర్మ భావనే ఆమెను రాజకీయాల్లో ప్రవేశించేందుకు పురిగొల్పింది. ప్రజా జీవితంలోకి ప్రవేశించేముందు ఆమె భగవద్గీతను చదివారు. రాజకీయాలు ఆమె గమ్యం కానేకావు. వాటిని ఒక బాధ్యతగా ఆమె భావించారు. ఈ దేశం పట్ల తనకొక కర్తవ్యం ఉన్నదని ఆమె విశ్వసించారు. ఆ కర్తవ్య పాలనకు ఆమె పూనుకున్నారు. ఎన్ని కష్టనష్టాలు ఎదురైనా, ఆ కర్తవ్య నిర్వహణకు ఆమె అంకితమయ్యారు. ఆ కారణంగానే ఆమె అంతిమంగా రాజకీయాల్లోకి ప్రవేశించారు.సోనియా విమర్శకులు ఆమె కథనంతో ఏకీభవించకపోవచ్చు. వంశపారంపర్య రాజకీయాలు వ్యవస్థీకృతమయ్యేందుకు ఆమె దోహదం చేశారని వారు తప్పక వాదిస్తారు. ఆమె రాజకీయరంగ ప్రవేశం నెహ్రూగాంధీ కుటుంబాన్ని కాంగ్రెస్ పార్టీతో విడదీయలేనిదిగా చేసిందని, నిజానికి ఇదే ఆమె లక్ష్యమని కూడా విమర్శకులు అంటున్నారు. సోనియాను సమర్థించేవారు ఈ వాదనను సహజంగానే వ్యతిరేకిస్తున్నారు. వ్యక్తిగత ఆకాంక్షతో కాకుండా తన కుటుంబం, కాంగ్రెస్ పార్టీ విషయంలో ఒక సమున్నత బాధ్యతను నిర్వర్తించేందుకే ఆమె రాజకీయాల్లోకి ప్రవేశించారని సోనియా మద్దతుదారులు వివరిస్తున్నారు. విమర్శకుల, మద్దతుదారుల అభిప్రాయాలు రెండూ నిశిత పరిశీలనకు అర్హమైనవే. ఒక ఆత్మకథ అనేది చరిత్ర తనను ఏ విధంగా గుర్తుంచుకోవాలో రచయిత స్వయంగా మలుచుకునే ఒక ప్రయత్నం

ఏపీకి మేఘా మెగా పెట్టుబడులు!

రూ.43,700 కోట్లతో నాలుగు ఒప్పందాలు.. 1.06 లక్షల మందికి ఉపాధి

మచిలీపట్నం పోర్టులో పారిశ్రామిక యూనిట్లు... పునరుత్పాదక విద్యుత్, గ్రీన్ పవర్, ఈవీ ఛార్జింగ్ కేంద్రాలు

ఫిజికల్ ఇంటెలిజెన్స్ హబ్‌గా విశాఖ.. ఎఫ్ ఏ బి ఆర్ ఐ క్యూ తో ప్రత్యేక ఒప్పందం

విశాఖపట్నం/హైదరాబాద్ , బ్యూరో చీఫ్ నవంబరు 13: నంది పత్రిక ఆంధ్రప్రదేశ్‌లో పారిశ్రామిక, ఇంధన, సాంకేతిక రంగాల్లో భారీ పెట్టుబడులకు మార్గం సుగమమైంది. ప్రముఖ మౌలిక సదుపాయాల కల్పన , నిర్మాణ సంస్థ మేఘా ఇంజినీరింగ్ అండ్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్స్ లిమిటెడ్ (ఎం ఈ ఐ ఎల్), దాని జాయింట్ వెంచర్ సంస్థ ఎఫ్ ఏ బి ఆర్ ఐ క్యూ ప్రైవేట్ లిమిటెడ్ రాష్ట్రంలో రూ.43,700 కోట్ల పెట్టుబడులతో వివిధ ప్రాజెక్టులు చేపట్టేందుకు ఆంధ్రప్రదేశ్ ఆర్థికాభివృద్ధి మండలి (ఏపీఈడీబీ)తో నాలుగు అవగాహన ఒప్పందాలు కుదుర్చుకున్నాయి. వీటి ద్వారా మొత్తం 22,940 మందికి ప్రత్యక్షంగా, 83,350 మందికి పరోక్షంగా.. మొత్తంగా 1,06,290 మందికి ఉపాధి అవకాశాలు కలగనున్నట్లు అంచనా. విశాఖపట్నంలో జరుగుతున్న 31వ సీఐఐ భాగస్వామ్య సదస్సు వేదికగా ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు, ఎం ఈ ఐ ఎల్ మేనేజింగ్ డైరెక్టర్ పీవీ కృష్ణారెడ్డి సమక్షంలో ఈ ఒప్పందాలు జరిగాయి. మచిలీపట్నం పోర్టు వద్ద భారీ పారిశ్రామిక యూనిట్ల ఏర్పాటు, పునరుత్పాదక విద్యుత్ ఉత్పత్తి, నిరంతర గ్రీన్ పవర్, ఎలక్ట్రిక్ వాహనాల ఛార్జింగ్ నెట్‌వర్క్‌తో పాటు అత్యాధునిక ఫిజికల్ ఇంటెలిజెన్స్, కృత్రిమ మేధ, రోబోటిక్స్ రంగాల్లో ఈ ప్రాజెక్టులు చేపట్టనున్నారు. ఈ ఒప్పందాలపై ఎం ఈ ఐ ఎల్ , ఎఫ్ ఏ బి ఆర్ ఐ క్యూ తరపున దొరయ్య(ఎం ఈ ఐ ఎల్ డైరెక్టర్), పీవీ మానస్ రెడ్డి(జనరల్ మేనేజర్), శ్రీధర్ గద్దె (సి ఈ ఓ , సోలార్ విభాగం), శ్రీనివాస్ రెడ్డి సుంకర (ఎఫ్ ఏ బి ఆర్ ఐ క్యూ, సి ఈ ఓ) సంతకాలు చేశారు. సి ఎం నారా చంద్రబాబు నాయుడు , మంత్రి నారా లోకేష్ సమక్షంలో వారు ఏపీఈడీబీ అధికారులు ఒప్పంద పత్రాలు మార్చుకున్నారు. ఎం ఈ ఐ ఎల్ ప్రతిపాదించిన మూడు పెట్టుబడి ఒప్పందాల విలువ రూ.39,400 కోట్లు కాగా.. ఎఫ్ ఏ బి ఆర్ ఐ క్యూతో కుదిరిన ప్రత్యేక సాంకేతిక భాగస్వామ్య ప్రతిపాదన విలువ రూ.4,300 కోట్లు. ఈ నాలుగు ఒప్పందాలు రాష్ట్రంలో పారిశ్రామికాభివృద్ధికి, కొత్త సాంకేతిక పరిజ్ఞానాల విస్తరణకు ఊతమివ్వనున్నాయి.

మచిలీపట్నం పోర్టు వద్ద రూ.2,300 కోట్లతో ట్యాంక్ ఫామ్

1,500 మందికి ప్రత్యక్షం.. 4,500 మందికి పరోక్ష ఉపాధి

కృష్ణా జిల్లాలోని మచిలీపట్నం పోర్టు వద్ద రూ.2,300 కోట్లతో స్టోరేజ్ ట్యాంక్ ఫామ్ ఏర్పాటు చేయాలని ఎం ఈ ఐ ఎల్ ప్రతిపాదించింది. సుమారు 150 ఎకరాల్లో ఈ ప్రాజెక్టును అభివృద్ధి చేయనున్నారు. పోర్టు ఆధారిత పారిశ్రామిక, వాణిజ్య కార్యకలాపాలకు అవసరమైన నిల్వ, నిర్వహణ మౌలిక సదుపాయాలను ఈ కేంద్రం అందించనుంది. దీనివల్ల 1,500 మందికి ప్రత్యక్షంగా, 4,500 మందికి పరోక్షంగా ఉపాధి లభించనుంది.

రూ.1,100 కోట్లతో ప్రాసెస్ ఎక్విప్‌మెంట్ తయారీ కేంద్రం

2,500 మందికి ప్రత్యక్షం.. 6,500 మందికి పరోక్షంగా ఉద్యోగాలు

మచిలీపట్నం పోర్టు వద్దే రూ.1,100 కోట్ల పెట్టుబడితో ప్రాసెస్ ఎక్విప్‌మెంట్ తయారీ కేంద్రాన్ని ఏర్పాటు చేయనున్నారు. సుమారు 250 ఎకరాల్లో నిర్మించనున్న ఈ పరిశ్రమ ద్వారా వివిధ పారిశ్రామిక రంగాలకు అవసరమైన పరికరాలను తయారు చేయనున్నారు. 2030 డిసెంబరు నాటికి 2,500 మందికి ప్రత్యక్షంగా, మరో 6,500 మందికి పరోక్షంగా ఉపాధి కల్పించే అవకాశం ఉంది. ఈ ఒప్పందంపై ఏపీఈడీబీ సీఈవో షాన్ మోహన్ సాగిలి, ఎం ఈ ఐ ఎల్ హైడ్రోకార్బన్స్ డైరెక్టర్ దొరయ్య సంతకాలు చేశారు.

రూ.36 వేల కోట్లతో గ్రీన్ ఎనర్జీ, ఈవీ ప్రాజెక్టులు

మూడు ప్రాజెక్టులతో 8,940 మందికి ప్రత్యక్షం.. 22,350 మందికి పరోక్ష ఉపాధి

పునరుత్పాదక విద్యుత్, నిరంతర గ్రీన్ పవర్, ఎలక్ట్రిక్ వాహనాల ఛార్జింగ్ మౌలిక సదుపాయాల కల్పనకు ఎం ఈ ఐ ఎల్ రూ.36 వేల కోట్ల పెట్టుబడితో మూడు ప్రాజెక్టులను ప్రతిపాదించింది. వీటి ద్వారా 8,940 మందికి ప్రత్యక్షంగా, 22,350 మందికి పరోక్షంగా ఉపాధి అవకాశాలు కలగనున్నాయి.

రూ.12 వేల కోట్లతో 3 గిగావాట్ల పునరుత్పాదక విద్యుత్ ప్రాజెక్టు

1,500 మందికి ప్రత్యక్షం.. 3,750 మందికి పరోక్ష ఉపాధి

అనంతపురం, కర్నూలు జిల్లాలతో పాటు పరిసర ప్రాంతాల్లో సుమారు 6,800 ఎకరాల్లో 3 గిగావాట్ల సామర్థ్యంతో పునరుత్పాదక విద్యుత్ ప్రాజెక్టును ఏర్పాటు చేయనున్నారు. ఇందుకోసం రూ.12 వేల కోట్లు పెట్టుబడి పెట్టనున్నారు. ఈ ప్రాజెక్టు ద్వారా 1,500 మందికి ప్రత్యక్షంగా, 3,750 మందికి పరోక్షంగా ఉపాధి లభించనుంది. రాష్ట్రంలో స్వచ్ఛమైన విద్యుత్ ఉత్పత్తి సామర్థ్యాన్ని పెంచేందుకు ఇది దోహదపడనుంది.

రూ.18 వేల కోట్లతో 1 గిగావాట్ నిరంతర గ్రీన్ పవర్

1,440 మందికి ప్రత్యక్షం.. 3,600 మందికి పరోక్ష ఉపాధి

డేటా సెంటర్ల అవసరాలను దృష్టిలో ఉంచుకుని 1 గిగావాట్ సామర్థ్యంతో రౌండ్ ది క్లాక్ (ఆర్టీసీ) గ్రీన్ పవర్ ప్రాజెక్టును చేపట్టనున్నారు. సుమారు 5,698 ఎకరాల్లో రూ.18 వేల కోట్ల పెట్టుబడితో దీన్ని అభివృద్ధి చేయాలని ప్రతిపాదించారు. నిరంతరాయంగా స్వచ్ఛమైన విద్యుత్‌ను అందించడమే ఈ ప్రాజెక్టు లక్ష్యం. దీనివల్ల 1,440 మందికి ప్రత్యక్షంగా, 3,600 మందికి పరోక్షంగా ఉపాధి లభించనుంది.

రూ.6 వేల కోట్లతో 1,500 ఈవీ ఛార్జింగ్ కేంద్రాలు

6 వేల మందికి ప్రత్యక్షం.. 15 వేల మందికి పరోక్ష ఉపాధి

రాష్ట్రవ్యాప్తంగా 1,500 ఎలక్ట్రిక్ వాహనాల ఛార్జింగ్ కేంద్రాలను ఏర్పాటు చేయాలని ఎం ఈ ఐ ఎల్ ప్రతిపాదించింది. విశాఖపట్నం, రాజమహేంద్రవరం, విజయవాడ, నెల్లూరు, తిరుపతి నగరాల్లో ఈ నెట్‌వర్క్‌ను అభివృద్ధి చేయనున్నారు. ఇందుకోసం రూ.6 వేల కోట్లు వెచ్చించనున్నారు. ఈ ప్రాజెక్టు ద్వారా 6 వేల మందికి ప్రత్యక్షంగా, 15 వేల మందికి పరోక్షంగా ఉపాధి అవకాశాలు లభించనున్నాయి. ఎలక్ట్రిక్ వాహనాల వినియోగం పెరుగుతున్న నేపథ్యంలో ఛార్జింగ్ సదుపాయాల విస్తరణకు ఈ ప్రాజెక్టు దోహదం చేయనుంది.

రూ.4,300 కోట్లతో ఫిజికల్ ఇంటెలిజెన్స్ హబ్

ఎఫ్ ఏ బి ఆర్ ఐ క్యూతో ఏపీఈడీబీ ఒప్పందం.. 10 వేల మందికి ప్రత్యక్షం, 50 వేల మందికి పరోక్ష ఉపాధి అంచనా కృత్రిమ మేధ (ఏఐ), రోబోటిక్స్, స్వయంచాలక వ్యవస్థలు, ఫిజికల్ ఇంటెలిజెన్స్ సాంకేతికతల్లో ఆంధ్రప్రదేశ్‌ను కీలక కేంద్రంగా అభివృద్ధి చేయాలని లక్ష్యంగా పెట్టుకున్నారు. ఈ దిశగా ఎం ఈ ఐ ఎల్ , యూఏఈకి చెందిన అనలాగ్ సంస్థల 50:50 జాయింట్ వెంచర్ అయిన ఎఫ్ ఏ బి ఆర్ ఐ క్యూ ప్రైవేట్ లిమిటెడ్‌తో ఏపీఈడీబీ ప్రత్యేక ఒప్పందం కుదుర్చుకుంది. ఐదు ప్రధాన రంగాల్లో రూ.4,300 కోట్ల పెట్టుబడి ప్రతిపాదనతో చేపట్టనున్న ఈ కార్యక్రమం ద్వారా 10 వేల మందికి ప్రత్యక్షంగా, 50 వేల మందికి పరోక్షంగా ఉపాధి కల్పించే అవకాశముందని అంచనా.

ఐదు రంగాల్లో సాంకేతిక కేంద్రాలు ఫిజికల్ ఇంటెలిజెన్స్ టెక్నాలజీ అండ్ ఇంజినీరింగ్ సెంటర్ ఏర్పాటు ఈ కార్యక్రమంలో కీలకమైనది. విశాఖపట్నం లేదా అమరావతిలో దీన్ని ఏర్పాటు చేయాలని ప్రతిపాదించారు. పరిశోధన, సాంకేతిక అభివృద్ధి, ఇంజినీరింగ్, ఆవిష్కరణలు, అధునాతన పరిజ్ఞాన వినియోగానికి ఇది కేంద్రంగా ఉండనుంది.స్మార్ట్ సిటీలు, ట్రాఫిక్, పట్టణ నిర్వహణలోనూ అధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని వినియోగించనున్నారు. విశాఖలో తొలుత ఇంటెలిజెంట్ ట్రాఫిక్ మేనేజ్‌మెంట్ పైలట్ ప్రాజెక్టును చేపట్టాలని ప్రతిపాదించారు. రహదారులపై వాహనాల రద్దీని ఎప్పటికప్పుడు పర్యవేక్షించడం, ట్రాఫిక్ సమస్యలను ముందుగానే అంచనా వేయడం, వాహనాల రాకపోకలను క్రమబద్ధీకరించడం, ప్రమాదాలు జరిగినప్పుడు స్పందనను వేగవంతం చేయడం వంటి అంశాలకు ఈ వ్యవస్థ ఉపయోగపడనుంది.రోబోటిక్స్, స్వయంచాలక వ్యవస్థల రంగంలో పరిశ్రమలు, మౌలిక సదుపాయాల నిర్వహణకు అవసరమైన పరిష్కారాలను అభివృద్ధి చేయనున్నారు. పారిశ్రామిక తనిఖీలు, సరకు రవాణా, నిర్వహణ పనుల్లో రోబోట్ల వినియోగాన్ని ప్రోత్సహించనున్నారు. అలాగే పారిశ్రామిక రంగంలో కృత్రిమ మేధ ఆధారిత ఆటోమేషన్, యంత్రాల పనితీరు ముందస్తు అంచనా, స్మార్ట్ తయారీ విధానాలను ప్రవేశపెట్టనున్నారు. ఐదో రంగంలో ఏఐ, రోబోటిక్స్, స్వయంచాలక సాంకేతికతలపై పరిశోధన, అభివృద్ధితో పాటు ప్రత్యేక నైపుణ్య శిక్షణకు ప్రాధాన్యం ఇవ్వనున్నారు. తద్వారా ఈ రంగాల్లో నిపుణులైన యువతను తయారు చేయడంతో పాటు స్టార్టప్‌లు, సూక్ష్మ, చిన్న, మధ్యతరహా పరిశ్రమలకు అవకాశాలు కల్పించనున్నారు.

డిజిటల్ ట్విన్స్.. ఏఐ ఆధారిత సేవలు

నగరాలు, పారిశ్రామిక కారిడార్లు, పోర్టులు, కీలక మౌలిక సదుపాయాలకు సంబంధించిన డిజిటల్ నమూనాలను రూపొందించే డిజిటల్ ట్విన్ సాంకేతికతను కూడా వినియోగించనున్నారు. దీనివల్ల వివిధ పరిస్థితులను ముందుగానే అంచనా వేసి ప్రణాళికలు రూపొందించడానికి, నిర్వహణ నిర్ణయాలు తీసుకోవడానికి వీలవుతుంది. స్మార్ట్ విద్యుత్ నిర్వహణ, రవాణా, నీటి సరఫరా, వ్యర్థాల నిర్వహణ, పర్యావరణ పర్యవేక్షణ, పారిశ్రామిక భద్రత రంగాల్లోనూ ఏఐ ఆధారిత పరిష్కారాలను అభివృద్ధి చేయనున్నారు. అనలాగ్ సంస్థ అభివృద్ధి చేసిన అనలాగ్ వరల్డ్ మోడల్, అనలాగ్ హైవ్, అనలాగ్ రోబోటిక్స్, అన వంటి సాంకేతిక వేదికలను ఈ కార్యక్రమంలో వినియోగించుకోనున్నారు. భౌతిక ప్రపంచాన్ని అర్థం చేసుకుని, దానికి అనుగుణంగా స్పందించే తెలివైన వ్యవస్థల అభివృద్ధి ఈ భాగస్వామ్యం ప్రధాన ఉద్దేశం.

పెట్టుబడుల కల్పనకు ఏపీఈడీబీ సహకారం

ఈ ఒప్పందం ప్రకారం సాంకేతిక పరిజ్ఞానం, ప్రణాళిక, రూపకల్పన, పరికరాల సమకూర్పు, పెట్టుబడుల సమీకరణలో ఎఫ్ ఏ బి ఆర్ ఐ క్యూ తన వంతు సహకారం అందించనుంది. సంబంధిత ప్రభుత్వ విభాగాలు, అవసరమైన సందర్భాల్లో కేంద్ర ప్రభుత్వంతో సమన్వయం చేసుకోవడంలో ఏపీఈడీబీ సహకరిస్తుంది.

టెస్టు అరంగేట్రంలోనే 7 వికెట్లు.. శ్రీలంకపై సంచలనం సృష్టించిన పాక్ బౌలర్ సాకిబ్ ఖాన్

రావల్పిండి వేదికగా శ్రీలంకతో జరుగుతున్న తొలి టెస్టులో పాకిస్థాన్ జట్టు గట్టి పునరాగమనం చేసింది. వర్షం ప్రభావం చూపిన నాలుగో రోజు ఆటలో అరంగేట్ర పేసర్ సాకిబ్ ఖాన్ (7 వికెట్లు) అద్భుత బౌలింగ్‌తో శ్రీలంకను కట్టడి చేశాడు. దాంతో పాకిస్థాన్ జట్టు మ్యాచ్‌పై పట్టు సాధించే దిశగా అడుగులు వేసింది.

31 ఏళ్ల కుడిచేతి వాటం సీమర్ సాకిబ్ ఖాన్, టెస్ట్ అరంగేట్రంలోనే ఒకే ఇన్నింగ్స్‌లో 7 వికెట్లు పడగొట్టిన నాలుగో పాకిస్థాన్ బౌలర్‌గా రికార్డు సృష్టించాడు. గతంలో మొహమ్మద్ నజీర్, మొహమ్మద్ జాహిద్, అబ్రార్ అహ్మద్ మాత్రమే పాకిస్థాన్ తరపున ఈ ఘనత సాధించారు.

నాలుగో రోజు ఆట ప్రారంభమయ్యే సమయానికి శ్రీలంక 404/4తో పటిష్ఠ స్థితిలో ఉంది. అయితే సాకిబ్ ఖాన్ మేఘావృతమైన వాతావరణాన్ని చక్కగా సద్వినియోగం చేసుకున్నాడు. ఆఫ్ స్టంప్ లైన్‌పై అద్భుతమైన అవుట్‌స్వింగర్లతో లంక బ్యాటర్లను బోల్తా కొట్టించాడు. ఎనిమిది ఓవర్ల వ్యవధిలోనే కేవలం 25 పరుగులిచ్చి 5 కీలక వికెట్లు తీశాడు. డబుల్ సెంచరీ దిశగా సాగుతున్న ధనంజయ డి సిల్వా (167)ను తొలి ఓవర్‌లోనే అవుట్ చేసి, 249 పరుగుల భారీ ఐదో వికెట్ భాగస్వామ్యానికి తెరదించాడు.

అనంతరం సెంచరీ వీరుడు కుశాల్ మెండిస్ (119), సోనల్ దినూష (20), అసిత ఫెర్నాండోలను పెవిలియన్‌కు పంపాడు. చివరి వికెట్‌గా మిలన్ రత్నాయకేను రజావుల్లా ఔట్ చేయడంతో శ్రీలంక తొలి ఇన్నింగ్స్ 446 పరుగుల వద్ద ముగిసింది. పాకిస్థాన్ తొలి ఇన్నింగ్స్ స్కోరు 434/9 డిక్లేర్డ్ కాగా, శ్రీలంకకు కేవలం 12 పరుగుల స్వల్ప ఆధిక్యం మాత్రమే లభించింది. లంక జట్టు చివరి ఆరు వికెట్లను కేవలం 42 పరుగుల వ్యవధిలోనే కోల్పోవడం గమనార్హం.

అనంతరం రెండో ఇన్నింగ్స్ ఆరంభించిన పాకిస్థాన్, నాలుగో రోజు ఆట ముగిసే సమయానికి 21.2 ఓవర్లలో వికెట్ నష్టానికి 57 పరుగులు చేసింది. దీంతో పాక్ ప్రస్తుతం 45 పరుగుల ఆధిక్యంలో ఉంది. ఓపెనర్ తయ్యబ్ ఆరిఫ్ 11 పరుగుల వద్ద అసిత ఫెర్నాండో బౌలింగ్‌లో ఎల్బీడబ్ల్యూగా ఔటయ్యాడు. క్రీజులో అజాన్ అవైస్ (22 నాటౌట్), మొహమ్మద్ తాహా (24 నాటౌట్) ఉన్నారు. వెలుతురు మందగించడం, వర్షం మొదలవడంతో మధ్యాహ్నం 3:05 గంటలకే ఆటను నిలిపివేశారు.

బిజినెస్

దేశీయ బ్యాంకులకు భారీ లాభాలు.. మూడు నెలల్లో రూ.1.16 లక్షల కోట్లు

దేశంలోని షెడ్యూల్డ్ వాణిజ్య బ్యాంకుల లాభాలు భారీగా పెరిగాయి. 2026-



27 ఆర్థిక సంవత్సరం రెండో త్రైమాసికంలో (జులై-సెప్టెంబర్) బ్యాంకుల నికర లాభం గత ఏడాది ఇదే కాలంతో పోలిస్తే 20 శాతం వృద్ధి చెంది రూ.1.16 లక్షల కోట్లకు చేరింది. రుణాల మంజూరు పెరగడం, వాటిపై వచ్చే వడ్డీ ఆదాయం అధికం కావడం ఇందుకు ప్రధాన కారణాలని కేర్‌ఎడ్జ్ రేటింగ్స్ నివేదిక వెల్లడించింది. బ్యాంకులు ఇచ్చిన రుణాలు దాదాపు 19 శాతం పెరిగాయి. దీంతో రుణాలపై వచ్చే వడ్డీ ఆదాయం మెరుగుపడింది. గత ఏడాది ఇదే త్రైమాసికంలో బ్యాం కుల లాభాల వృద్ధి కేవలం 4.2 శాతానికే పరిమితం కావడం కూడా ఈసారి పెరుగుదలకు దోహదపడింది. అయితే బాండ్లపై వడ్డీ రేట్లు పెరగడంతో వాటి ద్వారా వచ్చే ఆదాయం గణనీయంగా తగ్గిందని నివేదిక తెలిపింది. బ్యాంకుల ఆస్తులపై రాబడి (ఆర్ఓఏ) 0.07 శాతం పాయి ంట్లు పెరిగి 1.39 శాతానికి చేరింది. 2024-25 రెండో త్రైమాసికం తర్వాత ఇదే అత్యధికం. అయితే ఒకేసారి వచ్చిన ప్రత్యేక ఆదాయాలను పక్కనపెడితే ఈ రాబడిలో పెద్దగా మార్పు లేదు. ఈక్విటీపై మధ్యస్థ రాబడి (ఆర్ఓఈ) 0.79 శాతం పాయింట్లు పెరిగి 13.6 శాతానికి చేరింది. కేటాయింపులు తగ్గడంతో కొన్ని ప్రైవేటు బ్యాంకుల లాభాలు ఎక్కువగా పెరిగాయి. బ్యాంకుల ఆర్థిక భద్రతను సూచించే కామన్ ఈక్విటీ టైర్-1 (సీఈటీ-1) నిష్పత్తి కూడా ఏడాది క్రితంతో పోలిస్తే 0.87 శాతం పాయింట్లు పెరిగి 15.8 శాతానికి చేరింది. అన్ని బ్యాంకులూ ఆర్బీఐ నిర్దేశించిన కనీస ప్రమాణం కంటే మెరుగైన స్థితిలో ఉన్నాయని నివేదిక పేర్కొంది.

టాటా గ్రూప్‌లో ముగిసిన నోయెల్ టాటా శకం.. పలు కంపెనీల నుంచి పదవీ విరమణ



టాటా గ్రూప్‌లో కీలకమైన నాయకత్వ మార్పు చోటుచేసుకుంది. సుప్రసిద్ధ పారిశ్రామికవేత్త, టాటా కుటుంబ సభ్యుడు నోయెల్ టాటా, గ్రూపులోని పలు కంపెనీల నుంచి పదవీ విరమణ చేశారు. టాటా ఇన్వెస్ట్‌మెంట్ కార్పొరేషన్ (టీఐసీ) చైర్మన్, డైరెక్టర్ పదవుల నుంచి ఆయన వైదొలగడంతో 16 ఏళ్లకు పైగా సాగిన ఆయన సారథ్య శకం ముగిసింది. ఆయన సేవలకు గుర్తింపుగా కంపెనీ బోర్డు ఆయన్ను 'చైర్మన్ ఎమెరిటస్'గా గౌరవప్రదంగా నియమించింది. టాటా గ్రూప్ పాలనా మార్గదర్శకాల ప్రకారం.. నాన్-ఎగ్జిక్యూటివ్, నాన్-ఇండిపె ండెంట్ డైరెక్టర్లకు 70 ఏళ్లు పదవీ విరమణ వయసుగా నిర్దేశించారు. ఈ నెలలో నోయెల్ టాటా 70వ పడిలోకి అడుగుపెట్టడంతో ఈ నిర్ణయం అమల్లోకి వచ్చింది. నిన్నటితో ఆయన పదవీకాలం ముగియగా, ఆయన స్థానంలో ప్రముఖ కార్పొరేట్ న్యాయవాది, ఏజడ్‌బీ ఁ పార్ట్‌నర్స్ సహ వ్యవస్థాపకుడు బ్రహ్మ్ వాకిల్ నేటి నుంచి కొత్త చైర్మన్‌గా బాధ్యతలు చేపట్టనున్నారు. నోయెల్ టాటా నాయకత్వంలో కంపెనీ గణనీయమైన వృద్ధిని సాధించిందని, వాటాదారులకు సుస్థిరమైన విలువను అందించిందని కంపెనీ ఒక ప్రకటనలో కొనియాడింది. కొత్త నాయకత్వం.. విస్తృత మార్పులు కొత్త చైర్మన్‌గా నియమితులైన బ్రహ్మ్ వాకిల్ కార్పొరేట్ పునర్‌వ్యవస్థీకరణ, దివాలా చట్టాలు, ప్రాజెక్ట్ ఫైనాన్స్ వంటి రంగాల్లో నిపుణుడిగా పేరుగాంచారు. ఆయన ఇప్పటికే ఈ ఏడాది మార్చి నుంచి టాటా ఇన్వెస్ట్ మెంట్ కార్పొరేషన్ వైస్-చైర్మన్‌గా సేవలంది స్తున్నారు. ఆయనతో పాటు నియోస్టాట్ అడ్వైజర్స్ ఎల్ఎల్‌పి వ్యవస్థాపకుడు అబిజర్ షబ్బీర్ దివాంజీని అదనపు నాన్-ఎగ్జిక్యూటివ్ ఇండిపెండెంట్ డైరెక్టర్‌గా ఐదేళ్ల కాలానికి బోర్డు నియమించింది.

బ్యాంకు ఖాతా లేకున్నా డబ్బు పంపొచ్చు.. ఆర్బీఐ కొత్త నిబంధనలివే!



బ్యాంకు ఖాతా లేని వ్యక్తులు నగదు రూపంలో ఇతరుల బ్యాంకు ఖాతాల్లోకి డబ్బు పంపాలంటే ఎంత పంపొచ్చు? ఏటీఎం లేదా బ్యాంకు ప్రతినిధుల ద్వారా డబ్బు పంపితే పరిమితి ఎంత? ఇలాంటి అంశాలపై రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (ఆర్బీఐ) స్పష్టమైన నిబంధనలు జారీ చేసింది. గతంలో ఉన్న నగదు బదిలీ పరిమితులను కొనసాగిస్తూనే, మోసాలను అరికట్టేందుకు కొన్ని భద్రతా చర్యలను తప్పనిసరి చేసింది.ఒక వ్యక్తికి బ్యాంకు ఖాతా లేకపోయినా, బ్యాంకు శాఖకు వెళ్లి నగదు రూపంలో ఇతరుల ఖాతాలో డబ్బు జమ చేయవచ్చు. ఇందుకు నెఫ్ట్ (చీజుఖీ) సేవను ఉపయోగించుకోవచ్చు. ఇలా ఒక వ్యక్తి గరిష్ఠంగా రూ.50 వేల వరకు నగదు పంపవచ్చు. ఈ పరిమితిని ఆర్బీఐ కొనసాగించింది. బ్యాంకు ఖాతా లేని వ్యక్తులు బిజినెస్ కరస్పాండెంట్లు (బ్యాంకు తరపున గ్రామాలు, ఇతర ప్రాంతాల్లో సేవలందించే ప్రతినిధులు), ఏటీఎంలు లేదా అనుమతించిన ఇతర మార్గాల ద్వారా కూడా డబ్బు పంపవచ్చు. అయితే ఈ విధానంలో ఒక్కసారి రూ.5 వేలకు మించి పంపకూడదు. ఒక వ్యక్తి నెల మొత్తంలో పంపే డబ్బు రూ.25 వేలకు మించకూ డదు.డబ్బు పంపే వ్యక్తికి బ్యాంకు ఖాతా ఉన్నా, డబ్బు తీసుకునే వ్యక్తికి ఖాతా లేకపోవచ్చు. అలాంటి వారికి ఏటీఎంలు, బ్యాంకు ప్రతినిధులు లేదా ఇతర అనుమతించిన మార్గాల ద్వారా నగదు అందించవచ్చు. అయితే ఒక్కసారి గరిష్ఠంగా రూ.10 వేలు మాత్రమే పంపాలి. ఒక వ్యక్తికి నెలలో ఇలా అందించే మొత్తం రూ.25 వేలకు మించకూ డదు.డబ్బు పంపే వ్యక్తి మొబైల్ నంబర్‌ను బ్యాంకు ధ్రువీకరించాలి. కేవైసీ నిబంధనల ప్రకారం గుర్తింపు పత్రాన్ని కూడా నమోదు చేయాలి. నగదు రూపంలో పంపిన డబ్బును గుర్తించేందుకు నెఫ్ట్, ఐఎంపీఎస్ లావాదేవీల వివరాల్లో ప్రత్యేక సంకేతం ఉండాలి. డబ్బు పంపిన వ్యక్తి వివరాలను కూడా బ్యాంకులు నమోదు చేయాలి.ఒక బ్యాంకు ఖాతాలోకి అకస్మాత్తుగా ఎక్కువ మొత్తంలో డబ్బు జమ అవుతున్నా, అనుమానాస్పద లావాదేవీలు జరుగు తున్నా బ్యాంకులు వెంటనే పరిశీలించాలి. అనుమా నం బలపడితే సంబంధిత అధికారులకు సమాచారం ఇవ్వాలి. డబ్బు బదిలీలు వీలైనంత త్వరగా పూర్తిచేయాలి. బ్యాంకుల మధ్య నగదు లావాదేవీలు ఆర్బీఐ ఆమోదించిన వ్యవస్థల ద్వారానే జరగాలి.

ఐపీఎల్‌లో మరో రెండు కొత్త జట్లు? బీసీసీఐ కీలక ప్రకటన!



ఐపీఎల్‌లో జట్ల సంఖ్యను 10 నుంచి 12కు పెంచే ఆలోచన ప్రస్తుతానికి లేదని బీసీసీఐ కార్యదర్శి దేవజిత్ సైకియా స్పష్టం చేశారు. 2028 నుంచి 12 జట్లతో ఐపీఎల్ నిర్వహిస్తారంటూ వస్తున్న వార్తల్లో వాస్తవం లేదన్నారు. ఈ అంశంపై బోర్డులో అధికా రికంగా, అనధికారికంగా కూడా ఎలాంటి చర్చ జరగలేదని వెల్లడించారు. 2027లో జరిగే ఐపీఎల్ 20వ సీజన్ కావడంతో దానిపైనే ప్రస్తుతం దృష్టి సారించినట్లు సైకియా తెలిపారు. ఆ సీజన్‌ను ఘనంగా నిర్వహించడమే తమ ముందున్న లక్ష్యమ న్నారు. అంతకుమించి ఎలాంటి ప్రణాళికలు పరిశీలి ంచడం లేదని పీటీఐకి ఇచ్చిన ఇంటర్వ్యూలో పేర్కొన్నారు. 12 జట్ల విస్తరణపై మీడియాలో వస్తున్న కథనాలన్నీ ఊహాగానాలేనని కొట్టిపారేశారు. 2027 మెగా వేలానికి ముందు ఫ్రాంచైజీల ఆటగాళ్ల కొనుగోలు పరిమితిని రూ.125 కోట్ల నుంచి రూ.150 కోట్లకు పెంచుతారన్న ప్రచారంపైనా సైకి యా స్పందించారు. టీమ్ పర్స్ పెంపుపై ఎలాంటి నిర్ణయం తీసుకో లేదన్నారు. వచ్చే ఏడాది మెగా వేలం జరగనుందని, డిసెంబరు 16న జరగనున్న వేలం ప్రస్తుత సైకిల్‌లో చివరిదని తెలిపారు. ఆ తర్వాతే తదుపరి నిర్ణయాలు తీసుకుంటామని చెప్పారు. ప్రస్తుత ఏప్రిల్-మే విండోకు బదులుగా జనవరిలో ఐపీఎల్ నిర్వహించాలని కోల్‌కతా నైట్‌రైడర్స్ సహ యజమాని, నటి జూహీ చావ్లా ఇటీవల ఎక్స్‌లో చేసిన ప్రతిపాదనపై వ్యాఖ్యానించేందుకు సైకియా నిరాకరించారు. 2027 ఐపీఎల్ మార్చిలో ప్రారంభం కానుందని, ప్రస్తుతం దాని నిర్వహణపైనే దృష్టి పెట్టామని స్పష్టం చేశారు.ఐపీఎల్‌లో మరో రెండు కొత్త జట్లు? బీసీసీఐ కీలక ప్రకటన! ఐపీఎల్‌లో జట్ల సంఖ్యను 10 నుంచి 12కు పెంచే ఆలోచన ప్రస్తు తానికి లేదని బీసీసీఐ కార్యదర్శి దేవజిత్ సైకియా స్పష్టం చేశారు. 2028 నుంచి 12 జట్లతో ఐపీఎల్ నిర్వహిస్తారంటూ వస్తున్న వార్తల్లో వాస్తవం లేద న్నారు. ఈ అంశంపై బోర్డులో అధికారికంగా, అనధికారికంగా కూడా ఎలాంటి చర్చ జరగలేదని వెల్లడించారు. 2027లో జరిగే ఐపీఎల్ 20వ సీజన్ కావడంతో దానిపైనే ప్రస్తుతం దృష్టి సారించినట్లు సైకియా తెలిపారు. ఆ సీజన్‌ను

స్పోర్ట్స్

భారత్‌తో వన్డే సిరీస్.. న్యూజిలాండ్ జట్టులోకి కొత్త పేసర్



భారత్‌తో జరుగుతున్న వన్డే సిరీస్‌లో మిగిలిన మ్యాచ్‌ల కోసం న్యూజిలాండ్ జట్టులో మార్పులు చోటుచేసుకున్నాయి. 31 ఏళ్ల కుడిచేతి వాటం ఫాస్ట్ బౌలర్ బ్రెట్ రాండెల్‌కు తొలిసారి జాతీయ జట్టులో చోటు దక్కింది. నాలుగు, అయిదో వన్డేల కోసం అతడిని ఎంపిక చేసినట్లు న్యూజిలాండ్ క్రికెట్ గురువారం ప్రకటించింది. మరోవైపు ఆల్‌రౌండర్ జోష్ క్లార్క్‌సన్‌ను కూడా జట్టులోకి తీసుకుంది.రాండెల్ ఇప్పటివరకు 145 ప్రొఫెషనల్ మ్యాచ్‌లు ఆడాడు. ఇందులో న్యూజిలాండ్-ఏ తరపున అయిదు మ్యాచ్‌లు ఉన్నాయి. ఇటీవల డెర్బీషైర్ తరపున కౌంటీ ఛాంపియన్‌షిప్‌లో పాల్గొని తిరిగొచ్చాడు. దేశవాళీ క్రికెట్‌లో కొంతకాలంగా నిలకడగా రాణిస్తున్న అతడికి అంతర్జాతీయ జట్టులో అవకాశం రావడం సంతోషంగా ఉందని కోచ్ రాబ్ వాల్టర్ అన్నారు. ఆరు వన్డేలు ఆడిన జోష్ క్లార్క్‌సన్ కూడా తిరిగి జాతీయ జట్టులోకి వచ్చాడు. ఈ ఏడాది ఏప్రిల్‌లో బంగ్లాదేశ్‌తో జరిగిన సిరీస్‌లో చివరిసా రిగా న్యూజిలాండ్‌కు ప్రాతినిధ్యం వహించాడు. సిరీస్ మధ్యలో చోటు చేసుకున్న మార్పుల నేపథ్యంలో రాండెల్, క్లార్క్‌సన్‌లను అందుబాట ులోకి తీసుకున్నట్లు వాల్టర్ తెలిపారు.అయిదు వన్డేల సిరీస్‌లో భారత్ 2-0తో ఆధిక్యంలో ఉంది. మూడో వన్డే ఒక్క బంతి కూడా పడకుండానే రద్దయింది. శుక్రవారం మౌంట్ మాంగనుయ్‌లోని బే ఓవల్ వేదికగా నాలుగో వన్డే జరగనుంది. ఆదివారం ఇదే మైదానంలో చివరి మ్యాచ్ నిర్వహించనున్నారు.

ఐపీఎల్ వేలానికి బంగ్లా ఆటగాళ్లు.. వివాదాల తర్వాత మెత్తబడ్డ బీసీసీఐ!



భారత్, బంగ్లాదేశ్ క్రికెట్ బోర్డుల మధ్య నెలకొన్న వివాదాలకు తెరపడే సూచనలు కనిపిస్తున్నాయి. రాబోయే ఇండియన్ ప్రీమియర్ లీగ్ (ఐపీఎల్) మినీ వేలంలో పాల్గొనేందుకు బంగ్లాదేశ్ ఆటగాళ్లను అనుమతించాలని బీసీసీఐ నిర్ణయించింది. ఈ పరిణామం ఇరు దేశాల క్రికెట్ సంబంధాల పునరుద్ధరణలో కీలక ముందడుగుగా భావిస్తున్నారు.డిసెంబర్ 16న జరగనున్న ఈ వేలం కోసం బంగ్లా క్రికెట్ బోర్డు (బీసీబీ)కు బీసీసీఐ అధికారికంగా సమాచారం పంపింది. దీంతో స్టార్ పేసర్ ముస్తాఫిజుర్ రెహ్మాన్‌తో పాటు నహీద్ రాణా, రిషద్ హొస్సేన్, హసన్ మహమూద్, తౌహిద్ హృదయ్, తస్కిన్ అహ్మద్, షోరిఫుల్ ఇస్లాం వంటి ఆటగాళ్లు ఈ వేలంలో తమ పేర్లను నమోదు చేసుకుంటున్నారు. సుమారు 10 నెలల క్రితం కోల్‌కతా నైట్ రైడర్స్ (కేకేఆర్) జట్టు నుంచి ముస్తాఫిజుర్‌ను బీసీసీఐ విడుదల చేయించడం తీవ్ర వివాదాస్పదమైన విషయం తెలిసిందే.గతేడాది డిసెంబర్‌లో బంగ్లాదేశ్‌లో హిందూ సమాజంపై జరిగిన హింసాత్మక ఘటనల నేపథ్యంలో బీసీసీఐ ఈ కఠిన నిర్ణయం తీసుకుంది. ఆ సమయంలో ముస్తాఫిజుర్ ఐపీఎల్ ఆడటంపై తీవ్ర విమర్శలు వ్యక్తమయ్యాయి.

అయ్యప్ప దయ వల్ల అందరం క్షేమంగా ఉన్నాం: శేఖర్ మాస్టర్



టాలీవుడ్ ప్రముఖ కొరియోగ్రాఫర్ శేఖర్ మాస్టర్ ప్రయాణిస్తున్న కారుకు తృటిలో పెను ప్రమాదం తప్పింది. ఈ దుర్ఘటనలో ఆయనతో పాటు కారులో ఉన్న మరో ముగ్గురు ఎలాంటి గాయాలు లేకుండా సురక్షితంగా బయటపడ్డారు. మెగాస్టార్ చిరంజీవి నటిస్తున్న చిత్రం 'కాకా'లో ఒక పాటకు సంబంధించిన నైట్ షూటింగ్ ముగించుకుని, శేఖర్ మాస్టర్ తన బృందంతో కలిసి కారులో తిరిగి వస్తుండగా ప్రమాదం జరిగిన సంగతి తెలిసిందే. శంషాబాద్ సమీపంలోని ముచ్చింతల్ వద్దకు చేరుకోగానే... ఉదయం సుమారు 6 గంటల ప్రాంతంలో వెనుక నుంచి అతివేగంగా వచ్చిన పండ్ల లోడు లారీ వీరి కారును బలంగా ఢీకొట్టింది. ఈ ప్రమాద తీవ్రతకు కారు వెనుక భాగం పూర్తిగా నుజ్జునుజ్జయింది. అయితే, కారులోని శేఖర్ మాస్టర్‌తో పాటు ప్రయాణిస్తున్న నలుగురు వ్యక్తులు క్షేమంగా బయటపడటంతో అందరూ ఊపిరి పీల్చుకున్నారు.ఈ ప్రమాదంపై శేఖర్ మాస్టర్ ఒక వీడియో సందేశం ద్వారా స్పందిస్తూ... "కాకా సాంగ్ షూటింగ్ ని ముగించుకొని తిరిగి వస్తుంటే తెల్లవారుజామున 6 గంటలకు కారు యాక్సిడెంట్ కి గురైంది. కారు వెనక భాగం పూర్తిగా దెబ్బతింది. ఆ సమయంలో కారులో మేము నలుగురం ఉన్నాం.. అయ్యప్ప దయ వల్లే మాకు ఏమీ జరగలేదు. అందరూ నాకు ఏమైందో అని మెసేజ్ లు చేస్తున్నారు. నేను క్షేమంగా ఉన్నాను. మాతో పాటు ఉన్నవారు కూడా క్షేమంగా ఉన్నారు. ఈరోజు రాత్రికి కూడా షూటింగ్ ఉంది. దానికి బయల్దేరుతున్నాను" అని తెలిపారు. ఇటీవలే అయ్యప్ప స్వామి మాల ధరించిన శేఖర్ మాస్టర్.. స్వామివారి ఆశీస్సుల వల్లే ఇంతటి ప్రమాదం నుంచి సురక్షితంగా బయటపడ్డామని భావోద్వేగంతో వెల్లడించారు. తామంతా క్షేమంగా ఉన్నామని చెప్పడంతో అభిమానులు, సినీ ప్రముఖులు ఊపిరి పీల్చుకున్నారు.

'పుష్పక విమానం' (జియో హాట్ స్టార్) సిరీస్ రివ్యూ!



టైమ్ ట్రావెల్ కాన్సెప్ట్ తో గతంలో చాలానే సినిమాలు .. సిరీస్ లు వచ్చాయి. అలాంటి ఒక కాన్సెప్ట్ తో వచ్చిన సినిమానే 'పుష్పక విమానం'. సాయిరోనక్ ప్రధానమైన పాత్రను పోషించిన ఈ సిరీస్ కి భరణి శంకర్ కీలకమైన పాత్రను పోషించాడు. సతీశ్ మల్లిడి దర్శకత్వం వహించిన ఈ సిరీస్, ఈ రోజు నుంచే 'జియో హాట్ స్టార్' ఓటీటీ ట్రాక్ పైకి అడుగుపెట్టింది. ప్రస్తుతం 4 ఎపిసోడ్స్ ను వదిలారు. ఇకపై ప్రతి గురువారం కొత్త ఎపిసోడ్స్ ప్రేక్షకులను పలకరించనున్నాయి. 'పుష్పక్' (సాయి రోనక్) ఒక మిడిల్ క్లాస్ కుర్రాడు. చిన్నప్పటి నుంచి చదువు పెద్దగా వంటబట్టకపోయినా, మొత్తానికి ఒక ఇన్సూరెన్స్ కంపెనీలో జాబ్ సంపాదిస్తాడు. మాటకారి కావడంతో పాలసీలు చేయించడంలో మిగతా వాళ్లకంటే చాలాముందుంటాడు. అతని స్పీడ్ ను అందుకోవడానికి మిగతా వాళ్లంతా నానా తిప్పలు పడుతుంటారు. జాబ్ తరువాత పుష్పక్ ఎక్కువగా ఆలోచన చేసేది 'సావిత్రి' (మధు దామరాజు) గురించే. ఆమె ఆ ఊరు పోలీస్ స్టేషన్ లో కానిస్టేబుల్ గా పనిచేస్తుంటుంది. 'పుష్పక్' పై సావిత్రి చాలా కోపంగా ఉంటుంది. ఎనిమిదేళ్లుగా అతను ఎంతగా బ్రతిమాలుతున్నా ఆమె అలాగే భీష్మించుకుంటుంది. ఛాన్స్ ఉంటే గతంలోకి వెళ్లి, తాను చేసిన పొరబాటును సరిదిద్దాలని అతనికి ఉంటుంది. ఇక పుష్పక్ తమ్ముడు 'సంకేత్' కూడా 'సారా' ప్రేమలో ఉంటాడు. ఇద్దరూ కలిసి ఒకే ఆఫీసులో పనిచేస్తూ ఉంటారు. 'సారా' శ్రీమంతుల అమ్మాయి. అయినా సంకేత్ ధైర్యం చేసి, ఆమె తండ్రికి తమ ప్రేమ విషయం చెబుతాడు. అక్కడ జరిగిన అవమానంతో అతను కంగుతింటాడు. బాగా డబ్బు సంపాదించి తిరిగొస్తానని సవాల్ చేసి వెనుదిరుగుతాడు. ఇక పుష్పక్ ఉంటున్న 'డార్విన్' కాలనీని ఖాళీ చేయించడానికి కొన్ని పెద్ద తలకాయలు ప్రయత్నిస్తూ ఉంటాయి. వాళ్లకి సపోర్టుగా పోలీస్ ఆఫీసర్ 'ప్రభు' ఉంటాడు. ఇలాంటి పరిస్థితులలో ఒక అజ్ఞాత వ్యక్తి (భరణి శంకర్) పుష్పక్ కి తారసపడతాడు. కాలనీ చివరో ఉన్న ఒక పాడుబడిన బిల్డింగ్ కి వెళ్లమని చెబుతాడు. అక్కడి 'లిఫ్ట్' అతని జీవితాన్ని మారుస్తుందని అంటాడు. ఆ మాటలను లైట్ తీసుకున్న పుష్పక్, అనుకోకుండానే ఆ రాత్రి అక్కడికి చేరుకుంటాడు. ఆ లిఫ్ట్ కి చాలా కాలం క్రితం ఆ ప్రదేశాన్ని తాకిన ఉల్కా శకలానికి మధ్య సంబంధం ఉందనే సంగతి అతనికి తెలియదు. ఆ లిఫ్ట్ లోకి అడుగుపెడితే, అది తనని గతంలోకి తీసుకు వెళుతుందని కూడా అతనికి తెలియదు. గతంలోకి వెళ్లిన అతను ఏం చేస్తాడు? పుష్పక్ పై సావిత్రికి కోపం రావడానికి కారణం ఏమిటి? ఆ కాలనీని ఖాళీ చేయించాలనుకున్నవారిని పుష్పక్ ఎలా ఎదుర్కొంటాడు? ఒక వైపున తన ప్రేమకథపై దృష్టి పెడుతూనే, మరో వైపున తన తమ్ముడి ప్రేమకథను సక్సెస్ చేయడానికి పుష్పక్ ఎలాంటి నిర్ణయం తీసుకుంటాడు? అనేది మిగతా కథ. జీవితం ఎప్పటికప్పుడు అనేక అనుభవాలతో .. జ్ఞాపకాలతో ముందుకు సాగిపోతూనే ఉంటుంది. ఈ ప్రయాణంలో తప్పులు .. పొరపాట్లు చేయనివారినంటూ ఎవరూ ఉండరు. ఆ తరువాత వాటిని తలచుకుని బాధపడని వారు కూడా ఉండరు. అలాంటి వాళ్లంతా కూడా కాలంలో వెనక్కి వెళ్లే ఛాన్స్ వస్తే, ఆ పొరపాట్లను దిద్దుకోవాలని అనుకు ంటారు. అయితే అరుదైన అలాంటి ఛాన్స్ దక్కించుకున్న కథానాయకుడి చుట్టూ తిరిగే కథ ఇది. హీరో ముందు కొన్ని సవాళ్లు ఉంటాయి. తాను ప్రేమించిన అమ్మాయిని కూల్ చేయాలి. తన ఫ్యామిలీ పొజీషన్ మార్చాలి .. తన తండ్రి గర్వపడేలా చేయాలి .. తన తమ్ముడి ప్రేమ కూడా సక్సెస్ అయ్యేలా చూడాలి .. తమ కాలనీని కాపాడుకోవాలి. ఇలా అనేక బాధ్యతలు హీరో భుజాలపై ఉంటాయి. ఆ బాధ్యతలను నిర్వహించడంలో అతనికి ఎదురయ్యే సవాళ్ల చుట్టూ దర్శకుడు ఈ కథను అల్లుకుంటూ వెళ్లాడు. ఈ కథలో కీలకమైన అంశం హీరో .. లిఫ్ట్ లోకి అడుగు పెట్టడం. అది 4వ ఎపిసోడ్ చివర్లో జరుగుతుంది. అప్పటి వరకూ జరిగిన కథను చూసుకుంటే, పెద్దగా విషయం లేని సన్నివేశాలే కనిపిస్తాయని చెప్పాలి. హీరో పాత్ర చాలా యాక్టివ్ గా ఉంటుంది. కానీ మిగతా పాత్రలు .. ట్రాకులు నిరాశగా ... నిరుత్సాహంగా సాగుతుంటాయి. అటు హీరో జాబ్ కి .. ఇటు చిటపటలాడే హీరో లవర్ గురించిన విషయాలతో కథ అక్కడక్కడే తిరుగుతూ ఉంటుంది. హీరో ఆఫీసుకి సంబంధించిన సన్నివేశాలు గానీ .. ఫ్రెండ్ కాంబినేషన్లో హీరో సీన్స్ గాని పెద్దగా ఆకట్టుకోలేదు. అలాగే గ్రంథాలయం నడిపే అనంత నారాయణ పాత్ర వైపు నుంచి కూడా ఎమోషన్స్ అంతగా కనెక్ట్ కాలేదు. ప్రధానమైన పాత్రలను పోషించిన వారు బాగానే చేశారు. సింగిల్ డైలాగ్ ఆర్టిస్టులకు సంబంధించిన సీన్స్ కృతకంగా అనిపిస్తాయి. ఆ విషయంలో శ్రద్ధ పెడితే బాగుండేదేమో. అలాగే భరణి శంకర్ పాత్రను కూడా ఇంకాస్త ఇంట్రెస్టింగ్ గా చూపించవలసిందేమో అనిపిస్తుంది.

గత జన్మలో నేను రాజుని.. నా భార్య మంత్రిని ప్రేమించింది


సంజయ్ దత్ చెప్పిన పూర్వజన్మ వృత్తాంతం



బాలీవుడ్ ప్రముఖ నటుడు సంజయ్ దత్ జీవితం ఎన్నో నాటకీయ మలుపులు, వివాదాలు, సవాళ్లతో కూడుకున్నదన్న సంగతి తెలిసిందే. అయితే తన జీవితంలో ఎదురైన కష్టాలు, సంఘటనల వెనుక గత జన్మ కర్మల ప్రభావం ఉందంటూ ఆయన గతంలో చేసిన వ్యాఖ్యలు ఎప్పుడూ ఆసక్తికరంగానే ఉంటా యి. ప్రముఖ దర్శకుడు, నిర్మాత కరణ్ జోహార్ వ్యాఖ్యాతగా వ్యవహరించిన 'కాఫీ విత్ కరణ్' సీజన్ 5 టాక్ షోలో నటి సుస్మితా సేన్‌తో కలిసి పాల్గొన్నప్పుడు సంజయ్ దత్ తన పూర్వజన్మకు సంబంధించిన ఒక విచిత్రమైన అనుభవాన్ని పంచుకున్నారు.తన స్నేహితుడి సూచన మేరకు గతంలో ఓ చిన్న గ్రామానికి వెళ్లిన విషయాన్ని సంజయ్ దత్ ఈ సందర్భంగా గుర్తు చేసుకున్నారు. అక్కడ వేలిముద్ర ఆధారంగా తాళపత్రాలను పరిశీలించి (నాడీ జ్యోతిష్యం తరహాలో), అక్కడి పండితుడు తన పూర్వజన్మ గురించి పూసగు చ్చినట్లు వివరించారని తెలిపారు.ఆ అనుభవాన్ని వివరిస్తూ.. "ఆ గ్రామంలో వేలిముద్ర ఇస్తే, దానికి సంబంధించిన తాళపత్రాన్ని వెతికితీశారు. ఆ పత్రాల ప్రకారం నేను గత జన్మలో అశోక సామ్రాజ్య కాలంలో ఒక రాజుగా ఉండేవా డినని చెప్పారు. నా భార్య నా మంత్రిని ప్రేమించింది. నన్ను యుద్ధంలో చంపించాలనే కుట్రతో నన్ను రణరంగానికి పంపించింది. కానీ నేను ఆ యుద్ధంలో ఎంతోమంది శత్రువులను హతమార్చి ప్రాణాలతో తిరిగి వచ్చాను. తీరా రాజ్యానికి వచ్చాక వారిద్దరి మోసాన్ని తెలుసుకుని, భార్యతో పాటు ఆ మంత్రినీ సంహరించాను. నేను పరమ శివభక్తుడిని కావడంతో, ఆ తర్వాత తీవ్ర పశ్చాత్తాపంతో విరక్తి చెంది అడవిలోకి వెళ్లిపోయాను. అక్కడ ఏమీ తిన కుండా ఆకలితో అలమటించి ప్రాణాలు విడిచాను" అని సంజయ్ దత్ పేర్కొన్నారు. గత జన్మలో చేసిన కర్మల ఫలితమే ఈ జన్మలో తన జీవితాన్ని నిర్దేశించిందని సంజయ్ దత్ బలంగా నమ్ముతున్నారు. "గత జన్మలో శివభక్తి, పుణ్యం వల్లనే ఈ జన్మలో మంచి కుటుంబంలో జన్మించాను. మంచి జీవనశైలి, గొప్ప సినీ కెరీర్ దక్కాయి. కానీ అదే సమయంలో ఆ జన్మలో నేను చేసిన ఎన్నో హత్యల పాపానికి ఈ జన్మలో మూల్యం చెల్లించుకోవాల్సి వచ్చింది. అందుకే నా జీవితంలో ఇన్ని ఆటంకాలు, కష్టాలు ఎదురయ్యాయి" అని ఆయన చెప్పుకొచ్చారు. 1981లో 'రాకీ' చిత్రంతో వెండితెరకు పరిచయమైన సంజయ్ దత్, ఆ తర్వాత 'ఖల్ నాయక్' (1993), 'వాస్తవ్' (1999), 'మున్నాభాయ్ ఎంబీబీఎస్' (2003), 'లగే రహో మున్నాభాయ్' (2006) వంటి విజయ వంతమైన చిత్రాలతో భారతీయ చిత్రసీమలో అగ్ర నటుడిగా గుర్తింపు పొందారు.

యూకే, ఐర్లాండ్‌లో 'రామాయణ' చరిత్ర.. హాలీవుడ్, జపాన్ సినిమాలను వెనక్కి నెట్టి అగ్రస్థానం

భారతీయ సినిమా సత్తాను అంతర్జాతీయ బాక్సాఫీస్ వద్ద మరోసారి చాటిచెప్పింది 'రామాయణ: రైజ్ ఆఫ్ ఏ లెజెండ్'. యూకే, ఐర్లాండ్ బాక్సాఫీస్ చరిత్రలో అగ్రస్థానాన్ని దక్కించుకున్న తొలి భారతీయ చిత్రంగా రికార్డు సృష్టించింది. నవంబర్ 6 నుంచి 8 వరకు జరిగిన తొలి వారాంతంలో ఏకంగా 2.14 మిలియన్ పౌండ్ల వసూళ్లు సాధించింది. జపాన్ చిత్రం 'గాడ్జిల్లా మైనస్ జీరో'తో పాటు హాలీవుడ్ సినిమాలను వెనక్కి నెట్టి నంబర్ వన్ స్థానంలో నిలిచింది. బ్రిటిష్ ఫిల్మ్ ఇన్‌స్టిట్యూట్ (బీఎఫ్ఐ) విడుదల చేసిన గణాంకాల ప్రకారం.. సోనీ పిక్చర్స్ పంపిణీ చేసిన ఈ సినిమా 361 థియేటర్లలో ప్రదర్శితమైంది. ఒక్కో థియేటర్‌లో సగటున 5,951 పౌండ్ల వసూళ్లు వచ్చాయి. ప్రివ్యూ ప్రదర్శనల ద్వారా 337 ప్రాంతాల్లో 4,35,875 పౌండ్లు సమకూరాయి. ఇప్పటివరకు యూకే, ఐర్లాండ్ బాక్సాఫీస్ చార్టులో భారతీయ సినిమాలు రెండో స్థానానికే పరిమితమయ్యాయి. రాజమౌళి 'ఆర్ఆర్ఆర్', షారుక్ ఖాన్ 'పఠాన్', 'జవాన్', 'ధురంధర్: ది రివెంజ్' ఈ ఘనత సాధించాయి. తాజాగా 'రామాయణ' వాటన్నింటినీ అధిగమించింది.ఈ చిత్రం దెబ్బకు గత వారం అగ్రస్థానంలో ఉన్న డిస్నీ సినిమా 'వైల్డ్ హార్స్ నైన్' రెండో స్థానానికి పడిపోయింది. అది తొలి వారాంతంలో 1.47 మిలియన్ పౌండ్లు వసూలు చేసింది. జపాన్ చిత్రం 'గాడ్జిల్లా మైనస్ జీరో' 1.39 మిలియన్ పౌండ్లతో మూడో స్థానంలో నిలిచింది.నితీశ్ తివారీ దర్శకత్వంలో నమిత్ మల్హోత్రా, యశ్ నిర్మించిన 'రామాయణ' అంతర్జాతీయ విడుదలను దశలవారీగా కొనసాగిస్తోంది. నేడు హాంకాంగ్, మెక్సికో, మధ్య ఆసియాలోని కొన్ని ప్రాంతాల్లో విడుదల కానుంది. నవంబర్ 19న బ్రెజిల్, ఇటలీ, ఉక్రెయిన్, హంగేరీలో ప్రేక్షకుల ముందుకు రానుంది. నవంబర్ 20న పోలండ్‌లో, నవంబర్ 26న అర్జెంటీనా, కొలంబియా, ఈక్వెడార్, పెరూ సహా లాటిన్ అమెరికాలోని మరికొన్ని దేశాల్లో విడుదల చేయనున్నారు.



printed and published by M.Mahesh babu on behaly of m/s mahesh publications # 13-36A, Nelliveedhi, Nandyal District, Nadyal printed at sai Aishwayam Apartment, Near Bharatha Matha Temple B-Block, Flat no 105, Tekke, Nandyal (Dist) AP pin-code 518501 GST No:-37ACDFM5465G1Z1 EDITOR; Mahesh Babu RNI No: Aptel/2023/88162 Phone No 9849499960,9059696959 Email id: Nandi patrika @gmail.com